ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha

ఆసుపత్రిలో అగ్నిప్రమాదం:
ఏడుగురు శిశువుల దుర్మరణం
5లో

ప్రధాని మోడీ బసచేసిన
హోటల్ బిల్లు ఎగవేత

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
27-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 117 పేజీలు: 12 వెల: 6.50

## ఐపిఎల్-17 విజేత

# కోల్‌కతా



### 8 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి

### బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లోనూ ఆరెంజ్ ఆర్మీ ఘోరంగా విఫలం

**చెన్నై, మే 26:** ఐపిఎల్ 17వ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. అటు బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లలో తన సత్తాచూపించిన కోల్‌కత్తా జట్టు చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఏకపక్షంగా విజయం సాధించింది. స్వల్పఛేదనలో వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులతో మెరుపు అర్ధసెంచరీచేసాడు. ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన కోల్‌కత్తాకు ఐపిఎల్ సీజన్‌లో మూడో టైటిల్ దక్కించుకుంది. తొలుత ఆండ్రూ రస్సెల్, మిచెల్‌స్టార్క్ బంతితో బెంబేలెత్తించారు. ఐపిఎల్ ఫైనల్‌లోనే అత్యల్ప స్కోరుకు హైదరాబాద్ ఆలౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన కోల్‌కత్తా జట్టులో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 39 వెంకటేశ్ అయ్యర్ 52 పరుగులుచేసి నాటౌట్‌గా సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో ఐపిఎల్ ఫైనల్ చరిత్రలోనే అతితక్కువ స్కోరింగ్ నమోదయిన మ్యాచ్‌లో కోల్‌కత్తా విజయభేరి మోగించి ట్రోఫీని కైవసంచేసుకుంది.

57 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదుచేయడం విశేషం. జట్టులో సునీల్ నరైన్ 11 పరుగులవద్ద ఔట్ కాగా 102 పరుగులవద్ద రహానుల్లా గుర్బాజ్ ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన కెప్టెన్ శ్రేయాస్ >>2

# మూడంచెల భద్రత

### ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు

### పల్నాడులో 144 సెక్షన్

### అనంతపురంలోని జెఎన్‌టియు పరిసరాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు



**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** వచ్చేనెల 4వతేదీ రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఓట్ల లెక్కింపుకు ఎన్నికల కమీషన్ భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తుంది. ఎన్నికలు జరిగిన సమయం లోనూ, ఎన్నికల అనంతరం రాష్ట్రవ్యాప్త ంగా పలు ప్రాంతాల్లో చోటు చేసుకున్న హింసను దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్‌కు భారీ భద్రతా చర్యలు చేపట్టనుంది. ఈమేరకు కౌంటింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంతోపాటు, స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో భారీబందోబస్తు ఏర్పాటు చేసింది. ఇవియంలు భద్రపరచిన కేంద్రాల్లోనూ సిసికెమెరా లతో నిఘా ఏర్పాటు చేసారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్‌లు, నియోజకవర్గ అభ్యర్థులకు అల్పాహారం, తాగునీరు తదితర మౌలిక >>2

## 'రాష్ట్రంపై తుఫాన్ ప్రభావం లేదు'

**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** బంగాళా ఖాతంలో ఏర్పడిన రేమాల్ తుఫాన్ ప్రభావతం మన రాష్ట్రంపై పెద్దగా ఉండదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈతుఫాన్ ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సాగర్ ద్వీపం, ఖేపు పురాల మధ్య బంగ్లాదేశ్‌ను ఆనుకుని పశ్చిమ బెంగాల్‌లో తీరందాటుతుందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఒడిసా, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మన రాష్ట్రంపై ప్రభావం ఉండదని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు రెడీ

### మూడోసారి రాగానే అమలు చేస్తాం

### దేశ వ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి కూడా అమలు

### - కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, మే 26:** దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాతమూడోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్లలో ఈసారి తాము ఉమ్మడి పౌరస్మృతి దేశం మొత్తం అమలుచేస్తామని, అలాగే వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనల అమలుకు కృషిచేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన సరైన సమయం వచ్చేసిందని ఆయన అన్నారు. ఒక వార్తా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లకాలంలోనే తమ ప్రభుత్వం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అమలుచేస్తుందని అన్నారు.

ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణ వల్ల ప్రభుత్వ ఖాజనాకు వ్యయభారం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుత సీజన్‌లోనిర్వహించడం కంటే ఎన్నికలను శీతాకాలం లేదా మరేదైనా ఆమోదయోగ్యమైన సీజన్‌కు మార్చాలన్న ప్రతిపాదన కూడా పరిశీలన ఉందన్నారు. ప్రస్తుతం వేసవి వేడిమికి ఓటర్లు క్యూలలో బారులు తీరి నిలుచుం >>2



ప్రధాన రహదారినపై చెట్లు నరికివేసిన మావోయిస్టులు

# చత్తీస్‌గఢ్‌లో మళ్లీ మావోయిస్టుల అలజడి

### బీజాపూర్‌లో సెల్‌టవర్ పేల్చివేత

### వద్దిపేటలో మెయిన్‌రోడ్డుపై చెట్లు నరికివేత

**చర్ల, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా దండకారణ్యం లోని ఆదివాసీలపై హెలికాప్టర్ దాడులు, డ్రోన్ దాడులు భారీ ఎత్తున చేపట్టిన కూంబింగ్‌కు వ్యతిరేకంగా అమాయక ఆదివాసీలపై భద్రతా బలగాలు జరుపుతున్న కాల్పులను నిరసిస్తూ ఆదివారం మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ బంద్ పిలుపు నిచ్చారు. మావోయిస్టులు బంద్ నేపథ్యంలో అక్కడక్కడ అలజడులు సృష్టించారు. బీజాపూర్ జిల్లాలోని కదూల్ నాగర్ పోలీసు >>2



27-5pg2exHMNWJQE.qxdO/P:27-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1





ఆదివారం మావ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఐపిఎల్-17 విజేత కోల్‌కతా

>> అయ్యర్ ఆరుపరుగులుచేయడంతోనే మ్యాచ్ పూర్తయింది. ఫైనల్‌వరకూ దూసుకువచ్చిన సన్‌రైజర్స్‌కు ఫైనల్ మ్యాచ్‌లో భంగపాటు తప్పలేదు. ఓపెనర్‌గా వచ్చిన అభిషేక్‌శర్మ రెండుపరుగులకే ఔట్‌కాగా ట్రావిస్‌హెడ్ డకౌట్ అయ్యాడు.తర్వాత వచ్చిన రాహుల్‌త్రిపాఠి తొమ్మిదిపరుగులు మాత్రమే చేయగలిగాడు. మిచెల్‌స్టార్క్ బలింగ్‌లో రమన్‌దీప్ అద్భుత క్యాచ్‌కు ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఎయిడెన్ మార్క్‌రమ్23 బంతుల్లో 20 పరుగులువరకూ చేసినా ఆండ్రీ రస్సెల్ విసిరిన బంతికి భారీ పరుగుచేయబోయి మిచెల్‌స్టార్క్‌కు క్యాచౌట్ అయ్యాడు. తెలుగు యువకుడు నితీష్‌కుమార్‌రెడ్డి పది బంతుల్లో 13పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. అయితే హర్షిత్‌రాణా బౌలింగ్‌లో రహమానుల్లాగుర్బాజ్ చేతికిచిక్కి ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ 17 బంతుల్లో 16 పరుగులుచేసినా రాణా బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అలాగే షహబాజ్ అహ్మద్ ఎనిమిది పరుగులవద్దనే సునీల్‌నరైన్‌చేతికి చిక్కాడు. అబ్దుల్‌సమద్ నాలుగు బంతుల్లో నాలుగేనాలుగుపరుగులుచేసి రహమానుల్లాగుర్బాజ్‌క్యాచ్‌కు పెవిలియన్‌చేరాడు. ఇక కెప్టెన్ పాట్‌కమిన్స్ 19 బంతుల్లో 24 పరుగులుచేసాడు. ఆండ్రూరస్సెల్ బంతికి మిచెల్‌స్టార్క్‌క్యాచౌట్ అయ్యాడు. ఇక జయదేవ్ ఉనద్కత్ అయితే సునీల్ నరైన్ బంతికి ఎల్బీగా ఔట్ అయ్యాడు. చివరగా వచ్చిన భువనేశ్వం కుమార్ పరుగులుతీసేలోపే ఆలౌట్ కావడంతో మ్యాచ్‌వన్‌సైడ్ అయిందని తేలిపోయింది. కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్టు ఆడుతూ పాడుతూ ట్రోఫీని కైవసంచేసుకోగలిగింది. సన్‌రైజర్స్ జట్టులో ఎయిడెన్‌మార్క్‌రమ్ 20, నితీష్‌కుమార్‌రెడ్డి 13,హెన్రిచ్‌క్లాసెన్ 16, కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ 24 పరుగులు మినహా ఇతర బ్యాటర్లందరూ తీవ్ర నిరాశకు గురిచేసారు. ఎన్నో ఆశలతో స్టేడియం క్రిక్కిరిసిన సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌ను ఈసారి ఆరెంజ్ ఆర్మీ నిరాశకు గురిచేసింది.

17వ సీజన్‌లో ఎన్నో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. చివరి ఓవర్‌థ్రిల్లర్లు అనేకం చోటు చేసుకున్నాయి. దాంతో ఫైనల్ మ్యాచ్‌అనగానే పవర్ హిట్టర్లవిధ్వంసం చివరి ఓవర్ ఉత్కంఠ రికార్డు ఛేజింగ్ ఉంటుందని భావించిన అభిమానులను హైదరాబాద్ జట్టు తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. చేపాక్‌స్టేడియంలో కోల్‌కత్తా బౌలర్లు రికార్డుబ్రేకర్ సన్‌రైజర్స్ జట్టును ఒక ఆట ఆడుకున్నారు. దీనితోనే హైదరాబాద్ తొలుత బ్యాటింగ్‌చేపట్టి 113 పరుగులకే కుప్పకూలింది. తదనంతరం బ్యాటింగ్‌కువచ్చిన కెకెఆర్ జట్టు బ్యాటర్లు ఆరెంజ్ ఆర్మీని ఓ ఆట ఆడుకున్నారు.

తొమ్మిది ఓవర్లకే వందపరుగులు దాటించేసారు. పవర్‌ప్లే తర్వాతకూడా గుర్బాజ్, అయ్యర్‌లు జోరు తగ్గించలేదు. షాబాద్ బౌలింగ్‌లో గుర్బాజ్ సిక్సర్ బాదడంతో కోల్‌కత్తా స్కోరు వంద దాటింది. తర్వాత బంతికే గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. కోల్‌కత్తా విజయానికి12 పరుగులు కావాల్సి ఉంది. షాబాజ్ వేసిన 11వ ఓవర్‌మూడో బంతికి వెంకటేశ్ సింగిల్‌తీసాడు. దాంతో ఎనిమిది వికెట్లతో కోల్‌కత్తా విక్టరీనమోదుచేసి ట్రోఫీ చేజిక్కించుకుంది. ఐసిసి ట్రోఫీల కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సారథ్యంలో కప్పుకొట్టాలనుకున్న సన్‌రైజర్స్ ఆశలునెరవేరలేదు. జట్టు సిఇఓ కావ్యామారన్ తీవ్ర నిరుత్సాహానికి గురయింది.

# వన్ ఎలక్షన్‌కు రెడీ

>> డలేకపోతున్నారన్నారు. అయితే విద్యార్థులకు వేసవి విడిది కావడంవల్లనే ఈ సెలవుల సమయంలోనిర్వహిస్తే కొంతమేలన్న అభిప్రాయాలున్నాయని, అయితేమెజార్టీ వర్గాలు ఎన్నికల నిర్వహణ సీజన్‌ను మార్చాలనే కోరుతున్నట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకూ ఎన్నికలు మరి కొంత ముందుకు నిర్వహించాలనే చూస్తున్నట్లు తెలిపారు. మతం ఆధారంగా చట్టాలుండకూడదని ఆనాడే రాజ్యాంగ నిపుణులు, న్యాయకోవిదులైన కెఎం మున్షి, రాజేంద్రబాబు, అంబేద్కర్‌జీ వంటి వారు చెప్పారని, దేశం మొత్తం ఒకే ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రయోగాత్మకంగా అమలుచేసిందని, యుసిసి కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో అమలుచేయాల్సిన చట్టంఅని అన్నారు. బిజెపి పాలిత ఉత్తరాఖండ్‌లో చట్టం అమలుకు వచ్చిందని, యుసిసి అమలుకువస్తే సామాజిక, న్యాయ, మతవిశ్వాసాలపై సంస్కరణలు తెచ్చినట్లవుతుందని అన్నారు. ఇపుడు ఉత్తరాఖండ్ అమలు చేసిన యుసిసిని సామాజికంగాను, న్యాయపరంగాను పరిశీలన చేస్తారన్నారు. మతపరమైన నాయకులను కూడా సంప్రదిస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తం ఒకే పౌరస్మృతి ఉండాలన్నది బిజెపి అభిమతమన్నారు. వచ్చే ఐదేళ్లలోనే ఈ బిల్లును అమలుచేస్తామన్నారు. వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించి నియమించిన రామ్‌నాథ్‌కోవింద్‌కమిటీ తన నివేదికనుఅందచేసిందన్నారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన తరుణం వచ్చేసిందని అన్నారు. అన్నిస్థాయిల ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితాను రూపొందించాలని నిర్ణయించినట్లు అమిత్‌షా తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ఖచ్చితంగా 400 స్థానాలకుపైగానే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పాలన ఉన్న రాష్ట్రాల్లోకూడా ఈసారి బిజెపి గెలుస్తుందని బిజెపిని అక్కడిప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. మతవిశ్వాసాలకు అనుగుణంగా ఎక్కడా తాము ప్రచారంచేయలేదని, అలాగే ముస్లింలకు రిజర్వేషన్లు తాము వ్యతిరేకించలేదని రాజ్యాంగ రద్దు వంటి అనవసర అపోహలు సృష్టించారని అమిత్‌షా అన్నారు.

ఎన్నికలసంఘం బిజెపికి పావుగా ఉపయోగపడుతుందన్న విపక్ష విమర్శలను కొట్టివేసారు. పోలింగ్ డేటా విడుదలపరంగాచూస్తే విపక్షాలు అధికారంలో ఉన్న తెలంగాణ, పశ్చిమబెంగాల్,హిమాచల్ ప్రదేశ్‌లలో కూడా అదే సాంప్రదాయం అనుసరించిందని, అప్పుడులేనిది ఇపుడు ఎందుకు తెస్తున్నారని ఆయన విపక్షాలనుప్రశ్నించారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు ఖాయమని, అంతేకాకుండా కూటమి ఆధ్వర్యంలోనే ఒడిశా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్‌లలోప్రభుత్వాలు ఏర్పాటుచేస్తామన్నారు. హామీలు అమలుచేయలేదని తమను విమర్శిస్తున్న విపక్షాలు ప్రధానంగా ఆపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలుచేసాయా అని ప్రశ్నించారు. కనీసం 1500రూపాయలు అయినాఇచ్చారా అన్నారు.

హిమాచల్‌ఎన్నికల్లో మహిళలకు సాలీనా లక్ష, పింఛన్ 1500 ఇస్తామన్నారని ఇప్పటివరకూ అమలు చేసారా అని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో 42స్థానాలకు 24నుంచి 30 సీట్లు వస్తాయని, ఒడిశాలో 16స్థానాలు వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మా కూటమికి కనీసం 17 స్థానాలు గెలుచుకుంటామని అమిత్‌షాచెప్పారు.

## పోస్టల్‌బ్యాలట్‌లపై సిఇసి కీలక ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రతినిధి-విజయవాడ:** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆం ధ్రప్రదేశ్‌లో వినియోగించిన పోస్టల్ బ్యాలట్‌లపై కేంద్రఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీచేసింది. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలట్‌ల్లో కొంతమంది గెజిటెడ్ అధికారులు సీల్ వేయకపోవటంతో అవి చెల్లకుండా పోతాయనే అనుమానాలు వ్యక్తంచేస్తూ సీల్ లేకపోయినా ఓటును పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఉద్యోగసంఘాలనాయకులు, రాజకీయ పార్టీల నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి పలు మార్లు విజ్ఞప్తి చేసారు. ఈవిషయంలో ఎన్నికల సంఘం పలు ఆదేశాలు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్‌పై అటెస్టేషన్ చేసిన గెజిటెడ్ అధికారి అధికారిక ముద్ర లేకపోయినా ఓటును తిరస్కరించవద్దని ఆదేశించింది. ఫారం 13ఏ పై రిటర్నింగ్ అధికారి తన సంతకం సహా పూర్తి వివరాలు నింపిఉంటే అధికారికు ముద్రలేకపోయినా సదరుఓటు చెల్లుతుందని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలట్‌పై రిటర్నింగ్ అధికారి సంతకం సహా బ్యాలట్‌ను ధృవీకరించేందుకు రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలని సూచించింది. పోస్టల్ బ్యాలట్‌కవర్ ఫాం సిపై కలెక్టర్ సంతకం లేని బ్యాలెట్‌లను తిరస్కరించరాదని సిఇసి పేర్కొంది. ఫాం 13 ఏలో ఓటరు సంతకం లేకపోయినా, రిటర్నింగ్ అధికారి అటెస్టేషన్ సంతకం లేకపోయినా బ్యాలట్ సీరియల్ నెంబర్ లేకపోయినా సదరు బ్యాలెట్‌ను తిరస్కరించవచ్చని తెలిపింది.



ఆదివారం హిమాచల్‌లోని సిర్మౌర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# తెలంగాణలో 50 రోజుల్లోనే

# రూ.1100 కోట్ల కుంభకోణం

### చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ఎఫ్‌సిఐ, ప్రభుత్వం స్పదించకపోతే న్యాయ పోరాటమే: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే26:** ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని,50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. సన్న బియ్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ... సిఎం రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన భారీ కుంభకోణంలో సిఎం రేవంత్‌రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ స్కామ్‌లో హైదరాబాద్ నుంచి డిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

ఈ మొత్తం స్కామ్‌లో బిజెపి పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందని, బిజెపి పార్టీ శాసనసభా పక్ష నేతనే స్వయంగా అవినీతి జరిగిందని చెబుతున్నా... కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. 35లక్షల టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనక అధికార పార్టీ అవినీతి దాగుందని కెటిఆర్ చెప్పారు. సన్నబియ్యం కొనుగోళ్ల కోసం జనవరి 25న కమిటీ వేసి, అదే రోజు గైడ్‌లైన్స్ జారీ చేసి అదే రోజు టెండర్లు ఆహ్వానించడం వెనక మతలబు ఇదేనని ఆరోపించారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా వారిని పక్కన పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రీయ బండార్ సంస్థ మనీలాండరింగ్‌కు పాల్పడటంతో తమ ప్రభుత్వం బ్లాక్ చేయగా... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేసి కేంద్రీయ బండార్‌తో పాటు నాలుగు సంస్థలకు వంత పాడుతోందని విమర్శించారు. ఈ సంస్థలు రాష్ట్రంలోని 4వేల మంది రైస్ మిల్లర్లకు బెదిరింపులకు గురి చేస్తున్నాయని కెటిఆర్ ఆరోపించారు.

మధ్యాహ్న బోజన పథకం కోసం 2.20లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరుతో మరో కుంభకోణం జరిగిందని కెటిఆర్ ఆరోపించారు. ఈ రెండు స్కాంలు కలిపి రూ.1100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. ఈ కుంభకోణం గురించి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్ 15 రోజుల కిందట మొదటిసారి నిర్దిష్ట ఆరోపణలు చేశారని, కానీ దానిపై సిఎం రేవంత్‌గానీ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగానీ ఈ రోజు వరకు పెదవి విప్పడం లేదన్నారు. ఈ స్కాంలలో హైదరాబాద్ నుంచి డిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్రం కానీ, ప్రభుత్వం అధీనంలోకి ఎఫ్‌సిఐ కానీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 641584
2nd Prize Rs.7000/- 42287
3rd Prize Rs.3500/-
06756 16188 34356 47772 55282
62184 72134 84491 93137 95931
4th Prize Rs.200/-
0589 0670 0782 1333 2041 3164 4212
6515 8755 9937
5th Prize Rs.100/-
1747 1782 2259 2394 2412 3170 5058
5509 6605 8898
6th Prize Rs.50/-
0195 1415 2983 4914 6301 7667 9476
0260 1607 3040 5077 6419 7713 9566
0271 1805 3202 5133 6472 7875 9582
0293 1957 3782 5325 6554 7886 9616
0330 1980 3966 5353 6601 7944 9710
0482 1991 4193 5717 6811 7970 9829
0485 2004 4266 5740 6961 8310 9846
0489 2058 4267 5809 7146 8332 9879
0557 2098 4314 5874 7175 8337 9908
0682 2231 4563 5888 7236 8432 9963
0732 2523 4614 5907 7335 8442
0796 2689 4658 6015 7387 8604
1133 2785 4667 6100 7432 8962
1155 2787 4693 6118 7481 9072
1215 2911 4706 6256 7585 9102

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 356803
2nd Prize Rs.7000/- 50291
3rd Prize Rs.3500/-
00419 01671 04629 12447 19836
44757 51704 51885 75425 94798
4th Prize Rs.200/-
0251 1430 2091 2144 2396 5638 7398
9089 9200 9605
5th Prize Rs.100/-
0179 0618 4377 5204 5370 5710 6091
6799 7888 9312
6th Prize Rs.50/-
0019 1766 3474 4959 6643 7748 8665
0152 1959 3502 5038 6702 7752 8672
0271 2008 3800 5051 6712 7754 8791
0413 2026 3930 5115 6721 7899 8794
0431 2325 3944 5137 6904 7964 8946
0522 2383 3969 5174 7041 8083 9397
0571 2521 4022 5196 7074 8084 9755
0604 2546 4257 5243 7102 8213 9771
0743 2730 4383 5798 7167 8254 9845
0762 2882 4445 5814 7236 8280 9975
0849 3026 4542 5959 7372 8428
0965 3061 4563 5972 7545 8465
0974 3119 4570 6313 7576 8510
1377 3374 4734 6366 7735 8597
1748 3410 4826 6490 7746 8606

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 568257
2nd Prize Rs.7000/- 59660
3rd Prize Rs.3500/-
02914 14125 26055 29705 32942
46237 71060 84921 89170 91680
4th Prize Rs.200/-
0349 0907 1986 2172 2717 2898 4526
6171 6337 7701
5th Prize Rs.100/-
1234 1901 3016 3323 4917 5156 5221
5775 6910 8278
6th Prize Rs.50/-
0166 1921 3973 4829 6109 7297 9192
0191 1982 4101 4847 6242 7386 9282
0199 2349 4146 4887 6286 7597 9284
0498 2586 4210 4952 6389 7781 9390
0533 2642 4218 5000 6420 7841 9453
0733 2973 4347 5066 6424 7920 9546
0848 3017 4368 5178 6469 8059 9836
0982 3035 4433 5256 6529 8191 9913
1051 3102 4441 5307 6622 8323 9951
1149 3347 4538 5500 6724 8329 9997
1231 3465 4706 5552 6745 8451
1528 3516 4719 5629 6804 8681
1643 3627 4745 5754 7022 8848
1704 3720 4757 5861 7080 9142
1846 3872 4775 5962 7268 9169

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522736
2nd Prize Rs.7000/- 22892
3rd Prize Rs.3500/-
10936 18381 26566 27124 41972
46121 60086 77244 77451 91926
4th Prize Rs.200/-
0659 2221 2371 2374 4677 6668 6780
7075 7108 7833
5th Prize Rs.100/-
1300 2287 2740 3076 4771 5221 5241
8469 8845 8875
6th Prize Rs.50/-
0064 1493 3659 5459 6738 7788 9075
0104 1665 3952 5497 6917 7812 9238
0107 1714 4095 5582 6942 7893 9468
0125 1746 4119 5598 6963 7978 9515
0190 1831 4196 5609 7020 8028 9540
0281 1980 4360 5850 7088 8049 9574
0387 2059 4577 6161 7245 8115 9716
0662 2597 4615 6214 7351 8307 9755
0804 2798 4678 6347 7377 8489 9919
0822 2958 4773 6381 7447 8552 9970
1123 3004 5146 6390 7450 8712
1279 3111 5217 6399 7502 8737
1287 3124 5290 6417 7521 8740
1385 3271 5312 6613 7660 8915
1455 3359 5337 6731 7720 8999

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 786119
2nd Prize Rs.7000/- 17980
3rd Prize Rs.3500/-
01770 02041 27993 31859 46375
50586 54907 64580 75893 85464
4th Prize Rs.200/-
1470 1934 2424 3191 3644 6049 6968
7151 7567 7826
5th Prize Rs.100/-
0661 1929 2481 2592 4108 4239 5043
5513 5622 9158
6th Prize Rs.50/-
0235 1154 2994 4905 5865 7196 9136
0299 1171 3151 4931 5908 7324 9212
0335 1323 3217 5007 5918 7329 9320
0370 1379 3326 5067 6033 7624 9339
0442 1768 3354 5097 6040 7714 9371
0479 1805 3797 5098 6055 7722 9448
0652 1834 4063 5180 6079 7973 9458
0659 1946 4086 5297 6089 8011 9518
0769 2110 4107 5438 6483 8160 9567
0783 2168 4230 5515 6558 8194 9585
0944 2251 4290 5594 6694 8317
0959 2436 4567 5686 6819 8558
0981 2805 4621 5711 6932 8575
1031 2833 4690 5730 6950 8778
1099 2976 4804 5734 7020 8870

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 475532
2nd Prize Rs.7000/- 59314
3rd Prize Rs.3500/-
05263 24498 26511 28490 29242
41839 45523 55442 80071 99732
4th Prize Rs.200/-
0059 0645 0651 0745 2071 5995 6213
6889 7238 9340
5th Prize Rs.100/-
0692 1661 1804 2008 3155 6044 7790
8539 9130 9867
6th Prize Rs.50/-
0167 1888 3098 4089 6015 7037 8781
0537 1939 3141 4103 6136 7097 8803
0591 1977 3242 4493 6160 7140 9014
0637 2067 3281 4564 6272 7207 9135
0734 2143 3285 4632 6273 7469 9224
0835 2218 3311 4803 6275 7911 9471
1107 2247 3466 5193 6333 8030 9660
1248 2264 3484 5251 6531 8040 9704
1331 2527 3519 5306 6666 8069 9841
1483 2539 3562 5388 6671 8139 9895
1527 2568 3607 5470 6685 8189
1605 2599 3632 5522 6735 8324
1704 2863 3813 5807 6778 8331
1731 2958 3932 5911 6800 8538
1814 2985 4004 5930 6909 8666

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 425825
2nd Prize Rs.7000/- 68307
3rd Prize Rs.3500/-
00814 09042 21383 28794 36813
40083 60747 90656 91065 91121
4th Prize Rs.200/-
0182 1639 2770 3508 3650 6525 7116
7505 7654 8746
5th Prize Rs.100/-
0784 2159 2173 2672 3013 4400 4423
5819 8892 9671
6th Prize Rs.50/-
0104 2017 3586 4960 6545 7910 8911
0118 2110 3705 5087 6567 7976 8985
0191 2187 3818 5355 6820 8198 9119
0217 2337 3993 5536 6846 8238 9215
0354 2339 4026 5544 7057 8338 9361
0396 2373 4132 5556 7159 8343 9499
0467 2417 4141 5573 7214 8375 9824
0563 2473 4212 5607 7266 8418 9914
0933 2736 4290 5627 7285 8425 9981
1203 2755 4295 5952 7368 8438 9985
1331 2863 4330 6058 7443 8459
1561 2940 4353 6100 7550 8528
1687 3242 4742 6105 7568 8689
1790 3248 4833 6226 7736 8727
1921 3376 4863 6312 7837 8770

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 929774
2nd Prize Rs.7000/- 94798
3rd Prize Rs.3500/-
03033 23980 33316 38056 77266
83989 84114 84562 96262 96651
4th Prize Rs.200/-
0424 0649 0704 0807 4084 5660 5744
6756 7410 7927
5th Prize Rs.100/-
0563 0960 1743 1991 2252 3126 3224
4482 6139 6223
6th Prize Rs.50/-
0165 1352 3308 4580 5740 6981 8778
0374 1603 3347 4729 5864 7189 8905
0392 1814 3532 4742 5891 7194 9070
0448 1852 3616 4792 5999 7490 9086
0567 1947 3623 4810 6003 7581 9271
0645 1972 3768 4866 6024 7716 9515
0838 2342 3854 4914 6214 7867 9673
0846 2705 3997 4920 6293 7903 9729
0891 2732 4025 4930 6354 8199 9744
0997 2822 4221 5050 6420 8201 9932
1073 2825 4225 5054 6422 8393
1167 2908 4229 5291 6456 8436
1181 2940 4373 5398 6683 8521
1201 3037 4523 5683 6786 8621
1202 3265 4528 5727 6858 8653

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 782789
2nd Prize Rs.7000/- 52678
3rd Prize Rs.3500/-
10771 15885 16367 16535 36937
52001 59977 60587 85503 86244
4th Prize Rs.200/-
0104 1221 1385 1570 1733 3134 4246
4302 6701 6815
5th Prize Rs.100/-
1826 3114 4111 4472 6920 7151 7681
9369 9517 9957
6th Prize Rs.50/-
0354 2436 4382 5371 6467 7854 9081
0432 2446 4396 5381 6591 7867 9094
0457 2541 4479 5498 6798 7874 9130
0820 2626 4732 5561 6853 7947 9253
0992 2637 4780 5649 6903 8081 9315
1211 2657 4836 5659 6908 8332 9399
1300 3098 4863 5910 6918 8478 9618
1482 3586 4889 6051 6996 8578 9809
1636 3675 4982 6079 7000 8580 9921
1649 3734 5000 6155 7190 8661 9986
1723 3750 5080 6192 7288 8691
1889 3769 5223 6231 7514 8866
1979 3773 5243 6284 7607 8969
1989 4161 5246 6389 7666 9022
2120 4346 5305 6459 7797 9075

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 534480
2nd Prize Rs.7000/- 83411
3rd Prize Rs.3500/-
07661 21401 25530 52591 54425
55496 58149 66295 91269 95317
4th Prize Rs.200/-
0861 0884 1254 2279 3249 3624 7383
7568 8281 8287
5th Prize Rs.100/-
0198 0520 0914 4084 4482 4678 7467
7842 8175 9815
6th Prize Rs.50/-
0059 1318 2219 4216 5545 7717 9093
0113 1319 2395 4253 5578 7743 9127
0210 1356 2505 4346 5690 7831 9317
0254 1435 2629 4497 5719 7833 9336
0439 1514 2659 4640 6306 8082 9343
0441 1544 2721 4686 6365 8161 9509
0553 1622 2945 4807 6426 8223 9574
0634 1630 2990 4843 6445 8299 9585
0689 1655 3080 4939 6918 8451 9651
0717 1673 3103 4947 6991 8571 9757
0761 1688 3369 4977 7163 8604
0886 1835 3552 5198 7195 8751
1130 1997 4017 5390 7237 8898
1171 2028 4048 5434 7507 9053
1281 2184 4086 5497 7534 9064

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 843400
2nd Prize Rs.7000/- 21995
3rd Prize Rs.3500/-
19428 21579 32851 43890 54313
54819 65800 76613 87393 98446
4th Prize Rs.200/-
2309 2403 3135 3252 4256 4753 5537
7192 7747 8449
5th Prize Rs.100/-
0037 0687 3887 4058 7533 7553 8935
9045 9374 9630
6th Prize Rs.50/-
0142 1261 2625 4151 6300 7892 9096
0173 1400 2677 4552 6450 7960 9123
0207 1465 2771 4829 6574 8062 9132
0443 1469 2875 4971 6633 8078 9138
0539 1725 2889 5001 6707 8149 9185
0586 1755 2933 5050 6726 8179 9192
0601 1786 2966 5070 6790 8201 9194
0762 1797 3030 5262 7224 8312 9310
0795 1891 3063 5417 7319 8321 9329
0828 1896 3232 5451 7415 8435 9445
0878 2045 3424 5458 7596 8566
1025 2294 3823 5728 7695 8579
1032 2311 3931 6107 7755 8725
1041 2595 4103 6132 7790 8850
1240 2605 4109 6143 7843 8919

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 153151
2nd Prize Rs.7000/- 64937
3rd Prize Rs.3500/-
18711 29400 29948 31886 42420
53441 64602 75535 86129 97353
4th Prize Rs.200/-
0853 2302 5273 5550 7046 8499 8525
8582 8978 9366
5th Prize Rs.100/-
0111 1029 1316 1581 4571 4725 6935
7864 8284 9012
6th Prize Rs.50/-
0054 1430 3055 4758 5847 7837 8896
0104 1603 3130 4808 6061 7862 8960
0140 1805 3287 4883 6176 7936 8989
0314 1941 3358 5009 6179 7956 9273
0404 2151 3386 5081 6222 7995 9305
0494 2240 3449 5154 6239 8277 9414
0729 2266 3454 5238 6398 8367 9552
0855 2303 3615 5449 6828 8420 9601
0856 2353 3854 5464 7060 8432 9632
0864 2388 3998 5556 7375 8437 9981
1027 2545 4246 5577 7509 8508
1050 2595 4304 5604 7583 8634
1079 2754 4375 5683 7602 8776
1124 2935 4437 5728 7784 8808
1174 3003 4730 5797 7801 8812

## నాగర్‌కర్నూల్ జిల్లాలో గోడకూలి నలుగురు కార్మికులు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఆకారణంగా కురిసిన వర్షానికి రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నాగర్‌కర్నూల్‌జిల్లా తాడూర్ మండల కేంద్ర శివారులో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో బెల్లె మల్లేష్ వ్యవసాయ పొలంలో డైరీషెడ్డును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులతోకూడిన వర్షంరావడంతో గాలికి రేకులు ఎగిరి పడటంతో నిర్మాణంలో ఉన్న గోడ కూలింది. వర్షం వస్తున్న తరుణంలో ఆ గోడ చాటుకు నిలబడి ఉన్న 8 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందాడు. తాడూర్ మండల కేంద్రానికి చెందిన షెడ్డు యజమాని రైతు బెల్లె మల్లేష్ (38), ఆయన కుమార్తె బెల్లె అనూష (10), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కూలీలు సల్వాజీ రాములు (35) అతనిభార్య సల్వాజి చెన్నమ్మ (34)అక్కడికక్కడే మృతి చెందారు. బెల్లె రాజు (14), బిల్లె మల్లేష్ భార్య పార్వతమ్మ, మేస్త్రీలు చిన్న నాగులు, కుర్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు.

# అలజడి

>> స్టేషన్ పరిధిలో అడెడ్ ప్రాంతంలో ఉన్న సెల్ టవర్‌ను దగ్ధం చేయడమే కాకుండా పక్కనున్న జనరేటర్‌ను సైతం తగలబెట్టి పోలీసులకు సవాల్ విసిరారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు చర్ల మండలంలోని వద్దిపేట - పూసుగుప్ప ప్రధాన రహదారిలో ఉన్న రోటంత వాగుకు ఇరువైపులా శనివారం రాత్రి భారీ ఎత్తున చెట్లను నరికి పడేశారు. కల్వర్టులకు సైతం నిప్పు పెట్టారు. చెట్లు నరికి వేయడంతో పక్కనే ఉన్న కరెంటు స్థంబాలు విరిగి పడిపోవడంతో మారుమూల గ్రామాలైన ఉంజుపల్లి, వద్దిపేట, పూసుగుప్ప గ్రామాలకు కరెంటు సరఫరా నిలిచిపోయింది. వద్దిపేట, పూసుగుప్ప బేస్ క్యాంపుల మధ్యస్థ భాగంలో మావోయిస్టులు ఈ ఘటనకు పాల్పడ్డారు. అర్థరాత్రి సమయం కావడంతో ఎక్కడ ఏం జరుగుతుందో అన్న ఆందోళన స్థానిక ప్రజానీకంతో పాటు బేస్ క్యాంపు బలగాల్లోను ఒకింత ఆందోళన నెలకొంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్ర సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ భయ బ్రాంతులకు గురి చేశారు. స్వల్ప సంఘటనల మినహా మావోయిస్టుల బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# మూడంచెల భద్రత

>> సదుపాయాలు కల్పిస్తున్నారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్‌లు సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించరు. వీటిని కేంద్రం బయట భద్రపరచేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

**పల్నాడులో 144వ సెక్షన్ :**

ఎన్నికల అనంతరం హింసతో అట్టుడికిన పల్నాడులో గత 14 రోజులుగా 144వ సెక్షన్ కొనసాగుతుంది. దీంతో పాల్నాడులో కొన్ని చోట్ల పాక్షికంగా వ్యాపారాలు జరుగుతుండగా, మిగిలిన చోట్ల దాదాపు వ్యాపారాలుఅన్ని బంద్ అయ్యాయి. కౌ ంటింగ్ సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు(కార్డన్ సెర్చ్)లు నిర్వహిస్తూ శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషిచేస్తున్నారు. పల్నాడు భద్రతా వ్యవహారాలను ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ మల్లికా గార్గ్‌లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**అనంతపురంలో :**

అనంతపురంజిల్లాలో కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీభద్రతను ఏర్పాటు చేసారు. జెఎన్టీయు కౌంటింగ్ కేంద్రాన్ని పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. కౌంటింగ్ రోజు పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని అధికారులు ఇప్పటికే స్పష్టం చేసారు. జేఎన్‌టియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, సిసి కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. బాణాసంచా విక్రయాలపై నిషేధం విధించిన పోలీసులు, బాటిళ్లలో పెట్రోలు విక్రయాలను నిషేధించారు. శాంతిభద్రతల పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు ముగ్గురు పోలీస్ అధికారులను ప్రత్యేకంగా నియమించారు.

**తూర్పుగోదావరిజిల్లాలో :**

తూర్పుగోదావరిజిల్లాలో కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత కోరారు. కౌంటింగ్ ఏజెంట్‌లు ముందుగానే సమాచారం అందించాలని, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని చెప్పారు. రాజానగరం నన్నయ్య యూనివర్శిటీలోపలికి వాహనాలకు అనుమతి లేదని, కౌంటింగ్ ఏజెంట్స్ కోసం దివాన్‌చెరువు, తదితర ప్రాంతాల్లో షటిల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వచ్చేనెల 6వతేదీ వరకు ఉంటుందని, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు బాణాసంచా కాల్చటం, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కోసం ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం 129 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

**తిరుపతిలో :**

తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపుకు 1053మంది సిబ్బందిని నియమించారు. చిత్తూరుజిల్లాలోని ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్లలెక్కింపుకు 11వందల మందిని నియమించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-05-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చవితి సా.4.54,
పూర్వాషాఢ ఉ.10.13
వర్జ్యం సా.5.59-7.33
దు.మ.12.39-1.31, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.9.00-9.30,
సా.7.45-8.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన విషయాలను తెలుసుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** ఋణ వత్తిడుల నుండి బయట పడతారు.నూతన మిత్రులు పరిచయమై మాట సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం :** కుటుంబంలో సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం పొందుతారు.

**కన్య :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకోని అహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** సన్నిహితులలో ఏర్పడిన తగాదాలు తీరతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:**విందు, వినోదాలలో ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు..

**మీనం :** ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేటి నుంచి సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గాల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి ముగుస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరు మధ్య ప్రత్యేక ట్రై ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06261 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27 నుంచి జూన్ 27 వరకు ప్రతి సోమ, బుధ, గురువారాల్లో బెంగుళూరు నుంచి రాత్రి 11:50 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు గుల్బరా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06262 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28 నుంచి జూన్ 28 వరకు ప్రతి మంగళవారం, గురు, శుక్రవారాల్లో వారాల్లో సాయంత్రం 4:50 గంటలకు బయల్దేరి, మరుసటిరోజు తెల్లవారు జామున 4:45 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లుయలహాంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయంరోడ్డు, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్ షాహాబాద్ స్టేషన్‌లో నిలుస్తాయి.

## ఎపి ప్రభుత్వ టీచర్ హైదరాబాద్‌లో అనుమానాస్పద మృతి

**హైదరాబాద్, మే26, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఏపీ ప్రభుత్వ ఉపాధ్యయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే, అన్నమయ్య జిల్లా రాయచోటిలో జయప్రకాశ్ నారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపధ్యంలో శనివారం రాయచోటికి వెళ్తున్నట్లు సన్నిహితులకు చెప్పి బయలుదేరిన అతడు మియాపూర్ ప్రాంతంలో ఓయో లాడ్జిలో దిగారు. అయితే రోజంతా అతడు గది నుంచి బయటకు రాకపోవడంతో లాడ్జి నిర్వాహకులకు అనుమానమొచ్చి తలుపులు తట్టారు. ఎంత సేపటికీ తలుపులు తెరవకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి వచ్చి తలుపులు తెరవగా, లోపల జయప్రకాశ్ నారాయణ విగత జీవిగా కనిపించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ఆయన మృతదేహాన్ని గాంధీఆసుపత్రికి తరలించారు. కాగా ఇది ఆత్మహత్యా, లేక హత్యా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## జగ్గయ్యపేట ధనంబోడు కాలనీలో కార్డెన్ సెర్చ్

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ధనంబోడు కాలనీలో ఆదివారం పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పాత నేరస్తులు, రౌడీషీటర్స్ కదలికలపై ప్రత్యేక నిఘా వేసిన పోలీసుశాఖ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టి 305 ఇండ్లను సోదాచేసి 120 బైక్స్, 3 ఆటోలు తనిఖీచేసి 8 బైక్స్, ఒక ఆటోకు ఎలాంటి పత్రాలు లేకపోవటంతో వాటిని స్వాధీనపర్చుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్ సిపి పిహెచ్‌డి రామకృష్ణ ఆదేశాలతో నందిగామ సబ్‌డివిజన్ వ్యాప్తంగా డిసిపి కె శ్రీనివాసరావు, ఏసిపి డాక్టర్ రవికిరణ్ ఉత్తర్వులతో జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి సిఐ ఎస్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్ఐలు, సిబ్బంది ఈతనిఖీలు నిర్వహించారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు వైఎస్సార్సీ భయపడదు

### ఎస్‌సి సెల్ నాయకులు

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** బ్లాక్ మెయిల్ రాజకీయాలు, చౌకబారు ఎత్తుగడలకు వైఎస్ఆర్‌సిపి భయపడదని వైఎస్ఆర్‌సిపి ఎస్‌సి సెల్ నాయకులు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌సి సెల్ నాయకులు కటికల ఇజ్రాయిల్, గొర్రపాటి సుదర్శన్, కారుపాటి జీవరత్నం, కన్నమాల శ్యామ్యూల్, గొర్రపాటి బుల్లయ్య, కోట డేవిడ్, కంభాల బెంజిమెన్, దారెల్లి బాబూరావు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన వేల్పుల విజయ్ ఎన్నికల కౌంటింగ్‌ను బహిష్కరిస్తున్నానని, వైఎస్ఆర్‌సిపి నేతలు దాడి చేస్తారని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు తమ నేత సామినేని ఉదయభాను వెంట తిరిగిన విజయ్ అనహ్యంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి తమ పార్టీ నేతలపై నిందలు మోపటం, తప్పుడు ఆరోపణలు చేయటం దారుణమన్నారు. తిన్నింటి వాసాలు లెక్కించే ఇలాంటి వారందరికి జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలు సమాధానం ఇస్తాయని, ఉదయభాను అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు.

## పాలిటెక్నిక్ పూర్తి చేసిన 12వేల మందికి ఉద్యోగాలు : కమిషనర్ నాగరాణి



ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో రాష్ట్ర సాంకేతికవిద్యా కమిషనర్ నాగరాణి

**విజయవాడ, మే 26, ప్రభాతవార్త:** గత విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ పూర్తి చేసిన 12వేలమందికి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభించినట్లు రాష్ట్రసాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నిక్‌లలో ఆదివారం ఎచీవర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విజయవాడలోని పాలిటెక్నిక్ కళాశాల్లో జరిగిన కార్యక్రమానికి నాగరాణి ముఖ్యఅతిధిగా హాజరై ఉద్యోగాలకు ఎంపికయిన అభ్యర్థులకు జాబ్‌లెటర్‌లు అందచేసారు. ఈసందర్భంగా నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తిచేయాలని సూచించారు. సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలిటెక్నిక్ పూర్తిచేసిన వారికి టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్, మేఘా ఇంజనీరింగ్, జిఈ ఏరోస్పేస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, తదితర పేరొందిన సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించిన వారికి ఎక్కువ మొత్తంలో వేతనం వస్తుందని, అనేక మందికి రూ.8లక్షల వార్షిక వేతనం అందుకుంటున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ ఉపసంచాలకులు డాక్టర్ యంఏవి.రామకృష్ణ, లోకేష్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ వెంకట్రావ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయసారధి, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి సంఘటనలో తప్పుడు కేసులు ఎత్తి వేయండి

### నా కుమారులు హర్ష, సాయి ప్రతాప్‌రెడ్డిలకు ఈఘటనతో సంబంధం లేదు

### జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం బయటికి వస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి తదితరులు

**అనంతపురం, మే 26 ప్రభాతవార్త:** ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అనంతరం ఈ నెల 14వ తేదిన తాడిపత్రిలో జరిగిన సంఘటనలో నా కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలకు ఎలాంటి సంబంధం లేదని, ఆరోజు ఉదయం 8:30 గంటలకే ఇంటి నుంచి కుటుంబ సభ్యులతో వెళ్లిపోయారని, అందుకు సిసి పుటేజీలే సాక్షమని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు అనంతపురం జిల్లా ఎస్పీని ఆదివారం కలిసి తాడిపత్రి సంఘటనను వివరించి తప్పుడు కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి సంఘటనలో పోలీసులు వ్యవహరించిన ఏకపక్ష చర్యలను ఎస్పి దృష్టికి తీసుకెళ్లారు. తాడిపత్రిలో ఈ నెల 14వ తేదిన వైసీపీ ఏజెంట్‌ను టిడిపి వారు కొట్టారనన కారణంతో ఏజెంట్‌ను పరామర్శించి టిడిపి నాయకుడు సూర్యముని ఇంటి వద్దకు వెళ్తున్న సందర్భంలో 14వ తేది మధ్యాహ్నం గొడవలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ గొడవల్లో తమ కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డిలు లేరని ఆ రోజు ఉదయం 8:30 గంటలకే బెంగుళూరుకు వెళ్లిపోయారని అయినప్పటికీ సిఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు కట్టారని, సిసి పుటేజీలు పరిశీలించి పూర్తి స్థాయిలో విచారించి కేసు నుంచి తమ కుమారులను తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా ఎస్పీ గౌతమిశాలిని కోరినట్లు తెలియవచ్చింది. అదే విధంగా 14వ తేది సాయంత్రం ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య పరస్పరం రాళ్లదాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటనకు సంబంధించిన కేసులో కూడా తన కుమారులపై కేసులు పెట్టారని ఆ సంఘటనలో కూడా తన కుమారులు లేనందున పూర్తి స్థాయిలో విచారించి కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరినట్లు సమాచారం. అదే విధంగా తాడిపత్రి సంఘటన జరిగిన సమయంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గన్‌మెన్‌లతోపాటు ఐదారు మంది నాయకులతో తాడిపత్రికి పరామర్శించేందుకు వచ్చారని, ఆ విధంగా పరామర్శించేందుకు వచ్చిన ఐదారు మంది వైసీపీ నాయకులపై కూడా పోలీసులు కేసులు కట్టడం ఏంటని వారు ఏమైనా దౌర్జన్య కాండలో పాల్గొన్నారా అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి సంఘటనతో సంబంధం లేని ధర్మవరం వైసీపీ నాయకులు కూడా కేసుల నుంచి తొలగించాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా ఎస్పీని కోరినట్లు సమాచారం. తాడిపత్రి ప్రాంతంలో ధర్మవరం ప్రాంతం వారు పాల్గొనలేదని పోలీసులు తప్పుడు కేసులు పెడితే మళ్లీ ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించినట్లు అవుతుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ సంఘటనలకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ప్రత్యేకంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో తాడిపత్రి వైసీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్, న్యాయవాది సత్యనారాయణరెడ్డి కూడా ఉన్నారు.

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

### ట్రాఫిక్‌తో సతమతం

**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** 'బాబోయ్ ఇదేక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీ శ్వరాలయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధి లోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరం గా మారింది.ఆదివారం 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణం గానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. అయితే వరుస సెలవులతో రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది.వచ్చిన భక్తుల దర్శనాలకు అవకాశం కల్పిస్తూ అడ్డదారి దర్శ నాలతో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ సిబ్బంది ప్రణాళికలు అమలు చేస్తున్నారు.అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు.శివరాత్రిని మరపించాయి.ఏ గేటు నుంచి చూసినా చీమల దండులా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.



ఆలయం వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

**దళారుల ఇష్టారాజ్యం: పట్టించుకునే దిక్కులేక ..** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నారు. ఈ దివ్యక్షేత్రం అప్రదక్షిణ క్షేత్రం.అయితే పరిపాలనా సౌలభ్యంకోసం దక్షిణ గోపురం వైపు పరిపాలనా భవనాలను నిర్మించారు. దాంతో అదే ప్రధాన ద్వారంగా మారింది. విఐపిలు, బస్సుల్లో వచ్చే జనం, కార్లలో వచ్చే జనం నాల్గవ గేటు గుండానే ప్రవేశిస్తారు.దాంతో ఈ ప్రాంతాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా మూడవగేటు, నాల్గవ గేటు మార్గాలు దళారు లకు వరంగా మారాయి. ఇక్కడే కార్ పార్కింగ్ ఉండటంతో 'ప్యాకేజిలు' ఖరారు చేసుకునే వారికి అనుకూలంగా మారింది. గతంలో పిఆర్ఓ కార్యాలయం వద్ద ఒకరిద్దరు పిఆర్ఓలు ఉండే వారు.ఈ ప్రభుత్వంలో ప్రతి దళారికి ఒక గుర్తింపు కార్డు పిఆర్ఓ హోదా.దాంతో వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. అభాసుపాలౌతుంది. అయితే పాలకులు గుడి ఎటు పోతే మాకెం దుకు? మన వారు సౌఖ్యంగా ఉండాలనే అజెం డాతో అడుగులేయటంతో ప్రభావం పాలనపై పడుతుంది.ఇప్పటికైనా మేల్కోనాలి.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ఈనేపధ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 3028 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలుచేసుకున్న వారి సంఖ్య 1240 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 316, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్న వారు 284, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 67 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటిం చారు. అభిషే కాలు 94 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రా భిషేకాలు 32 ఇక శనీశ్వరాభిషేకాలు 10 జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు 5374 ప్రసాదాలు సుమారు 25 వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తు న్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్య గోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సు లు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగో చరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆల యానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలను సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు.ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

## దుర్గమ్మ ఆలయంలో గణపతి హోమం

**ఇంద్రకీలాద్రి, మే 26, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న గణపతి స్వామి వారికి ఆదివారం చవితి సందర్భంగా అభిషేకాది పూజలను అర్చకులు నిర్వహిం చారు. అనంతరం శ్రీగణపతి హోమం నిర్వహించి పూర్ణాహుతులు సమర్పించారు. ఈ సందర్భంగా ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన పూజలు నిర్వహించారు. అరుణ పారాయణం, ఆదిత్యహృదయం పఠిస్తూ అర్చకులు సూర్యనమస్కారాదిక్రతువులనుపూర్తి చేశారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మను దర్శించుకోటానికి ఆదివారం శెలవుదినం కారణంగా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా దర్శనమయ్యేలా ఇఓ ఎ.ఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. **అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ప్రస్తుతిస్తూ సాగిన కీర్తనకనుగుణంగా శ్రీ నటరాజ సాంస్కృతిక పీఠంకు చెందిన కళా కారులు ఎంవిఎల్ సత్యవాణి శిష్యబృందం అందించిన కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది. నర్తన గణపతి, సీతాపహరణం, బాలకనకమయ, అష్టలక్ష్మి స్తోత్రం, భావములోన, కదిరి నృసింహుడు, శ్రీరామా యణం, దశావతారాలు, బ్రహ్మాంజలి, శివస్తుతి వంటి కీర్తనలకనుగుణంగా కళాకారులు నృత్యరీతులతో ఆద్యంతం ఆకట్టుకున్నారు.



దుర్గమ్మ దర్శనం చేసుకుంటున్న భక్తులు

# తిరుమల సమాచారం



## వేసవిసెలవులతో సర్వదర్శనానికి 34గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులుకొనసాగుతుండటం, వరుసగా రెండు రోజులు సెలవులురావడంతో ఇష్టదైవమ్ వేంకటేశ్వర స్వామిదర్శనానికి భక్తులు భారీగా చేరుకున్నారు. విపరీతంగా భక్తులరద్దీతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు వరకు భక్తుల లైన్లు చేరాయి. వెంకన్న సాధారణ సర్వదర్శనానికి 34గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు భక్తులకు 14గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం నిరీక్షణ తప్పడం లేదు, పెరిగిన విపరీత రద్దీతో శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రంవరకు 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## అంజనాద్రిలో జూన్ 1నుండి హనుమజ్జయంతి ఉత్సవాలు

### ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండ ల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి జూన్ 1వతేదీ నుండి 5వరకు ఐదురోజులపాటు హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది జూన్ 1వతేదీ నుండి 5వరకు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయంలో జూన్ 1న హనుమజ్జయంతి సందర్భంగా అంజనాదేవి, బాలాంజనేయస్వామికి ఐదురోజులు ఉదయం 8.30గంటల నుండి 10గంటల వరకు అభిషేకం చేయనున్నారు. మొదటిరోజు జూన్ 1న మల్లెపూలు, 2న తమలపాకులు, 3న ఎర్ర గన్నేరు, కనకాంబరాలు, 4న చామంతి పూలు, జూన్ 5వతేదీ బుధవారం సింధూరంతో అభిషేకం చేస్తారు. వేదపండితులు ఆంజనేయ సహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు ఆకాశగంగ వద్ద ఆంజనేయ జన్మవృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది. అలాగే జపాలిలో ఐదురోజులు పాటు మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల మధ్య దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం, జూన్ 1న హరికథ, 2న అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనలు, 3న దాస సంకీర్తనలు, 4,5,తేదీల్లో హరికథ గానం ఉంటుంది. నాదనీరాజనం వేదికపై ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకుగాను అంజనాద్రిని టిటిడి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తోంది.



## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి





**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సిటి రవికుమార్, ఆరోగ్యశ్రీ సిఇఒ లక్ష్మీశ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వీరు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతంపలికారు. దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్యసేవలను రోగులకు సకాలంలో అందించేందుకు అన్ని చర్యలు తీసుకుందని,కార్పొరేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు జరుగుతున్నాయన్నారు.

## జూన్ 19నుండి గోవిందుని ఆలయంలో జ్యేష్టాభిషేకాలు

### ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవ మూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటే శ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్స వాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వి కులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరే గిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్రవారం విశేష పూజలు,అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్ నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.




**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** INDOSTAR

నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంధేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే IHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/ అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | అనకాపల్లి LNANPLAP 05230031319 | లక్ష్మీరావు యల్లబిల్లి (రుణగ్రహీత) అనకాపల్లి సత్యప్రసన్న యల్లబిల్లి (సహ-రుణగ్రహీత) | 15-మే-2024 | రూ.639,365 రూపాయలు ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై ఐదు మాత్రమే | అనకాపల్లి జిల్లా-531036, చోడవరం సబ్ రిజిస్ట్రార్, చోడవరం గ్రామ పంచాయితీ యొక్క పరిధిలోని మరియు చోడవరం గ్రామం యొక్క చోడవరం నుంచి చీడికాడ రోడ్డు వైపు వెళ్లే సర్వే నం.66-1, తూర్పు వైపు గ్రామకంఠంచే కవర్ద్ అయిన వార్డ్ నెం-16, బ్లాక్ నెం.-16, ఇందిరా కాలనీలో గొర్ల దుర్గాలమ్మ దగ్గర ఇం.నం.16-543 కలిగి ఉన్న మొత్తం అదంతా. సరిహద్దులు ఈ విధంగా: **తూర్పు:** యలక వెంకటరావు ఇల్లు, **పడమర:** కంటిపం ప్రేమ్ కుమార్ యొక్క ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** గెడ్డం కల్యాణం ఇల్లు, **కొలతలు:** తూర్పు వైపు: 53 అడుగులు లేదా 16.165 మీటర్లు, పశ్చిమం వైపు: 53 అడుగులు లేదా 16.165 మీటర్లు, ఉత్తరం వైపు: 20 అడుగులు లేదా 06.100 మీటర్లు, దక్షిణం వైపు: 20 అడుగులు లేదా 06.100 మీటర్లు, మొత్తం ఏరియా 118 చదరపు గజాలు. |

ప్రదేశం : అనకాపల్లి వైజాగ్, ఆం.ప్ర.
తేది : 27.05.2024

సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

# తైవాన్‌పై యుద్ధమేఘాలు!

ఆసియా ఖండంలోని రెండు దేశాల మధ్య నెలకొంటున్న వివాదం ఇప్పుడు ప్రపంచ దేశాలను కలవరపెడుతోందనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన తైవాన్ జలసంధి ఇప్పుడు చైనా పరం అయ్యే ఉందంటే ప్రపంచదేశాలు సైతం అంగీకరించే విషయం కానేకాదు. దీనికితోడు తైవాన్ ఎప్పటినుంచో స్వతంత్ర దేశంగా కొనసాగాలని శతవిధాలా కృషి చేస్తోంది. అందుకు తగ్గట్టుగా ఇతర అగ్రరాజ్యాల మద్దతును కూడగట్టింది కూడా. తైవాన్ అనేది చైనాలోని అంతర్భాగమని, ఈ ద్వీపదేశం తమనుంచి విడిపోయిన ప్రావిన్స్ అని చైనా ఆధిపత్యంతోనే కొనసాగుతుందని చైనా వాదిస్తోంది. చివరికి తమదేశంలో ఎప్పటికైనా భాగమేనని, సైనిక చర్యతో అయినా సరే చైనాలో కలుపుకుంటామని జిన్‌పింగ్ నేతృత్వంలోని చైనా ప్రకటించింది. మరోపక్క తైవాన్‌కు ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలకు గట్టి బలం చేకూర్చే విధమైన పార్టీ గెలిచింది. అధ్యక్షుడుగా విలియంలై బాధ్యతలు చేపట్టారు. మా ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం అలవాటు చేసుకోండి అని తైవాన్ కొత్త అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుపట్ల చైనా తీవ్ర ఆగ్రహావేశాలతో ఊగి పోయింది. శతాబ్దాల క్రితం తమ నుంచి విడిపోయి వేరుకుంపటి పెట్టుకున్నంత మాత్రాన ప్రత్యేక దేశం అయిపోదని, అంతర్జాతీయంగా తైవాన్‌కు గుర్తింపులేదని వాదిస్తున్న చైనా ఈసారి తన మిలిటరీ విన్యాసాలను మరింత తీవ్రం చేసింది. తరచూ తైవాన్ భూభాగం చుట్టూ సైనిక విన్యాసాలతో భయపెడుతున్న చైనా నయాన్నో భయాన్నో తన దారికి తెచ్చుకోవాలని ఈ చిన్న ద్వీపకల్ప దేశంపై లెక్కలేనన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఏ చిన్న సాకు లభించినా తైవాన్‌పై సైనిక విన్యాసాలతో ఆధిపత్యానికి కలవరపెడుతోంది. ఇప్పుడు కొత్తగా అధ్యక్షుడు ఎన్నికైన తర్వాత మళ్లీ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. తైవాన్ గగనతలంపైన సైనిక విమానాలు కవాతు నిర్వహించాయి. సముద్ర జలాల్లో చైనా యుద్ధనౌకలు విన్యాసాలు చేస్తూ కనిపించాయి. అయినా కూడా తైవాన్ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేస్తోంది. నిస్సమొనసైతంగా భారత్‌లోని ఈశాన్యప్రాంతంలో ఉన్న అరుణాచల్‌ప్రదేశ్ చైనా అంతర్భాగమేనని వాదిస్తూ వస్తున్న చైనా ఇదే తరహాలో ఉత్తరాఖండ్‌లోని మూడు భూభాగాలను నేపాల్‌ను రెచ్చగొట్టి తమ ప్రాంతాలుగా ప్రకటించుకునేలా చేసి ఇరుదేశాల మధ్య చిచ్చుపెట్టి తన విస్తరణ కాంక్షను అమలు చేస్తోంది. అక్సాయిచిన్ ఆగకుండా నేపాల్ సరిహద్దుల్లోని గ్రామాల్లో చైనాఆవాసాలు బలవంతంగా రుద్దుతోంది. అక్కడి గ్రామాలకు చైనా బోర్డులు పెట్టి మరీ తమ భూభాగాలుగా చెప్పుకునేందుకు సకల వర్గాలు చేస్తోంది. తన విస్తరణ కాంక్షలో భాగంగానే ఇప్పుడు తైవాన్‌పై పట్టుకోసం పాకులాడుతోంది. అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన సందర్భంలో కూడా ఇదేవిధంగా సైనిక విన్యాసాలు, యుద్ధవిమానాలు గాలిలో ఎగురుతూతైవాన్ పౌరులను భయకంపితులను చేసే ప్రయత్నం చేసాయి. ఈద్వీపదేశాన్ని పాత చరిత్రను ప్రస్తావించి తమ దేశంలో అంతర్భాగంగా మలుచుకుంటే అంతర్జాతీయ రవాణా వ్యవస్థపై పట్టుసాధించవచ్చన్న కుయ్యేత్తులు చైనా వేస్తోంది. ఈ ధోరణి ముందుగానే పసిగట్టిన తైవాన్ దౌత్యపరంగా 13కుపైగా దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. మరోపక్క తైవాన్‌ప్రభుత్వాన్ని గుర్తించకుండా ప్రపంచదేశాలపై చైనా ఒత్తిడిని కూడా పెంచుతోంది. అందువల్లనే ఇప్పుడు కేవలం 13 దేశాలు మాత్రమే తైవాన్‌కు మద్దతిచ్చే దేశాల్లో ఉన్నాయి. వీటిలోప్రధానిగా ఐరోపా కూటమి దేశాలున్నాయి. వీటితోపాటే అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలమద్దతు పుష్కలంగా లభిస్తోంది. పైగా తైవాన్‌పై సైనిక చర్యను ప్రతిఘటిస్తామని, అవసరమైతే తైవాన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా ప్రకటించేసింది కూడా. ఈ పరిణామాల నేపథ్యంలోనే తైవాన్‌కు ఉన్న చైనా ముప్పు కొంతవరకూ బ్రేక్‌పడిందనే చెప్పాలి. అంతర్జాతీయంగా కూడా తమకు నిరసన తప్పదని భావించిన చైనా కేవలం సైనిక విన్యాసాలతోనే సరిపెట్టింది. తన విన్యాసాలను వేర్పాటువాద చర్యలకు బలమైన శిక్ష అని ప్రకటించిచైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సమర్థించుకుంది. ఎంతలేదని భావించినా చైనా నుంచి ఎప్పటికైనా తనకు ముప్పు తప్పదని భావిస్తున్న తైవాన్‌కు ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర దేశాలతో సయోధ్యకు వెళ్లడం మంచిది. చైనాను వ్యతిరేకించే దేశాల మద్దతు పొందడం కూడా అనివార్యమైన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడ్డాయి. ఐక్యరాజ్యసమితి సంపూర్ణ మద్దతును పొందగలిగితే సైనిక చర్య వంటి వాటినుంచి తప్పించుకోవచ్చన్న భావన ఆదేశ పౌరుల్లో వ్యక్తం అవుతోంది. ఇప్పటికిప్పుడు ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు ఇజ్రాయిల్ గాజాస్ట్రిప్, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను చూస్తున్న ప్రజలు యుద్ధాలను కోరుకోవడంలేదు. శాంతియుత సామరస్యవాతావరణంలో తమకు స్వయంప్రతిపత్తి ఉన్న సర్వసత్తాక సార్వభౌమత్వం ఉన్న దేశంగా భాసిల్లాలనే తైవాన్ పౌరులు కోరుకుంటున్నారు. శాంతియుత జీవనం, వాణిజ్యఆర్థికాభివృద్ధి పెరగాలంటే యుద్ధభయాలను తైవాన్‌ప్రజలు విడనాడాలి. ఆ దిశగా ఆ దేశ పాలకులుసైతం నిర్విరామంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అదేలేని పక్షంలో పక్కలో బల్లెంలా చైనానుంచి నిరంతర ఆక్రమణ ముప్పును ఎదుర్కొనక తప్పదని ప్రస్తుత చైనా విన్యాసాలు చెప్పకనే చెపుతున్నాయి. అందుకు ధీటుగా అంతర్జాతీయ గుర్తింపును సాధించడమే తైవాన్ ముందున్న కింకర్తవ్యం అని నిస్సందేహంగా చెప్పాలి.



ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.

మహాత్మాగాంధీ



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్ స్మిత్

## ప్రజావాక్కు



### చేనేత పార్కుల ఏర్పాటు

**కేంద్రం** ప్రకటించిన ఏడు చేనేత పార్కులలో ఒక టెక్స్టైల్ కార్ఖానగాఇండియా అవతరించబోతోంది. అంత మాత్రమే కాకుండా కేంద్రం ప్రకటించిన ఏడు పార్కులు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ అన్ని నదితీర రాష్ట్రాలు కావడం ముఖ్యం. తెలంగాణ మహారాష్ట్రాలలో శ్రేష్టమైన పత్తి పండడం గమనించవచ్చు. ముఖ్యంగా కర్ణాటకలో పెట్టబోయే పార్క్‌కి హైదర్ అలీ పేరుసముచితంగా ఉంటుంది. ఎందుకంటే సేనాధిపతిగా పనిచేసి సర్వస్వతంత్రాన్ని ప్రకటించుకున్నాడు. అంతమాత్రమేకాదు తనరాజ్యాన్ని మద్రాస్ నుండి శాంతోమువరకు విస్తరించినవాడు. దేశ పారిశ్రామిక ప్రగతిలో14శాతం వాటాను, జిడిపిలో నాలుగుశాతం వాటాను ఆక్రమిస్తున్న ఈరంగానికి మరిన్ని ఇంసెంటివేస్ ఇవ్వాలి.

-భారత అవినాష్, జనగామ

### కొరవడిన నిఘా

**భద్రత** విషయంలో ఒక్క సిసికెమెరా వందమంది పోలీసులతో సమానమని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటినిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో, జనావాసాలు ఎక్కువగా ఉన్నప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

- కె.శ్రావణ్, హైదరాబాద్

### సామాన్యుడి కష్టాలు

**సార్వత్రిక** ఎన్నికలు అనంతరం రౌడీషీటర్ల కారణంగా పోలీసు వారినిబంధన ప్రకారంపెట్రోల్‌బంక్‌లో ఖాళీసీసాలోపెట్రోల్ నింపడాన్ని నిషేధించారు. ఈ ప్రక్రియ వలన శాంతి భద్రత చర్యలు సక్రమంగా నడపవచ్చు. కానీ అత్యవసర పరిస్థితులలో వాహనం ఇంధనం లేక ఆగిపోయినప్పుడు ఇబ్బందులు సామాన్యుడికి మాత్రమే. పోలీసు వారు ముందస్తు చర్యలో భాగంగా రౌడీషీటర్లను బైండోవర్ కేసులతో ముందస్తు అరెస్టుతో నివారించవచ్చు.

-ఎస్‌కె. మీరా, రాజమండ్రి

### గృహ సందర్శన వృత్తిలో భాగం

**ఎపి** విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ ఇటీవల నిర్వహించిన డెస్క్ ఫ్రందిప్రిన్సిపల్ సెక్రటరీ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఏడాదిలో రెండుసార్లు విద్యార్థుల ఇళ్లను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యాల గురించి తల్లిదండ్రులతో చర్చించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఎందరో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇప్పటికే ఈకార్యక్రమాన్ని అమలుపరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారు ఎక్కువగా పేద, వెనుకబడిన వర్గాలవారు. సాధారణంగానే ఈ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటూ సమయపాలన పాటించరు. ప్రభుత్వ ఉపాధ్యాయులు నిత్యం అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం ద్వారా పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధ్యమైంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బెట్టింగ్‌లను నిషేధించాలి

**ఇటీవలి** సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ. 50 నుంచి రూ.100 కోట్ల వరకు, ఎంపి అభ్యర్థులైతే రూ.వందలకోట్లల్లో ఖర్చు చేసారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అనారోగ్యకర ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకి చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఉండగా తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడై కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతోపాటు పెద్దఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగులూ సాగుతున్నాయి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యావరణంపై అవగాహన కల్పించాలి

**నేడు** ప్రజలలో కొద్దో గొప్పో పర్యావరణ స్పృహ వచ్చింది. రాబోయే కాలంలో ఇంకాస్పృహ పెరిగే అవకాశముంది. సాధారణ ప్రజానీకంతోపాటు రాజకీయ పార్టీలలో కూడా పర్యావరణం పట్ల అవగాహన ఉండాలి. ఎన్నికల ప్రచారాలలో అటవీ విస్తీర్ణం, పచ్చదనం గురించి ఏ ఒక్కరూమాట్లాడడం లేదు. బడ్జెట్‌లో పర్యావరణ సంరక్షణ, మొక్కల పెంపకం, కాలుష్య నివారణలకు తగిన కేటాయింపులు ఉంటాయని ఏ ఒక్క రాజకీయ పార్టీ మేనిఫెస్టోలలో అంశంగా లేకపోవడం పెద్ద లోపం.

-జి.అశోక్, గోదూర్ జగిత్యాలజిల్లా


# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరేమిటి?

**కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు. కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు. కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది.**



మన్నారం నాగరాజు

బడుగుజనంపై బాధ్యత మరుస్తున్న ప్రభుత్వాలకు బలహీన వర్గాలు ప్రతిక్షణం గుణపాఠం చెబుతాయని చరిత్ర చెబుతున్న సత్యం. ఎందుకంటే ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాల ప్రజానీకం ఇంకా చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో బిసిలఆర్థిక, రాజకీయ సామాజిక అభ్యున్నతిలో ప్రభుత్వ విధానం సరిగా లేదని చెప్పాలి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక బిసి రిజర్వేషన్ల పట్ల తీవ్ర అభ్యంతరకర వైఖరిని అవలంబించింది. గత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చట్టాలను తమకి అనుకూలంగా మార్చుకుంటున్న దుస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి రిజర్వేషన్లను అమలు చేసే అంశం దొడ్డిదారిన ఆర్డినెన్స్ ద్వారా బిసిసామాజిక వర్గాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. గతంలో గత ముఖ్యమంత్రి కెసిఆరే స్వయంగా ఆ రాష్ట్రంలో బిసిల పెండింగ్ సమస్యలను పరిష్కారిస్తామని, రిజర్వేషన్లు 50శాతమే ఉండాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితి మాత్రం అందుకు పూర్తిభిన్నంగా ఉంది. బిసిలకు రిజర్వేషన్లు తక్కువ ఉండాలని చెప్పడానికి కోర్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాగీరు కాదని కెసిఆర్ బహిరంగంగానే ప్రకటించిన విషయం మరువరాదు. రాష్ట్రంలో బిసిలసంఖ్య దాదాపు 56శాతం ఉన్నట్లు కెసిఆర్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తేలింది. అందుకే తమిళనాడు తరహాలో మన రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లను 61 శాతానికి వీలవుతుందని గత ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించి, నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం. కాగా గత జులైలో అసెంబ్లీలో మున్సిపల్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లు ప్రవేశపెట్టారు. చట్టంలో బిసిలకు ఇంతవరకు కొనసాగిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు వల్ల తగ్గించాల్సి వస్తుందని రిజర్వేషన్లు పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ 34శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్లనూ తగ్గిస్తూ తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల బిసిలు తీవ్రంగా నష్టపోవలసి వచ్చింది. సాధారణంగా రాష్ట్రంలో సర్పంచుల్లో 1900, ఎంపిటిసిల్లో 972, జెడ్పిటిసిలో9, ఎంపిపిలో 8-8, జెడ్పీ ఛైర్మెన్లలో ఆరు స్థానాలను బిసిలు కోల్పోవలసి వచ్చిందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. అప్పుడు జరిగిన తప్పిదాన్ని పురపాలక ఎన్నికల్లో అయినా మారుస్తారని బిసి సమాజమంతా ఆశించింది. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లిన విధంగా పాతచట్టాన్నే ఆధారం చేసుకుని మున్సిపల్ ఎన్నికలకు వెళ్లడంతో బిసిలు ఈఎన్నికల్లో కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే సందర్భంగా సవరించిన బిసిగణన వివరాలు సమర్పించి తగు ఆధారాలతో కేసు వాదించకుండా కేసు ఉపసంహరించుకోవడం విడ్డూరం. ఆ విధంగా బిసిల అవకాశాలను దెబ్బకొట్టిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం వల్ల బిసిలు రాజకీయంగా నష్టానికి గురయ్యేపనిచేసింది. మున్సిపాలిటీ ఎన్నికలు ప్రకటనల నేపథ్యంలో హడావిడిగా రెండు రోజులు అసెంబ్లీ నిర్వహించి బిల్లు ఆమోదించుకోవడం వల్లసామాజికన్యాయానికి తూట్లు పొడిచినట్లు కాదా? అని అధికార పార్టీ తనకు తానే ప్రశ్నించుకోవాలి. అప్పుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రవర్తించడం లేదు. బిసిలను రాజకీయంగా దెబ్బకొట్టడం ద్వారా తన పార్టీ ప్రయోజనాలు నెరవేరుతాయని కెసిఆర్ భావించారు. బిసిలు ఎంత మందిఉన్నారు? అందులో ఏ కులం వారు ఎంత మంది ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? తదితర వివరాలు తెలుసుకునేందుకు రాష్ట్రం




లో మరోసారి ఇంటింటి గణన చేపడుతామని గతంలోనే చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్న పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు గతంలో బిసిల గణన చేపట్టాలని ఉత్తర్వులు విడుదల చేసింది. బిసి కమిషన్ ద్వారా మరోసారి కులాల వారీగా లెక్కింపు చేపట్టాలని ఆదేశించింది. కోర్టుచెప్పినా కూడా బిసి జనగణన పూర్తికాలేదు. రిజర్వేషన్లు తగ్గింపు ఆలోచనలో స్పష్టమైన వైఖరిలేదు. 2014 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమలు చేసిన80.66 శాతం రిజర్వేషన్లలో బిసిలకు 34 శాతం కేటాయించారు. పంచాయతీ ఎన్నిక కోసం2018 జూన్, జులై నెలల్లో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల్లో ఈ గణాంకాలనే పొందుపర్చారు. ఇప్పుడేమో పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించేందుకు ఆర్డినెన్స్ ద్వారా ప్రత్యేక క్లాజ్ను రూపొందించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెబుతున్న ప్రభుత్వానికి మైనార్టీకి 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం దాటుతుందని తెలియదా? బిసిలకు 10 శాతం రిజర్వేషన్లు తగిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడం సరైనదా? 2014 లో 3600 గ్రామాలను బిసిలకు కేటాయించారు. అందులో 90 శాతం స్థానాలను బిసిల్లో 112 కులాల్లో కేవలం 5,6 కులాలే కైవసంచేసుకున్నాయి. రాష్ట్రంలోని సుమారు12,751 నగ్రామ పంచాయతీలకు గానూ ఆనాడు సకల జనుల సర్వేలో ప్రభుత్వం గుర్తించిన బిసిలని ప్రామాణికంగా పరిగణించాలి. ఇక నేడు ఎంబిసిలు ఆత్మగౌరవం కోరుకోవడమనేది అతి ముఖ్యమైనది. ఎంబిసిలు అత్యంత వెనుకబడిన అల్ప సంఖ్యాక కులస్తులు దేశ జనాభాలో 20శాతంగా ఉన్నారు. మనిషిని కులంతో గుర్తించి కులంతో లెక్కించి కులంతోనే ఆదరించే సమాజంలో మనం ఉన్నాం. సంచార కులాల వారు తమ కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాలవారీగా చూస్తే వీరి జనసంఖ్య తక్కువైనా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో కులం పేరు చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితి ఉంది. కులాల వారీగా చూస్తే వీరి జన సంఖ్య తక్కువ అయినా నేటికీ ఎంబిసిలకి రాజకీయాల్లో 75 సంవత్సరాలు ప్రాతినిధ్యం లేదు. వీరు తమ ఉక్కుపాదాల కింద నలిగిపోతుండాలని పాలకవర్గాలు, కులపరంగా, అధికులమనుకునే వారు భావిస్తున్నారు. మొత్తం 105 కులాలుగా, ఎంబిసి సంచార కులాలు బిసి జాబితాలో 349గా ఉన్నారు. వీరు ఎలాంటి గుర్తింపునకు నోచుకోకుండా కటిక దరిద్రంతో బతుకుతున్నారు. వీరికున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, అంటరానితనాన్ని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉంది. స్థానికసంస్థల్లో బిసి రిజర్వేషన్లను ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి అన్ని కులాలకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపైనే ఉందనే విషయాన్ని మరువరాదు. పురపాలక సంఘాల్లో రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని సుప్రీంకోర్టు ధృవీకరించింది. రాజ్యాంగ అధికరణ 15(4) ప్రకారం బిసిలకు రాష్ట్రప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టానికి ఇదే అధికరణ వర్తిస్తుంది. బిసిల రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అత్యున్నత న్యాయస్థానం సూచించినప్పటికీ ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇప్పటికే ఉన్న 33 శాతం అమలుపరిచిన వర్గాల వారీగా ఎబిసిడిలుగా అమలు చేయాలని ప్రజాప్రతినిధులు, మేధావులు, బిసిలు, ఎంబిసిలు ప్రభుత్వంపై పెద్దఎత్తున ఒత్తిడితేవాలి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బిసిలకు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చింది. చేతివృత్తుల సంక్షేమంకోసం పాటుపడుతామని ఆధునిక పద్ధతిలో వృత్తులను మారుస్తామని ప్రగల్భాలు పలికింది. కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత యేడాది తిరగక ముందే తాను ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్లో వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌కి, వివిధ ఫెడరేషన్లను నిధులులేకుండా చేశారు. కొన్ని రోజులు బిసి కమిషన్ సమయం అయిపోయి దాదాపు మూడు నెలలు కావొస్తున్నా బిసి కమిషన్ ఏర్పాటు చేయలేదు. కర్ణాటకలో బిసి కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిసిలకోసం 25వేల కోట్లు నిధులు కేటాయించారు. కొత్తరాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి బిసి కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు. బిసిల అభ్యున్నతికి గత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో దీనిని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసినారు. కానీ రాష్ట్రంలో కులగణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుచూపుగా కులగణాంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ●

# దళితుల అభివృద్ధికి కేటాయింపులు సరే..ఖర్చు ఏదీ?

గుర్రం రామోహన్ రెడ్డి

దళితుల ఆర్థిక పురోభివృద్ధికి నిధులు కేటాయించడం తప్ప ఖర్చు మాత్రం చేయడం లేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న దళితుల ఆర్థిక ప్రగతికి బాటలు వేయడానికి దళితుల సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఖర్చు చేయడంలో చిత్తశుద్ధి పూర్తిగాలోపించింది. రాష్ట్ర బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుచేసే వ్యవస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటుఅయింది. ఎస్సీల ప్రత్యేక అభివృద్ధి నిధికి కేటాయించిన నిధులు 54 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దళితుల ప్రగతి కోసం ఒక సంవత్సరం ఖర్చు చేయని నిధులు మరుసటి సంవత్సరం ఖర్చు చేయాలన్న యోచన పాలకుల్లో సన్నగిల్లింది. ఒక వైపు నిధులు కేటాయించి ఖర్చుచేయకపోవడం, మరోవంక కేటాయించిన నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారి మళ్లించడం పరిపాటి అయింది. గడిచిన దాదాపు 10 యేళ్ల కాలంలో నిధుల ఖర్చును పరిశీలిస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. ఎస్సీ కులాల అభివృద్ధి శాఖతోపాటు మరో 42 ప్రభుత్వ శాఖలకు కేటాయింపులు జరుగుతాయి. 2014-15నుంచి2022-23 ఆర్థిక సంవత్సరాలను పరిశీలిస్తే ఎన్ని నిధులు కేటాయించారు. ఎంత ఖర్చు చేశారో విశిదమవుతుంది. ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి కింద ఒకలక్షా 41వేల 160.37వేల కోట్లు కేటాయించగా 78.008.27 కోట్లు అంటే 55శాతం మాత్రమే ఖర్చుచేశారు. ఖర్చు చేయకుండా రూ.63,152.10కోట్లు. గతప్రభుత్వంలో 7,579.15 కేటాయించగా, విడుదల చేసింది మాత్రం 3,235.16 కోట్లు కాగా ఖర్చుచేసింది. 2,936.19 కోట్లు. 2015-16 సంవత్సరంగాను, 8,089.24కోట్లు కేటాయించగా, విడుదల చేసింది 4,380.80 ఖర్చుచేసింది.4,682.48 ఖర్చు చేయనిమొత్తం 3,408.76 కోట్లు.2016-17 సంవత్సరంలో 10,483.96 కోట్లుగా విడుదల చేసింది. 5,257.61 కోట్లు కాగా ఖర్చు చేయని మొత్తం 5,226.35 కోట్లు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. 2017-18 సంవత్సరంలో 14,375.13 కోట్లు కాగా విడుదలచేసింది 9,990.22 కోట్లు ఖర్చు చేయని మొత్తం 4,384.91 కోట్లు. అంటే దళితుల పట్ల ఎంత నిబద్ధత ఉందో స్పష్టం అవుతుంది. 2018-19 సంవత్సరంగాను 16,452.79 కోట్లు కాగా విడుదల చేసింది 11,077.26 కోట్లు. ఖర్చుచేసింది 10,989.18కోట్లు ఖర్చుచేయని మొత్తం 5,463 కోట్లు. 2019-20 సంవత్సరంలో 12,400.22 కోట్లు కాగా విడుదల చేసింది 13,778.88, ఖర్చు చేసింది 10,744.79 కాగా ఖర్చు చేయని మొత్తం 1655.43 కోట్లు. అంటే దళితుల అభివృద్ధి పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుం ది. 2020-21 సంవత్సరంలో 16,534.97 కాగా, విడుదల చేసింది 10,223.99, ఖర్చు చేసింది 11,474.80 కోట్లు ఖర్చు చేయని మొత్తం 5,060.17కోట్లు. 2021-22 సంవ త్సరంలో 21,306.85 కోట్లు కాగా, విడుదల చేసింది. 19,180.60 కోట్లు, ఖర్చుచేయని మొత్తం 5,629.17కోట్లు, 2022-23 సంవత్సరంలో 33,937.76 కోట్లు కాగా విడుదలచేసింది. 26,817.75 కోట్లు ఖర్చు చేసింది. ఖర్చు చేసింది 6,225.25 కోట్లు ఖర్చు చేయని మొత్తం 27,712.01కోట్లు. కేటాయింపులు, విడుదల చేయడం తప్ప ఖర్చు చేసే విషయంలో గత ప్రభుత్వం దళితుల వర్గాల పట్ల ఎంత నిబద్ధత ఉందో తేటతెల్లం అవుతుంది. తెలంగాణ ఎస్సీ, అభివృద్ధి శాఖకు 2014-2023 వరకు 37,781.16 బడ్జెట్‌లో నిధులు కేటాయించగా ఖర్చుచేసింది మాత్రం 16,458.41కోట్లు మాత్రమే అంటే 21,322.75 కోట్లు ఖర్చు చేయని దుస్థితిదాపురించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితులు తీవ్ర అలక్ష్యానికి గురయ్యారని పుంకానుపుంఖాలుగా ప్రకటనలు కురిపించిన గతప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులు, ఎస్సీ, అభివృద్ధి శాఖ నిధులను పూర్తిస్థాయిలో ఎందుకు ఖర్చు చేయలేదని ఆవర్గాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి. ●

# మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్ల భాషతో అగచాట్లు

ననుబోలు రాజశేఖర్

మానవుడు అనాగరిక దశ నుంచి నాగరికుడిగా రూపాంతరం చెందడంలో మానవుడు సృష్టించుకున్న భాష కీలక పాత్ర పోషించిందని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. మానవులు తమ ఆలోచనలను, భావావేశాలను సంజ్ఞలు ద్వారా వ్యక్తీకరించే దశ నుంచి ఒక భాష ద్వారా వ్యక్తపరుచుకునే పరిపక్వతను సాధించిన తర్వాత, మానవుల మధ్య సంబంధాలు మెరుగుపడి వారి అభివృద్ధి మొదలైంది. భాష మానవ జాతికి గొప్పఆవిష్కరణ. ప్రపంచంలోని ప్రతి మనిషి తన ఆలోచనలను ఇతరులకు తెలియచేయడానికి, ఇతరుల ఆలోచనలను తెలుసుకోవడానికి ఉపయోగించే మాధ్యమమే భాష. భాషకు లిపి, భాషాసూత్రాలు, వ్యాకరణం, సాహిత్యం ముఖ్యమైన అంశాలు. ప్రపంచంలోని మానవ భాషల సంఖ్య సుమారు ఏడువేల వరకు ఉండవచ్చని అంచనా. మన భారతదేశంలో 3,372 భాషలు మాట్లాడేవారున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఇన్ని భాషలు మాట్లాడే దేశం కానరాదంటే అతిశయోక్తి కాదు. మనిషి మనసులోని భావాలను ఎదుటివారికి అర్థం అయ్యేటట్లుగా మాటల రూపంలో చెప్పడానికి అలాగే ఎదుటివారి భావాలను మాటల రూపంలో విని అర్థం చేసుకోవడానికి భాష ఉపయోగపడుతుంది. ఒక విషయం మాట్లాడటానికి, చదవడానికి రాయడానికి, వినడానికి భాష అనేది చాలా ప్రధానం. భాష తెలిసి ఉండడం వలన ఒక విషయం గురించి కూలంకషంగా అధ్యయనం చేయవచ్చును. సైగల ద్వారా మనిషి మనసులోని భావాలను వ్యక్తం చేయడం కూడా ఒక భాషే. యావత్తు ప్రపంచ మానవాళిని అనుసంధానం చేయగల దివ్యమైన సృష్టి ఈ భాష. పుట్టిన బిడ్డ అమ్మఒడిలో ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పే భాషను నేర్చుకుంటుంది. ఉగ్గుపాలతో పాటు అమ్మ నేర్పిన భాషనే మాతృభాష అంటారు. అలాగే బిడ్డ ఎదిగే కొద్దీ తన చుట్టూ ఉన్న ప్రపంచంతో తన ఆలోచనలను అనుసంధానం చేసుకొని అభివృద్ధిని సాధించడానికి అవసరమైన ప్రామాణిక భాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఉంటుంది. ఒక వ్యక్తి ఏ భాషనైనా నేర్చుకోవడానికి పునాది మాతృభాషే. అలాంటి మాతృభాషను నేర్చుకునే దశలో పొరపాట్లు జరిగితే ఆ వ్యక్తి మరే ఇతర భాషలోనూ పరిపూర్ణత సాధించలేడని చెప్పడంలో అవాస్తవం లేదు. ఒక భాషను నేర్చుకుని దానిపై పట్టు సాధించడం అంటే ఆ భాషను అర్థం చేసుకోగలగడం. వ్యాకరణ, ఉచ్చరణ దోష రహితంగా మాట్లాడగలగడం, చదవగలగడం, రాయగలగడం. ఈ నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా నేర్చుకోగలిగితే ఏ భాషలోనైనా పట్టుసాధించవచ్చు. అయితే నేటి యువతకు ఈ నాలుగు నైపుణ్యాలపై తగినంత తర్ఫీదు అవగాహన లేకపోవడం వల్ల వారు భాషపై పట్టునుకోల్పోతున్నారు. ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో అర్హతలు ఉన్నవారెవరైనా ప్రపంచంలో ఎక్కడికెళ్లైనా ఉద్యోగాన్ని సంపాదించి హాయిగా జీవించవచ్చు. అయితే నేటి ప్రపంచంతో పోటీ పడాలంటే ప్రపంచంలో సుమారు 60కిపైగా దేశాల్లో 135 కోట్లకుపైగా ప్రజలు మాట్లాడుతున్న 'యూనివర్సల్ లాంగ్వేజ్' ఆంగ్ల భాషను ముందుగానే నేర్చుకోవలసిన అవశ్యకత ఉంది. ఈ కారణం చేతే విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో చదువుతూ, మాతృభాషను మొక్కుబడిగా చదువుతున్నారు. కానీ ప్రాథమిక విద్య నుండి డిగ్రీ విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నా, విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించకపోగా మాతృభాషపై కూడా పట్టును కోల్పోతున్నారు. ప్రాథమిక విద్య నుంచి నేర్చుకుంటున్నా కూడా ఆంగ్ల భాషపై పట్టు సాధించలేకపోవడానికి, మాతృభాషపై పట్టుకోల్పోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ఈ భాషలకు సంబంధించిన కోర్సులను నేర్చుకునే సమయంలో వాటిని పరీక్షల్లో ఉత్తీర్ణత కోసం చదివే కోర్సులుగానే భావించడమనేది ఒక కారణం. అలాగే ప్రతి విద్యార్థికి తన మాతృభాషలోఏకాగ్రతగా వినగలిగే, వ్యాకరణ, ఉచ్చరణ దోషరహితంగా మాట్లాడగలిగే, చదవగలిగే, రాయగలిగే నైపుణ్యాలను నేర్పి మాతృభాషలో పటిష్టమైన పునాది ఉన్న ఏ విద్యార్థి అయినా ఇతర భాషలను స్పష్టంగా నేర్చుకోగలుగుతాడనేది అక్షర సత్యం. అలాగే మనిషి అభివృద్ధికి భాషకూ మధ్య ఉన్న సహసంబంధాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలాగా వివరించలేకపోవడం వేరొక కారణం. అంతేకాదు నేటి యువతను పరిశీలించినప్పుడు వారు మాతృభాషపైన తెలుగులో మాట్లాడిన దానిని తెలుగు అక్షరాల రూపంలో రాయలేకపోతున్నారు. అలాగే ఆంగ్ల భాషలో వ్యాకరణ దోషాలు లేకుండా ధారాళంగా మాట్లాడలేకపోతున్నారు. నేటి యువత వాట్సాప్ మెసెజ్ కల్చర్‌ని చూస్తుంటే వారుతెలుగులో అనుకున్న భావాన్ని ఇంగ్లీష్ అక్షరాల రూపంలో రాయడానికి అలవాటుపడుతున్నారు. అంటే తెలుగు, ఇంగ్లీష్ రెండూ మిక్స్ చేసిన ఒక లాంగ్వేజ్‌ని వారు ఉపయోగిస్తున్నారు. ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్‌ని మనం సరదాగా తెంగ్లీష్ అని అనవచ్చు. అందుకే నేటి యువత ఆంగ్ల భాషతోపాటుగా మాతృభాషపై కూడా పట్టుకోల్పోతున్నారు. యువత ఈ మిక్స్‌డ్ లాంగ్వేజ్ నుంచి వెంటనే బయటపడాలి. లేకపోతే వారికి మాతృభాషలో పొరపాట్లు, ఆంగ్లభాషతో అగచాట్లు తప్పవు. మనిషిలోని వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేది భాషే. భాషపై పట్టు సాధించని వ్యక్తి తనలోని సృజనాత్మక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసుకోలేడు. అందుకే ప్రాథమిక విద్య నుండే తప్పనిసరిగా అమ్మనేర్పిన కమ్మని మాతృభాషలో విద్యార్థులకు గట్టి పునాది వేయాలి. ఆ పునాదే ఇతర ప్రామాణిక భాషలను నేర్చుకోవడానికి ఆసక్తిని కలిగిస్తుంది. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా వినడం, మాట్లాడం, చదవడం, రాయడంపై చక్కటి తర్ఫీదిస్తూ భాషపై మంచి ఆసక్తిని కలిగించాలి. ఈ నాలుగు నైపుణ్యాలను అలవాటుగా మార్చుకున్న విద్యార్థి ఏ భాషలోనైనా పట్టు సాధించగలరు. మన మాతృభాష కాని ఆంగ్ల భాషను విద్యార్థులు సమర్థవంతంగా నేర్చుకోవాలంటే అందుకు అవసరమైన వాతావరణాన్ని విద్యాసంస్థలు సృష్టించగలగాలి. ప్రాథమిక విద్య నుండి మాతృభాషలో మాధ్యమంలో చదవాలా లేక ఆంగ్ల భాష మాధ్యమంలో చదవాలా అనే మీమాంస అవసరం లేదు. మన ప్రవృత్తికి మాతృభాష ఎంత అవసరమో మన వృత్తికి నేడు ఆంగ్ల భాష కూడా అంతే అవసరం. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న కరోనా కొత్త కేసులు

## ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక ఆదేశాలు!



**న్యూఢిల్లీ, మే 26:** సింగపూర్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కొత్త వైరస్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజులపాటు దేశంలోని వివిధరాష్ట్రాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కొవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయంకాదని ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులతోపాటు నిపుణలు పేర్కొంటున్నారు.ప్రస్తుతం జూన్ రెండో వారంలో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందించనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కొవిడ్ మారిన రూపంద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కెపి.1, కెపి.2, వేరింట్లకు సంబంధించి 325 వెలుగులోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కెపి.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బెంగాల్‌లో 23 కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్‌లో ఇద్దరికి సోకినట్లు గుర్తించారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గోవా, హర్యానా, ఉత్తరాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పున నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కెపి.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసులు నమోదైన రాష్ట్రాల్లో రాబోయే రెండు వారాలపాటు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తోపాటు శాంపిల్స్ సేకరించాలని చెప్పింది. అయితే, వేరియంట్లతో ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ.. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ పరిస్థితిని నిశితంగా గమనిస్తుందని సంబంధితశాఖ సీనియర్ అధికారులు తెలిపారు. మరోవైపు డాక్టర్ ఎన్‌కె అరోరా కొత్త కేసులతో భయ పడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొం టున్నారు. వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కేసులను పరిగణనలోకి తీసుకొని ర్యాండమ్ శాంపిల్ సర్వేకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులు నమోదైన ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

## ఆగిఉన్న బస్సును ఢీకొట్టిన డంపర్

### 12 మంది మృతి, మరికొందరికి గాయాలు



**లక్నో, మే 26:** రోడ్డుపక్కన నిలిచి ఉన్న బస్సునను ముందునుంచి వస్తున్న డంపర్ ఢీకొనడంతో డంపర్‌పై బస్సు ఎగిరిపడింది. ఈప్రమాదంలో 12 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్‌పూర్ ఖుతార్‌పట్టణంలోని తికునియానుంచి గోలావైపు రెండు కిలోమీటర్లదూరంలో ఒక ధాబా ఉంది. లఖింపూర్‌ఖేరీనుంచి ఒకప్రైవేటు బస్సు శనివారం రాత్రి 11 గంటలప్రాంతంలో ఈ ధాబా వద్ద ఆగింది. కొంతమంది బస్సుదిగి భోజనానికి వెళ్లగా చాలామందిప్రయాణీకులు బస్సులోనే కూర్చున్నారు. అదేసమయంలో ఖుతార్‌నుంచి వస్తున్న బ్యాలస్ట్‌లోడ్ అయిన డంపర్ బస్సును ఢీకొట్టింది. తర్వాత డంపర్ బస్సుపై పడింది.ప్రమాద సమాచారాన్ని స్థానికులు పోలీసులకు చేరవేసారు. ఈ ఘటనలో 12 మంది మృతిచెందగా 30 మందికిపైగా ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో సుమారు 75 మందిప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను వైద్యకళాశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాధితులంతా సిధౌలిలోని కమ్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బడాజాతా గ్రామానికి చెందిన వారని, పూర్ణగిరి మాతను దర్శించుకునేందుకు వెళుతుండగా ప్రమాదంజరిగిందనిచెప్పారు. మృతుల్లో మహిళలు పిల్లల సంఖ్య ఎక్కువ ఉంది. క్షతగాత్రుల ఆర్తనాదాలతో అక్కడ భయానక వాతావరణం అలుముకుంది. క్రేన్‌సాయంతో డంపర్‌ని తీయడానికి గంటసమయం పట్టింది. ఘటనపై యోగి ఆదిత్యనాథ్ సర్కార్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చింది.

## ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

### ఏడుగురు నవజాత శిశువుల దుర్మరణం

#### ఆసుపత్రి యాజమాని అరెస్టు




**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. తూర్పుఢిల్లీ ప్రాంతం వివేక్ విహార్‌లో ఉన్న శిశు సంరక్షణ ఆసుపత్రిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఏడుగురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోంది. వీరిలో కొంతమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వివరాలప్రకారంశనివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. సమాచారం అందినవెంటనే అక్కడికిచేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. మంటలవ్యాప్తికిగల కారణాలపై ఆరాతీస్తున్నారు. కేసునమోదుచేసి పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో ఢిల్లీలోని షహదారాప్రాంతంలో కూడా ఓ నివాసభవనంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 13 మందిని రక్షించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో గేమింగ్ జోన్‌లో చెలరేగిన మంటల్లో 27 మంది అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే. ఈఘటన నుంచి తేరుకోకముందే ఢిల్లీలో నవజాత శిశవల మరణం ఆందోళనకరంగా ఉంది. కాగా ఈ ఆసుపత్రి యజమానిని ఢిల్లీపోలీసులు అరెస్టుచేసారు. ఆయన్ను అదుపులోకి తీసుకుని ప్రస్తుతం పూర్తి వివరాలు, అనుమతులు, రిజిస్ట్రేషన్, ఇతర లైసెన్సులు అన్నింటినీ వాకబుచేస్తున్నారు. ఢిల్లీలోని ఆసుపత్రిలోజరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈ కష్టసమయంలో నా ఆలోచనలన్నీ మృతుల కుటుంబాలగురించే. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## శిథిలాల కింద 670 మందికిపైమాటే..

### పపువాగునియాలో విరిగిపడిన కొండచరియలు



**పోర్టుమోర్స్‌బై(పపువాన్యూగునియా), మే 26:** పసిఫిక్ దేశం అయిన పపువాన్యూగునియాలోని ఎన్గా ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున కొండ చరియలు విరిగిపడి భీభత్సం సృష్టించింది. ఈ ప్రకృతి విపత్తుకారణంగా తొలుత 100 మందికిపైగా మృతిచెందారని భావించారు. అయితే ఈసంఖ్య భారీగానే ఉందని ఐక్యరాజ్యసమితి తాజాగా అంచనావేసింది. దాదాపు 670 మందికిపైగా ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అంతర్జాతీయ వలసల సంస్థ తెలిపింది. సుమారు నాలుగు ఫుట్‌బాల్‌మైదానాలమేర విస్తీర్ణంలో శిథిలాలు పరుచుకున్నాయని అంచనా వేసారు. ప్రమాద సమయంలో తొలుత 60 ఇళ్లు కొండచరియల కింద నేలమట్టమయినట్లు భావించామని, అయితే స్థానికఅ ధికారుల లెక్కల్లోమొత్తం 150 ఇళ్లు శిథిలాలకింద కూరుకుపోయినట్లు తెలిసిందని ఆ విభాగం వెల్లడించింది. సుమారు 670 మందికిపైగా సమాధి అయినట్లు అంచనా వేస్తున్నారు. ఆరునుంచి ఎనిమిది మీటర్ల లోతులో చిక్కుకుపోయిన వారుప్రాణాలతో బయటపడే అవకాశం దాదాపు లేనట్లే అని వలసల సంస్థ అధికారులు తెలిపారు. ఆదివారం నాటికి కేవలం ఐదు మృతదేహాలు మాత్రమే వెలికితీసారు. మరోవైపుప్రాణాలతో బయటపడిన వారిని అధికారులు సురక్షితప్రదేశాలకు తరలిస్తున్నారు. పపువాన్యూగునియా రాజధాని మోర్ట్‌మోర్స్‌బైకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎన్గాప్రావిన్స్‌లో ఈ విపత్తు సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుఝామున 3 గంటలకు ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈదుర్ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. ఒకవైపు మరిన్ని కొండ చరియలు విరిగిపడే ముప్పుపొంచి ఉండటం మరోవైపుప్రావిన్స్‌రాజధాని వాబాగ్ నుంచి సంఘటనాస్థలానికి చేరుకునే మార్గంలో తెగల ఘర్షణల కారణంగా బాధితులకు సహాయక సామగ్రిచేరవేయడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. సహాయక కాన్వాయ్‌లకు సైనికులు భద్రత కల్పిస్తున్నారు.

## దూకుడు తగ్గించిన తైవాన్ కొత్త అధ్యక్షుడు



**తైపీ, మే 26:** తైవాన్ కొత్త అధ్యక్షుడు లాయ్ చింగ్‌తే బాధ్యతలు స్వీకరిస్తూ చేసిన ప్రసంగంలో చైనాపై విరుచుకుపడ్డారు. బీజింగ్‌కు ఈ విషయం ఆగ్రహం రప్పించిన సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిగా ఆ ద్వీపదేశం చుట్టూ డ్రాగన్ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. దీంతో లాయ్‌చింగ్ దూకుడు కాస్త తగ్గించారు. చైనాతో కలిసి సమన్వయం చేసుకుంటూ పని చేసేందుకు సిద్ధమేనన్నారు. ఆదివారం ఒక సమావేశంలో పాల్గొన్న కొత్త అధ్యక్షుడు ఈ వాఖ్యలు చేసారు. ప్రాంతీయ స్థిరత్వం చాలా కీలకమని తైవాన్‌జ లసంధిలో అలజడులను అంతర్జాతీయ సమాజం అంగీకరించదు. ఈ నేపథ్యంలోచైనాతోకలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర అంగీకారంతో సంయుక్తంగా ఈ అంశాన్ని స్వీకరించాలని కోరుతున్నానని లాయ్‌చింగ్ బీజింగ్‌కు పిలుపునిచ్చారు. తైవాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లోచైనా వ్యతిరేకిగా పేరుపొందిన లాయ్‌చింగ్‌తే విజయం సాధించారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సందర్భంగా తమను బెదిరించడం ఆపాలంటూ బీజింగ్‌కు గట్టిగా చెప్పారు. దీనితో ఆగ్రహించిన చైనా తైవాన్‌చుట్టూ భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. ఈ క్రమంలోనే దూకుడు తగ్గించిన లాయ్‌చింగ్ ఈ వ్యాఖ్యలు చేసారు.

## మోడీ బసచేసిన హోటల్‌కు బిల్లు ఎగవేత

**బెంగళూరు, మే 26:** ప్రధాని నరేంద్రమోడీ బసచేసిన హోటల్ బిల్లు ఏడాదికాలంగా చెల్లించలేదని హోటల్ యాజమాన్యం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఈ క్రమంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ కర్ణాటక అటవీశాఖకు లెటర్‌రాసింది. అయితే అసలు విషయం ఏంటంటే 2023 ఏప్రిల్‌లోనేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ పర్యావరణ అటవీవాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నిర్వహించిన 50 ఏళ్లప్రాజెక్టు టైగర్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ మైసూరు వచ్చారు. ఆ సమయంలోప్రధాని రాడిసన్‌బ్లూ ప్లాజా హోటల్‌లో బసచేసారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అటవీశాఖ అధికారులు చూసుకున్నారు. కానీ ఆ బిల్లు మొత్తం వడ్డీతోకలిపి ప్రస్తుతం 80 లక్షలు అయిందని దానిని చెల్లించాలని హోటల్ యాజమాన్యం లేఖలో కోరింది. .జూన్ ఒకటవ తేదీలోగా బకాయి ఉనన బిల్లుచెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోటల్ యాజమాన్యం హెచ్చరించింది. ఈ అంశంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ స్పందించారు. ఈ బిల్లును వెంటనే చెల్లిస్తామని హోటల్ యాజమాన్యానికి చెప్పారు. ఈకార్యక్రమాన్ని నేషనల్ టైగర్ కన్సర్వేషన్ ఏజెన్సీ, కేంద్ర పర్యావరణ అటవీమంత్రిత్వశాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. అందుకోసం మొత్తం ఖర్చు 6.33కోట్లు కాగా కేంద్రం రూ.3 కోట్లు విడుదలచేసింది. మిగిలినమ ఒత్తం 3.33 కోట్లు ఇంకా విడుదలకాలేదు. దీనిపై కర్ణాటక ప్రభుత్వం ఎన్టీసిఎతో చర్చలుజరుపుతోంది. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వం ముందుగా బిల్లులు చెల్లింపుచేస్తే రీయింబర్స్‌చేస్తామంటూ ఎన్టీసీయే సమాధానమిచ్చింది.






## ఇజ్రాయెల్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇస్తాం: హెజ్బొల్లా హెచ్చరిక

**గాజా,మే 26:** గాజాలో హమాస్‌పై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి దాదాపు ఎనిమిదినెలలు కావస్తోంది. ఇప్పటికీ ముగింపుదిశగా ఎలాంటి సంకేతాలు కనిపించడంలేదు. ఈ తరుణంలో ఇరాన్‌మద్దతున్న హెజ్‌బొల్లాగ్రూప్ ఇజ్రాయిల్‌కు హెచ్చరికలు జారీచేసింది. హమాస్‌కు మద్దతుగా దాడులకు దిగుతున్న ఈసంస్థ త్వరలో తమ నుంచి ఇజ్రాయిల్ సర్‌ప్రైజ్ అందుకోబోతోందని ఒక సందేశం విడుదలచేసింది. హెజ్‌బొల్లా సెక్రటరీ జనరల్ హసన్ నస్రల్లాహ్ ఇటీవల విడుదలచేసిన విడియో సందేశంలో ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. బహుశా ఈ మిలిటెంట్‌గ్రూప్ మెరుపుదాడులకు దిగొచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటివరకూ జరిగిన పోరులో తాము ఏమీ సాధించలేకపోయామని స్వయంగా ఇజ్రాయిల్ అంగీకరించిందని నస్రల్లాహ్ తన సందేశంలో చెప్పుకొచ్చారు. పైగా ఇటీవల ఐరోపా దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం వారికి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. హమాస్ పోరాటం వల్లే ఇది సాధ్యమైందన్నారు.

గాజా రఫాలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు నిబంధనలను పాటించ డంలేదని నస్రల్లాహ్ ఆరోపించారు. అంతర్జా తీయ కోర్టు ఆదేశించినప్పటికీ రఫాలో దాడులకు పాల్పడుతోందన్నారు.

## నగల దుకాణంలో కట్టల కొద్దీ కోట్లు

**నాసిక్, మే 26:** మహారాష్ట్రంలోని నాసిక్‌లో ఓ నగల దుకాణంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టలకొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యుయెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ. 26 కోట్ల నగదు, రూ. 90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటి శాఖ అధికారులు తెలిపారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యుయెలర్స్ యజమాని కుటుంబసభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారి తీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్ని స్తున్నారు. మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్‌లో రూ. 170 కోట్ల విలువైన లెక్కల్లో రాని ఆస్తులను సీజ్ చేసింది. తర్వాత తాజాగా నాసిక్‌లో ఈ దాడులు నిర్వ హించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయ టకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి.



# 'పోల్' పదనిసలు




ఆదివారం మీర్జాపూర్‌లో ప్రధాని మోడీ బహిరంగసభ సందర్భంగా అభిమానుల సంరంభం

## ఆరో విడతలో 61.20% పోలింగ్

### ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్

**న్యూఢిల్లీ, మే 26:** లోక్‌భ ఎన్నికలకు ఆరోవిడత జరిగిన ఎన్నికల్లో సుమారు 61.20శాతం పోలింగ్ నమోదయిందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆదివారం ఉదయం 11.45 గంటలకు ఎన్నికల సంఘం పోలింగ్ డేటా విడుదలచేసింది. అన్ని పోలింగ్‌కేంద్రాల సిబ్బంది తిరుగుముఖం పట్టారని, వారినుంచి తుది వివరాలు అందిన తర్వాత పోలింగ్‌శాతం మరోసారి అప్‌డేట్ చేస్తామని ఈసీ వివరించింది. తాజాగా వెల్లడించిన డేటాప్రకారం పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 79.47శాతం పోలింగ్‌నమోదయింది. ఆ తర్వాత ఒడిశాలో 69.56శాతం జార్ఖండ్‌లో 63.76శాతం, హర్యానాలో 60.40శాతం, ఢిల్లీలో 57.67 శాతం, బీహార్‌లో 55.24శాతం, జమ్ము కాశ్మీర్‌లో 54.30శాతం, ఉత్తరప్రదేశ్‌లో 54.03శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరో విడతలో ఆరురాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. మొత్తం 58 నియోజకవర్గాల్లో 889 మంది బరిలో నిలిచారు. జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుంది. దాంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియనుంది. జూన్4న ఫలితాల వెల్లడి అనంతరం లోక్‌సభ ఎన్నికలప్రక్రియ పూర్తవుతుంది.

## సమాజ్‌వాదీకి వేసి పవిత్రమైన ఓటును వృధా చేయొద్దు

### మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



**మీర్జాపూర్(యుపి),మే 26:** సమాజ్‌వాదీ పార్టీకి ఓటువేసి వృధా చేయవద్దని సుస్థి రమైన ప్రభుత్వం ఏర్పాటుచేసే పార్టీకే ఓటువేయాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. యుపిలోని మీర్జాపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇండియా కూటమి నేతలగురించి అందరికీ తెలుసునని వారు మతతత్వ కులతత్వ వాదులని ప్రధాని విమర్శలుచేసారు. ఎప్పుడు వారిప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కులం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. యాదవ కులంలో ఎందరో పేరున్న వ్యక్తులున్నప్పటికీ తమ కుటుంబసభ్యులకే అఖిలేష్ టికెట్లు ఇస్తుంటారని ఎద్దేవా చేసారు. సమాజ్‌వాదీ పార్టీనేతలు పట్టుబడిన టెర్రిస్టులను కూడా విడిచిపెట్టేస్తారు. విభేదించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్, పూర్వాంచల్‌ను మాఫియాకు స్వర్గధామం చేస్తుంటారు. సమాజ్‌వాది ప్రభుత్వంలో లైఫ్ కావచ్చు. ల్యాండ్‌కావచ్చు. ఎప్పుడు లాగేసుకుంటారో ఎవరికీ తెలియదు. మాఫియాను ఓటుబ్యాంకుగా వారు చూస్తుం టారని మోడీ ధ్వజమెత్తారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని కూడా ఇండికూటమి ఇపుడు తమ లక్ష్యంగా చేసుకుందని ఎస్సీ ఎస్టీ ఒబిసి నుంచి రిజర్వేషన్లను ఊడ పీకాలని చూస్తోందని, మంతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగం స్పష్టంగాచెపుతోం దన్నారు. పోలీస్ పిఎసిలో కూడా ముస్లింలకు 15శాతం రిజర్వేషన్ ఇస్తామని సమాజ్‌వాది పార్టీ ప్రకటించిందని వారి ఓటు బ్యాంకు కోసమే ఎస్సీ, ఎస్టీ ఒబిసి రిజర్వేషన్లను ఊడలాక్కోవాలని అనుకుంటున్నదని చెప్పారు. పేదలు దళితులు వెనుకబడిన తరగతులవారికోసం తాము అంకితభావంతో పనిచేస్తామనిమోడీ భరోసా ఇచ్చారు.

**కప్పులుకడిగి, టీలు అమ్మి వచ్చా...ప్రధాని భావోద్వేగం:** మీర్జాపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ భావోద్వేగానికి లోనయ్యారు. తాను బాల్యంలో కప్పులు,ప్లేట్లు కడిగి, టీలు అందిస్తూ పెటరిగానని చెప్పారు. తనకు టీకి మధ్య చాలా లోతైన సంబంధం ఉందని ఆయన పేర్కొంటూ ఒకింత ఉద్వేగానికిలోనయ్యారు. విపక్షాలు తనపై గతంలోచేసిన విమర్శలను ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్న మోడీ తనబాల్యంగురించి చెప్పుకోడానికి తనకేమీ చిన్నతనం లేదని కష్టసుఖాలు మానవులకే ఎదురవుతాయని అన్నారు. దేశ ప్రజలందరి ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టం అని అన్నారు.

## ఇవిఎంను ధ్వంసం చేసిన బిజెపి అభ్యర్థి అరెస్టు



**భువనేశ్వర్, మే 26:** ఓటు వేసే సందర్భంగా బిజెపి అభ్యర్థి ఇవిఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బిజెపి ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌనిపట్నలో ఓటరు ఆయన ఉన్నారు. కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్‌దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఇవిఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిసెడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్, టేబుల్‌పై ఉన్న ఇవిఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్‌కు విఘాతం కలిగింది. మరోవైపు ఇవిఎం ధ్వంసం చేసిన బిజెపి ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్‌దేవ్‌పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు ఐపిసిలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.

## జమ్ముకాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీకి సత్వరమే ఎన్నికలు!



**శ్రీనగర్,మే 26:** సార్వత్రిక ఎన్నికల్లో జమ్ము కాశ్మీర్ నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు పరుగులు తీసారు. దీనితో రాష్ట్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్ అసెంబ్లీఎన్నికలకు మరికొద్దిరోజుల్లోనే నగరామోగుతుందని తెలుస్తోంది. తమ ఓటుహక్కు వినియోగించుకోవడంద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతంచేసేందుకు ప్రజలు భాగస్వామ్యమైనట్లు స్పష్టం అయిందని సిఇసి రాజీవ్‌కుమార్ అన్నారు. మరోవైపు 2024 సెప్టెంబరులోపు జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్రప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలతో సమాంతరంగా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టుకు సిఇసి స్పష్టంచేసారు. అందుకు గల కారణాలనుసైతం ఆయనఅత్యున్నత న్యాయస్థానానికి సోదాహరణంగా వివరించారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన అనంతరం జమ్ముకాశ్మీర్ ఎన్నికలు నిర్వహిస్తామని రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూన్4వ తేదీ తర్వాత ఎప్పుడైనా జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగే అవకాశాలు ఉన్నాయన్నది సుస్పష్టం. 2014 డిసెంబరులో మొత్తం 87 స్థానాలున్న జమ్ముకాశ్మీర్‌కు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిడిపి 28, బిజెపి 25, ఎన్సీ 15, కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలు గెలిచాయి. ఈ క్రమంలో బిజెపి, పిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. అయితే 2018లో ఈ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది.

27-5p6exHMNWJQE.qxd:27-5p6exHMNWJQE.qxd 1/1/02 6:02 AM Page 1





ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# మార్పునకు అడ్డువస్తే సహించేది లేదు

### అబద్ధాలు ప్రచారం చేస్తే బిఆర్ఎస్‌కు మనుగడ ఉండదు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్పునకు ప్రతిపక్షాలు అడ్డుపడితే సహించేది లేదని గత ప్రభుత్వంలా అవినీతికి పాల్పడుతూ పొరపాట్లు మేం చేయమని పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లా డుతూ లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్,బిజెపి లోపాయి కారిగా కలిసి పనిచేసినా సీట్ల సంఖ్య పెరగడంలేదని అక్కసుతో అబద్దాలను ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షావిమర్శలకు ప్రజల వద్దకు వెళ్ళుతున్న మా పాలన తీరు మాత్రమే సమాధానం అని శ్రీధర్‌బాబు అన్నారు. అబద్దాలు ప్రచారం చేస్తే ఇక బిఆర్ఎస్ కనుమరుగు అవుతుందని అన్నారు. మీలో కూడా మార్పు తెచ్చి ప్రజల్లో ఉండేలా చేస్తామని ఆయన అన్నారు.మా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోదని ప్రజాస్వామిక ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇస్తున్న పథకాలను కెసిఆర్,కెటిఆర్ హరీశ్‌రావు పక్కదోవపట్టిస్తు న్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎంజిఎం ఆసుపత్రిలో 121 సార్లు కరెంటు బ్రేక్‌డౌన్ జరిగిందని ఆయన తెలిపారు. ఎంజిఎంలో హాస్పిటల్‌లో ఎలుకలు పేషంట్ల చర్మాన్ని తిన్నాయని కూడా ఆయన గుర్తుచేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం సివిల్‌సప్లయ్‌శాఖపై అడ్డగోలు అప్పులు చేసిందని ఆరోపించారు.

# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ విభజన

### మాదిగ, మాల కార్పొరేషన్లుగా ఏర్పాటు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను (ఎస్సీ కార్పొరేషన్) విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని రెండుగా చేస్తోంది. మాల కార్పొరేషన్, మాదిగ కార్పొరేషన్ పేరుతో వేర్వేరుగా ఏర్పాటు చేస్తోంది ఈ మేరకు దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ కసరత్తు దాదాపు పూర్తి అయినట్లు సమాచారం. మాదిగ కార్పొరేషన్, మాల కార్పొరేషన్ల పరిధిలో ఏ ఏ షెడ్యూల్డ్ కులాలను చేర్చాలనే దానిపై ప్రస్తుతం అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదే సమయంలో కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన లక్ష్యాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల కోడ్ ముగిసిన తదుపరి ఈ కార్పొరేషన్లపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయనుంది. కాగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలన్నింటికీ సబ్సిడీ రుణాలు, వ్యవసాయాభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టేది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళిత బంధు పథకాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే అమలు చేసింది.

# రైతుల పేరిట రూ.10 కోట్ల కుంభకోణం

### నాగర్‌కర్నూల్ సహకార సంఘంలో బినామీ రుణాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మారాయి. వాటిని పర్యవేక్షించే బ్యాంకు, సహకార శాఖలోని కొందరు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహ రిస్తుండటంతో సహకార సంఘాల సిబ్బంది, కొందరు పాలకవర్గ సభ్యులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నాగర్‌కర్నూలు జిల్లా పూర్వ అమ్రాబాద్ మండలంలో రైతుల రుణాల పేరిట దాదాపు 10 కోట్ల రూపాయలను స్వాహ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బ్యాంకు అధికారులు లోతైన విచారణ జరపగా 1,827 ఖాతాలకు సంబంధించి సుమారు 10 కోట్ల రూపాయల మేర అక్రమంగా రుణాలు మంజూరు అయినట్లు గుర్తించారు. గతంలోని సహకార సంఘం ఛైర్మన్, బ్యాంకు మేనేజరు కుమ్మక్కై తమ పేరిట రుణాలు మంజూరు చేసి ఆ మొత్తాలను స్వాహ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అందు కోసం అప్పట్లో ప్రతీ గ్రామంలో వారు తమ ఏజెంట్లను నియ మించుకుని రుణాలు ఇప్పిస్తామని రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలతో సహ ఇతర పత్రాలను సేకరించాని చెబుతున్నారు. వాటితో భూమి లేని, మరణించిన రైతుల పేరిట రుణాలు మంజూరు చేసి అందిన కాడికి దండు కున్నారని అంటున్నారు. రుణాలపై విచారణకు వెళ్లిన అధికారులకు తాము అసలు ఎటువంటి రుణాలు తీసుకోలేదని మొం˘పెట్టుకున్నారు. తాము ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, పైగా తమ పేరు మీద రుణాలు ఉన్నాయని, వాటిని కట్టాలంటూ సహకార సంఘం సిబ్బంది వత్తిడి తెస్తున్నారని వాపో యారు. మాకు అసలు భూమి లేకుండా లక్ష రూ పాయల వరకూ రుణం తీసుకున్నట్లు చూపి స్తున్నారని, మా అనుమతి, సంతకాలు లేకుండా లోన్ ఎలా మంజూరు చేస్తారని నిల దీస్తున్నారు. ఈ విధంగా ఒక్కొక్కరిపై 50 వేలు, లక్ష రూపాయలు ఇలా ఇష్టానుసారంగా రుణాలు మంజూరు చేసి వాటిని స్వాహ్ చేశారని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# బోధనాసుపత్రుల్లో బదలీలు పారదర్శకంగా చేపట్టాలి

### డిఎంఇకి వైద్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వచ్చే నెలలో చేపట్టనున్న బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బోధనాసుపత్రుల వైద్యులు రాష్ట్ర వైద్య విద్య సంచాలకుడు డా.వాణికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమెకు సమర్పించిన వినతి పత్రంలో డా.వి.శేఖర్, జగతీదేవి జూన్‌లో సాధారణ బదిలీలు చేపడతామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభు త్వం ఉస్మానియా, గాంధీ, కాకతీయ, నిజా మాబాద్ వైద్య కళాశాలలు మినహా ఇతర వైద్య కళాశాలల వైద్యులు బదిలీలపై దురుద్దేశ పూర్వ కంగా జీవో నం.48ను జారీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఉస్మాని యా, గాంధీ వంటి పెద్దాసుపత్రులలో కొందరు వైద్యులు దాదాపు పది పదిహేనేళ్లుగా పని చేస్తూ ఇక్కడే పాతుకు పోయారని ఆరోపించారు. కుటుంబాలకు దూరంగా ఎన్నో ఏళ్లుగా కష్ట నష్టాలను భరిస్తూ జిల్లాల బోధనాసుపత్రులలో సేవలు అందిస్తున్నామని తెలిపారు.
ఇప్పటికైనా తమ సేవలు గుర్తించఇ ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు బదిలీ చేసే విధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయంపై వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు శాఖ ముఖ్య కార్యదర్శికి కూడా విన్నవిస్తామని ఈ సందర్భంగా వైద్యులు డా.చంద్రశేఖర్, డా.సాంబ.శివారెడ్డి, డా.మూసా ఖాన్, డా.బెంజమిన్, డా.సూర్యనారాయణ, డా.ఆజం, డా.అరుణ, డా.కవిత, డా.అమరావతి తెలిపారు.

# మతిస్థిమితం లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటనలు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కొల్లాపూర్ అచ్చంపేటని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని మతిస్థిమితం లేకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లల్ని కాల్చి చంపిన చరిత్రనీది అని ఆయన అన్నారు.
అనంతపురంలో ఎస్పిగా ఉన్నప్పుడు పరిటాలరవి హత్య జరిగింది అపుడు నీపై చర్యతీసుందా ప్రభుత్వం అనిఆయన ప్రశ్నిం చారు. శ్రీధర్‌రెడ్డి హత్యవెనుక ఎవరు ఉన్నారో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు. బుల్డోజర్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడు తోంది కొల్లాపూర్‌లో బుల్డోజర్ ప్రయోగించదని ఆయన హామి ఇచ్చారు.
కెటిఆర్,కెసిఆర్ ఆలోచనవిధానం ఆర్ఎస్ ప్రవీణ్ అనుసరి స్తున్నారు అని ఆయన అన్నారు. కెసిఆర్ చేతిలో ఆటబొమ్మ ఆర్ఎస్ ప్రవీణ్ అని ఆయన ఎద్దేవా చేశారు. జూన్ 4 తరువాత నాగర్‌కర్నూల్ లో సభ పెట్టి ఆర్ఎస్ ప్రవీణ్‌పై చెబుతామని అన్నారు. గువ్వల బాలరాజుకు నయింకు సంబంధాలు ఉన్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. నయిం డైరీ బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు,

# మోడీ, బిజెపి పతనం ప్రారంభమైంది!

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పతనం ప్రారంభమైందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు అన్నారు. మతమే రాజకీయ ఎజెండా మార్చుకొని హిందూ, ముస్లిమ్‌ల మధ్య రెచ్చగొట్టే రాజకీయ ప్రకటనలు చేస్తూ ఇంకా ఎంత కాలం రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేక పరిస్థితులు ప్రారంభమయ్యాయని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పన్నులు వసూలు చేసింది తప్ప ఏమీ చేయలేదని కూనంనేని విమర్శించారు. ఎన్నికలకి ముందు మోడీ ఇచ్చిన హామీల్లో ఒక్కటైన అమలు చేశారా? అని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, గిరిజన, మైనారిటీ యూనివర్సిటీలు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏమయ్యాయని నప్రశ్నించారు. నల్లకుబేరుల జాబితాని విడుదల చేసి స్విస్ బ్యాంకుల ఖాతాదారులను శిక్షించి నల్లధనాన్ని దేశానికి తెస్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయ్యాయని కూనంనేని సాంబశివరావు నిలదీశారు. ఎన్నికలకి ముందు ముస్లిమ్‌లపై ద్వేషాన్ని రెచ్చగొట్టి హిందువుల ఓట్లను కొల్లగొట్టడానికి మాయపకీరు లాగా నరేంద్ర మోడీ మారిపోయాడని... ఇది దేశానికి మంచిదికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బీజేపీ, ఎన్‌డీఏ కూటమి ఓటమికి వ్యతిరేకంగా పనిచేశాయని కూనంనేని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు.


పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

# పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు బోగీలు

### నిలిచిపోయిన పలురైళ్లు.. దావాం, ఉక్కపోతతో ప్రయాణికుల ఇబ్బందులు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మంచినీళ్లు, ఆహారపదార్థాలు అందజేత

**మిర్యాలగూడ, మే 26, ప్రభాతవార్త:** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో అ మార్గంలో వెళ్లే జన్మభూమి, శబరి ఎక్స్‌ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరు కొని యుద్ధప్రాతిపదికన రైల్వేమార్గాన్ని మర మ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. సికిందరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న విష్ణుపురం రైల్వేస్టేషన్‌కు కూతవేట దూరంలోనే ఇంజన్ నుండి 4,5 నెంబర్ బోగీలు లూప్‌లైన్ నుండి మెయిల్‌లైన్‌కు చేరే క్రాసింగ్ వద్ద రెండు బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. హఠాత్ సంఘ టనతో అప్రమత్తమైన లోకోపైలట్ రైలును నిలిపివేశారు.రైల్వే అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులకు సమా చారం అందించి సం ఘటన స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేర్వేరు స్టేషన్లలో నిలిపివేశారు.

**మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

దామరచర్ల మండలం విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమాదంతో మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో గంటల తరబడి నిలిచిపోయిన శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో, అహారం, తాగునీరు వసతులు లేక ఇబ్బందులు పడుతుండడంపై సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) తమ ఫౌండేషన్ సభ్యులతో స్టేషన్‌కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పద్దార్థాలు, 3వేల వాటర్‌బాటిళ్లు, బిస్కెట్ ప్యాకిట్స్ అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.రైల్వే మార్గాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ద రించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# రవ్వా శ్రీహరితో సంస్కృతం సుసంపన్నం

### పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి


రఘునాథశర్మ దంపతులకు రవ్వా శ్రీహరి జీవనసాఫల్య పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ నరసింహారెడ్డి, యాదగిరి, రామచంద్రమూర్తి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 26, ప్రభాతవార్త :** సంస్కృతం, విద్యాపరంగా అత్యున్నతస్థాయికి ఎదిగినా ఎల్లప్పుడూ చిరునవ్వు మొహం, అందరిపట్ల వినయ విధేయతలు కలిగి గొప్ప సంస్కారం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి ఆచార్య రవ్వా శ్రీహరి అని పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు. ఆయన తెలుగు లోని సాహిత్యాన్ని సంస్కృతంలోకి అనువదించడం విశేషమని, తెలుగులో చదువుతో ఎలాగో సంస్కృతంలో చదివినా అంతే సులువుగా అర్థమయ్యేరీతిలో అనువదించి అందించారని గుర్తు చేశారు. ఆచార్య రవ్వాశ్రీహరి సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్తు సంస్కృత భాష ప్రభావాన్ని, ప్రజాదరణను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. సంస్కృతాంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం ఉదయం మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి స్మారక; రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రొఫెసర్ కె.యాదగిరి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి గౌరవ అతిథులు డా. వెల్చాల కొండలరావు, కె.రామ చంద్రమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య ఎ.రాములు, డా. రంగాచార్య, డా. కె.శ్రీనివాస్ తదితరులతో కలిసి సంస్కృతభాష సాహిత్య పరిశోధనా రంగంలో విశేషకృషిచేసిన ప్రముఖ సంస్కృత పండితుడు ఆచార్య శలాక రఘునాథశర్మను; తెలుగుభాషా సాహిత్య పరిశోధనా రంగంలో విశేష కృషిచేసిన ప్రముఖ తెలుగుభాషా సాహిత్య పరిశోధకుడు డా. నలిమెల భాస్కర్‌ను ఘనంగా సత్కరించి ఘనంగా సత్కరించి మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వాశ్రీహరి జీవన సాఫల్య పురస్కారంతోపాటు 50వేల రూపాయల నగదు బహుమతిని; సంస్కృత అధ్యయనంలో ప్రతిభ కనబరచిన 10మంది విద్యార్థులకు ఆచార్య రవ్వాశ్రీహరి యువ సంస్కృత ప్రతిభా పుర స్కారా లతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి నూటపదహారు రూపాయల నగదు బహుమతిని అందజేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మిగతా అతిథులు ప్రసంగించారు.

# జూన్ 1 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం

### 17 కేంద్రాల్లో కొనసాగనున్న స్పాట్

### మూడు విడతల్లో కొనసాగనున్న వాల్యూయేషన్

### జూన్ 3 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం జూన్ 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. పరీక్షలు జూన్ 3 వరకు కొనసాగనున్నాయి. అయితే ఈ నెల 30తో మెయిన్ సబ్జెక్టులు పూర్తికానున్నాయి. ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షల మూల్యాంకనాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 3న రెండో విడత, జూన్ 5న మూడో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం కోసం జగిత్యాలలో కొత్తగా మూల్యాంకన కేంద్రాన్ని ప్రారంభించారు. మొత్తంగా 17 కేంద్రాల్లో మూల్యాంకనం కొనసాగనుంది. జూన్ 1న సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. జూన్ 3 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుండగా.. జూన్ 5 నుంచి కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ జవాబు పత్రాల స్పాట్ ప్రారంభం కానుంది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి


రావినారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గానసభ అధ్యక్షుడు కళావిఎస్ జనార్ధనమూర్తి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 26, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావినారాయణరెడ్డి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో గానసభ నిర్వహణలో ప్రముఖ కమ్యునిస్ట్ నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి సంస్మరణ సభ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముందుగా రావి నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం కళావిఎస్ జనార్ధనమూర్తి మాట్లా డారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి అగ్రభాగాన ఉండి నైజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థ అంతవెందించే వరకు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ స్టేట్‌లో గ్రామగ్రామాన రైతాంగ పోరాటాన్ని పెను తుపానులా హోరెత్తించిన విప్లవకారుడు రావి నారా యణరెడ్డి అని అన్నారు. హైదరాబాద్ సంస్థానంలో విధ్వంసకాండతో నరమేధం సృష్టించిన రజాకార్ల అకృ త్యాలను అరికట్టడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏరాపటు చేసి రావి నారాయణరెడ్డి చేసిన సాయుధ పోరాటం ఎంతో గొప్పదన్నారు. ప్రముఖ గాయనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఉన్నతాధికారి ఆమని మాట్లాడుతూ 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యునిస్ట్ అభ్యర్థిగా నల్లగొండ లోకసభ స్థానం నుంచి పోటీ చేసి నాటి ప్రధానమంత్రి నెహ్రుకంటె ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఘనత రావి నారాయణరెడ్డి సాధించారన్నారు. తన 500 ఎకరాల సొంత భూములను పేదలకు దానం చేసి అణగారినవర్గాలకు అండగా నిలిచిన ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత సత్యనారాయణ మూర్తి, హైకోర్టు న్యాయవాది, ప్రముఖ గాయనీ తోట శ్రీలక్ష్మి, గానసభ పాలకమండలి సంయుక్త కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్జాతీయ సెల్‌ఫోన్ దొంగల ముఠా

### 713 స్మార్ట్‌ఫోన్లు, ఆటో, రెండు కంప్యూటర్లు, లాప్‌టాప్ జప్తు

### పట్టుబడిన నేరగాళ్లలో సుడాన్ దేశస్తుడితోపాటు రిసీవర్లు, టెక్నీషియన్లు

### గ్రేటర్ పరిధిలో చోరీలు, దేశవిదేశాల్లో అమ్మకాలు

### కొన్ని ఫోన్లను పార్టులుగా విడదీసి విక్రయాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న మరో అంతర్జాతీయ దొంగల ముఠాను పట్టుకున్నారు. మొత్తం 31 మంది నేరగాళ్లు పట్టుబడగా ఇందులో 15 మంది చోరీలకు పాల్పడిన వారు కాగా 11 మంది స్వదేశీ, ఒక విదేశీ రిసీవర్లు, నలుగురు టెక్నీషియన్లు వున్నారు. పట్టుబడ్డ ముఠా నుంచి 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా గ్రేటర్ పరిధిలో చోరీలు చేస్తూ దేశ, విదేశాల్లో అమ్ముతుండడంతో పాటు కొన్నిసార్లు కొన్ని ఫోన్లను విడి భాగాలుగా చేస్తూ వేరుగా అమ్ముతున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.
పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అంజాద్ (35), షాహీన్ నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ హష్మీ (35), షేక్ అన్సార్ (27), సయ్యద్ సాజిద్ (44) (ఈ నలుగురు చిరుద్యోగులు), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ ముజఫర్ (35) (ఇతను స్విమింగ్ కోచ్), హఫీజ్ బాబానగర్‌కు చెందిన మహమ్మద్ ఖలీద్ (25), మహమ్మద్ దస్తగిర్ (28), మహమ్మద్ హామీద్ (18), మహమ్మద్ మహ మూద్ అలీ (30), సొహైల్ ఖాన్ (22), మహమ్మద్ ఖాన్ (24), (వీరు చిరుద్యోగులు), బాలాపూర్‌కు చెందిన షేక్ మునవర్ (22). శాస్త్రీపురం నివాసి సయ్యద్ షరీఫ్ (48), మహమ్మద్ ముస్తాక్ (42), చాదర్‌ఘాట్‌కు చెందిన సయ్యద్ సలావుద్దీన్ (36)లు స్నేహితులు. వీరంతా చాలా కాలంగా చిన్నా చితక ఉద్యోగాలు చేస్తూనే సెల్‌ఫోన్లను దొంగిలించసాగారు. రద్దీగా వున్న బస్సులు, బస్ స్టేషన్లతో పాటు జనం రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలలో సెల్‌ఫోన్లను దొంగిలించడం, రాత్రి వేళలో ఒంటరిగా వెళ్లే వారిని టార్గెట్ చేస్తూ దారి దోపిడీలకు పాల్పడడం వంటివి చేస్తుంటారు. కాగా వీరు చోరీ చేసే సెల్‌ఫోన్లను ఆసిఫ్‌నగర్ కు చెందిన షేక్ షాబాజ్ (26), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ ఆసిఫ్ అహ్మద్ (28), మహ మ్మద్ గౌస్ (28), రైన్‌బజార్‌కు చెందిన మహమ్మద్ అర్షద్ మొహియుద్దీన్ (45), మహమ్మద్ నవీదుద్దీన్ సలీం (42), గోల్కొండకు చెందిన మహమ్మద్ నజీరుద్దీన్ (50), గాంధీనగర్‌కు చెం దిన మహావీర్ జైన్ (44), చంచల్ గూడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ సిరాజ్ (36), చాద ర్ ఘాట్‌కు చెందిన మజీద్ ఖాన్ (30), ఈదీ బజార్‌కు చెందిన అబ్దుల్ హాజీం (30), చంచల్‌గూడకు చెందిన షేక్ జావెద్ అలీ (30)లకు అమ్ముతుంటారు. వీరితోపాటు సుడాన్ దేశానికి చెందిన నానల్‌నగర్‌లో అక్రమంగా వుంటున్న మహమ్మద్ మూస హసన్ గమరలంబియా (26) (ఇతను ఆఫ్రికా దేశాలకు సెల్‌ఫోన్లను స్మగ్లింగ్ చేస్తుం టాడు) వీరంతా సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠా సభ్యుల నుంచి సెల్‌ఫోన్లను టోకుగా కొనడం చేస్తుంటారు. ఇందుకోసం సెల్‌ఫోన్లు కొనే నేరగాళ్లు చోరీలకు పాల్పడే వారికి ముందుగా భారీగా అడ్వాన్స్ కూడా ఇస్తుంటారు. ఖరీదైన ఫోన్లు ఇస్తే అదనంగా కూడా కొంగ ఇస్తుంటారు. కాగా ఈ ముఠాలో సంతోష్‌నగర్‌కు చెందిన సయ్యద్ రహీం (28), ఫలక్‌నుమాకు చెందిన మహమ్మద్ అర్బాజ్ ఖాన్(25), మల్లేపల్లికి చెందిన నిజాముద్దీన్(29), సంతోష్‌నగర్‌కు చెందిన ఖాన్ సాదిక్ అహ్మద్ (33) అనే టెక్నీష ి యన్లు కూడా వున్నారు, చోరీలకు పాల్పడే నేర గాళ్లు సెల్‌ఫోన్లను రిసీవర్లకు ఇస్తే వారు వీటిని టెక్నీషియన్లకు ఇస్తూ వీటిని అన్‌లాకింగ్ చేయడంతో పాటు వాటి ఈఎంఈఐ నంబర్లను చెరిపి వేస్తుంటారు. అనంతరం వాటికి నకిలీ ఈ ఎంఈఐ నంబర్లు మారుస్తూ దేశ, విదేశాలకు అమ్ముతుంటారు. కొన్నిసార్లు చోరీ ఫోన్లను విడి భాగాలుగా మారుస్తూ వాటి పార్టులను మరమ్మత్తులకు వచ్చే ఫోన్లకు వేస్తూ లాభాలు సంపాదిస్తుంటారు. ఈ ముఠా కార్యకలాపాల తీరు ఇది. కాగా ఈ ముఠా వద్ద 713 స్మార్ట్ ఫోన్లతో పాటు ఒక ఆటో, రెండు కంప్యూటర్లు, ఒక లాప్‌టాప్‌ను జప్తు చేశారు. ఈ ముఠా ఈ ఏడాది ఇప్పటి వరకు జంట నగరాలు, శివార్లలో 25చోట్ల సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడి నట్లు తేలింది. కాగా ఈ ముఠాలో అంజాద్‌పై గతంలో రెండు కేసులుండగా, ఫయాజ్‌పై 19 కేసులు, అర్బాజ్, అర్షద్. నజీరుద్దీన్‌లపై ఒక్కో కేసు మహావీర్ జైన్‌పై మూడు కేసులు మహమూద్ అలీ, మహమ్మద్ ఖాన్, షరీఫ్‌లపై పదేసి కేసులు, ఖలీద్‌పై నాలుగు కేసులు, సాజిద్‌పై 27 కేసులు, ముస్తాక్‌పై రెండు, సలావుద్దీన్‌పై నాలుగు కేసులున్నట్లు తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లకు ఆయా ప్రాంతాల పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు. ఈ నేరగాళ్లను పట్టుకునేందుకు నిర్వహించిన ఆపరే షన్‌కు టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివాస్ నేతృత్వం వహించగా దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ల దొంగల ముఠా నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు



## స్వామివారికి స్వర్ణపుష్పార్చన

సింహాచలం, మే 26 ప్రభాతవార్త :

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి స్వర్ణపుష్పార్చనను ఆదివారం విశేషంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ కల్యాణ మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిను పూజలతో సుప్రభాత సేవ చేశారు. అనంతరం 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో అర్చకులు స్వామికి అష్టోత్తర శతనామావళి గావించారు. పూజలో పాల్గొన్న ఉభయ దాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు అమ్మవారి తోలేళ్లు, ఎల్లుండి జాతర

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త:

చినవాల్తేరు పాత సీబీఐ డౌన్ వద్ద వేంచేసిన శ్రీ కనక మహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి వార్షిక జాతర మహోత్సవ ములు సోమవారం నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకూ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. గాయత్రి తెలిపారు. అమ్మవారికి తోలేళ్ళు ఈనెల 27న, జాతర 28న జరుగుతాయన్నారు. విశాఖ జిల్లా చుట్టుపక్కల గ్రామాల నుంచి అమ్మవారి దర్శనార్థం భక్తులు వచ్చి తీర్థప్రసాదములు స్వీకరిస్తారు. అమ్మవారి జాతరను ఈ సంవత్సరం ధ్రువ నేత్ర కల్చరల్ క్లబ్ వారు జరుపుతున్నట్టు చెప్పారు. 27వ తేదీ సాయంత్రం లోగా రుసుము చెల్లించి రశీదు పొందవలెను.

## స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



8లో

## విశాఖలో వెలుగులోకి భారీ స్కామ్

- బిహెచ్ సిరీస్ వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు...!




8లో

## కొండెక్కిన చికెన్ ధరలు

- రిటైల్ మార్కెట్లో రూ. 300 దాటిన వైనం
- అంతకంతకు ఎగబాకుతున్న గుడ్ల ధరలు- మాంసం ప్రియులకు షాక్



8లో

## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

- ఆరోగ్య కార్యక్రమం కింద 410 మందికి పైగా కంటి పరీక్షలు





8లో



## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం సింహాచలం శ్రీ వరాహా లక్ష్మీ నృసింహా స్వామివారిని దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పద్మజ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. దీనిలో భాగంగా స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలిపారు. రాష్ట్రంలో మంచి సుపరిపాలన కూటమితోనే సాధ్యమన్నారు. ఈయనతోపాటు జనసేన పార్టీ పెద్దలు వేణు , సునీల్, జగన్, తదితరులు ఉన్నారు.

## నో వాటర్ ప్రాబ్లెమ్

- వేసవిలో నీటి ఎద్దడి సమస్యే లేదు - డిసెంబర్ వరకూ సమృద్ధిగా నీటి సరఫరా
- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ వెల్లడి





8లో

## శెట్టి బలిజ, యాత, గౌడ్, శ్రీశయన సభ్యుల ఆత్మీయ సమావేశం

- ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరు



8లో

## 97 వాహనాలు సీజ్



8లో

## మోదకొండమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

అమ్మవారి పాదాలను దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది రాక



8లో

## 13 మంది మిలీషియా సభ్యులు లొంగుబాటు

- వివరాలను వెల్లడించిన అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



8లో



## భారీ కొండ చిలువ హతం

కొయ్యూరు, మే 26, ప్రభాతవార్త:

మండలంలోని రాజేంద్రపాలెంలోని అల్లూరి సీతారామరాజు స్మారక మందిరానికి దరిలోని కల్వర్టు వద్ద రెండు భారీ కొండచిలువలు కనిపించాయి. ఇవి ఈ ప్రదేశంలో అవి కదలాడుతున్నట్టు గుర్తించిన గ్రామానికి చెందిన యువకుడు గోకిరి వాసు, తదితరులు ఈ విషయాన్ని అందరికీ తెలియజేయడంతో శింగవరం గ్రామానికి చెందిన దలె శ్రీను అనే వ్యక్తి చొరవ తీసుకుని అందులో ఏడు అడుగులు ఉన్న కొండచిలువను హతం చేశారు. కాగా మరొక కొండచిలువ కోసం గ్రామస్థులు తీవ్రంగా గాలించినప్పటికీ కనపించలేదు. కొండ చిలువ హతమైన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని ఆసక్తిగా తిలకించారు.

## డ్రంక్ డ్రైవర్లకు బెండు తీస్తున్నారు



10లో

తీవ్రరూపం దాల్చుతోన్న...

## రెమాల్ తుపాను

- ఆంధ్రాలో కొన్ని ప్రాంతాల్లో కుండపోత వాన!



8లో

## స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున ఆదివారం ఉదయం పరిశీలించారు. పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను గమనించారు. అనంతరం సీసీ కెమెరాల పనితీరును మానిటరింగ్ రూమ్ ద్వారా పర్యవేక్షించి, అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో జూన్ 4వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్నిరకాల భద్రతా ప్రమాణాలను పాటిస్తూ కౌటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తూ పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
ఫోటో వుంది 3 అల్లిపురం, ఫస్ట్‌పేజీలో రెండు ఫోటోలు వాడాలి

## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. దాదాపు 450 మందికి కంటిచూపు పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో 278కి ఉచిత అద్దాలను అందించగా, మిగతా 66 మందికి మందులు అందజేశారు. ఇందుల 50 మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఇక్కడకి వచ్చినవారికి మజ్జిగ, ఫలహారాలు,భోజనం సదుపాయం కల్పించారు. బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టనర్ దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్యసంరక్షణకు అండగా నిలవాలన్నదే లక్ష్యమన్నారు.

## 13 మంది మిలీషియా సభ్యులు లొంగుబాటు



పాడేరు,మే26,ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ నిర్వహించే సమావేశాలకు,ప్రజా కోర్టులకు,మావోయిస్టులకు,దళాలకుల భోజనాలు ఏర్పాటు చేయడం,పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుల ఇళ్లపై కరువుదాడులకు పాల్పడటం మావోయిస్టు నిర్వహించే ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు సహాయకరించటం అలాగే పెదబయలు ఏరియాలో దశదిశా నిర్దేశం చేని నాయకత్వం పార్టీలో లేకపవోడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న గిరిజన సంక్షేమం,అభివృద్ధికి ఆకర్షితులై పెదబయిలు మావోయిస్టు నిషేదిత పార్టీకి చెందిన 13 మంది మిలీషియా సభ్యులు స్వచ్ఛంధంగా లొంగిపోయారని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధుల సమావేశం ఆదివారం ఎస్పీ తుహిన్ సిన్హా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో వరుసగా మావోయిస్టులు,మిలిసియా సభ్యులు లొంగుబాటు,అరెస్టులతో పెదబయిలు ఏరియాలో దిశనిర్ధేశం చేసే నాయకత్వం లేకపోవడంతో పాటు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పిటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో స్వచ్ఛంధంగా లొంగిపోవడానికి పెదబయిలు దళం మిలీషియా సభ్యులు లొంగిపోయారని ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేసారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై పెదబయిలు ఏరియా గిన్నెలకోట పోకెట్‌కు చెందిన 13 మంది మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందన్నారు.స్వచ్ఛ ంగా లొంగిపోయిన మిలీషియా సభ్యుల్లో పెదబయిలు మండలం గిన్నెలకోట పంచాయితీ మెట్టగూడ గ్రామానికి చెందిన కిల్లో సింహాద్రి (24) సోదరుడు కిల్లో భీముడు అలియాస్ ఆజాద్ మావోయిస్టు పార్టీ సభ్యులుగా పనిచేస్తూ అరెస్టు అయి రిమాండ్‌లో ఉండటంతో అతని స్థానంలో కిల్లో సురేంద్ర(2017-18) వరకూ చేరి మావోయిస్టు సమావేశాలకు వెళ్లడం,సెట్రీ విధులు నిర్వహించడం,దళానికి భోజనాలు ఏర్పాటు చేయడం పలు విధాలుగా మావోయిస్టులకు సహాయసహకారాలను అందించడంతో కిల్లో సింహాద్రిపై 19 కేసులు నమోదు అయి ఉన్నాయని అలాగే వంతల నగేష్(38) గిన్నెలకోట పంచాయితీ మెట్టగూడ గ్రామానికి చెందిన వ్యక్తి అని మావోయిస్టులు సుధీర్,కిరణ్ మరికొంత మంది మావోల ప్రోద్భలంతో 2015లో మిలీషియా సభ్యులుగా చేరి పలు కార్యక్రమాల్లో పాల్గొనడం ఈయనపై ఎనిమిది మావోయిస్టుల కేసులు నమోదు అయి ఉన్నాయని అలాగే పాంగి పిల్కునాయుడు(48) మెట్టగూడ గ్రామానికి చెందిన వ్యక్తి కాగా 2017లో మిలీషియా సభ్యులుగా చేరి మావోయిస్టు పార్టీకి సహకరిస్తూ 6 కేసులు నమోదు అయి ఉన్నాయని అలాగే కిల్లో చిరంజీవి(30) మెట్టగూడ గ్రామానికి చెందిన వ్యక్తికాగా 2019లో మిలీషియా సభ్యులుగా చేరి కరువుదాడులు,పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనుల ఇళ్లపై కరువుదాడులకు పాల్పడగా ఇతనిపై 5 మావోయిస్టుల కేసులు నమోదు అయి ఉన్నాయని ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు.అలాగే మెట్టగూడ గ్రామానికి చెందిన వంతల రాంబాబు(28) మిలీషియా సభ్యులుగా చేరిమావోల ప్రజా కోర్టు పాల్గొనడంతో ఇతనిపై నాలుగు మావోయిస్టు కేసులు నమోదు అయి ఉన్నాయని వంతాలదొన్నుబాబు (25) మిలీషియా సభ్యులుగా చేరి ప్రజా కోర్టు,కరువుదాడి,ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనులపై ప్రజా కోర్టు మావోయిస్టులతో నిర్వహించేలా చేయడం,మెట్టగూడ గ్రామానికి చెందిన గుంటా మోహన్‌రావు(25) ప్రజాకోర్టు,కరువుదాడి నిర్వహించడం తదితర మావోయిస్టు కార్యక్రమాలకు సహకరించడంపై ఒక మావోయిస్టు కేసు నమోదు అయి ఉందని అలాగే గిన్నెలకోట గ్రామానికి చెందిన గడుతూరి పంతులు పడాల్(48) కరువుదాడి,ప్రజా కోర్టు నిర్వహించడం తదితర కార్యక్రమాల్లో పాల్గొనడంతో 4 మావోయిస్టుల కేసులు నమోదు అయి ఉన్నాయని,మనుగూరి నాగరాజు(38) మావోయిస్టులకు పూర్తిగా సహకరించడంతో ఒక మావోయిస్టు కేసు నమోదు అయి ఉందని,ఇనపతీగల గ్రామానికి చెందిన చిక్కుడు రామమూర్తి మావోయిస్టులకు సహకరించడంతో ఒక కేసు నమోదు అయిఉందని అలాగే ఇనపతీగల గ్రామానికి చెందిన చిక్కుడు గణేష్ అలియాస్ గన్నేర్రావు మావోయిస్టులకు సహకరించడంతో ఒక కేసు నమోదు అయి ఉందని,జడిగూడ గ్రామానికి చెందిన పాంగి పల్లు అలియాస్ టింగు(29) మావోల సమావేశాలకు హాజరవడం,సెట్రీ నిర్వహించడం,మావోయిస్టులకు సహకరించడంతో 5 మావోయిస్టుల కేసులు నమోదు అయి ఉన్నాయని అలాగే బొంగజంగి గ్రామానికి చెందిన సాంగి రామదాసు(28) మావోలకు సహకరించడంతో 6 కేసులు నమోదు అయి ఉన్నాయని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.లొంగిపోయిన మిలీషియా సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఆకర్షితులై పోలీసులకు స్వచ్ఛంధంగా లొంగిపోవడం జరిగిందని సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు ధీరజ్,ప్రతాప్‌కిశోర్,జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్,పెదబయలు పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్ పి.మనోజ్,ఎస్ఐ సిఐ ఎల్.హిమగిరి సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న ఎస్పీ ధీరజ్,ప్రతాప్ కిశోర్,సిఐ రమేష్,ఎస్ఐ మనోజ్‌కు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులను అందజేసి అభినందించారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త:

మాంసాహార ప్రియులకు చేదువార్త. గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చికెన్ ధరలు భారీగా పెరుగుతున్నాయి ఎండలతో పాటు చికెన్ రేట్లు కూడా మండిపోతూ సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. కిలో చికెన్ ధర మునుపెన్నడూలేనంతగా పెరిగింది. గుడ్డు ధర అంతకంతకూ ఎగ బాకుతోంది. మొన్నటి వరకూ ఎండల మంట ఇప్పుడు చికెన్ ధరలపై పడింది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం కొంత చల్లబడినా కూడా చికెన్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి.ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో కిలో చికెన్ ధర రూ.300 పలుకుతోంది. పెరిగిన ధరలతో మాంసాహార ప్రియులు బాబోయ్ కోడికూర మండిపోతుందంటున్నారు. ముందటెండలకు బ్రాయిలర్ కోళ్ల చనిపోవడం, తగినంత దాణా తీసుకోక పోవడం వంటి కారణాలతో కోళ్ల బరువు పెరగలేదు. ఇది చికెన్ ధర పెరడానికి కారణాలుగా ఫౌల్ట్రీ రైతులు పేర్కొంటున్నారు. ఫలితంగా కిలో ధర రిటైల్ మార్కెట్లో రూ. 300 పలికింది. అదే స్కిన్‌లెస్ అయితే కిలో రూ.320 వరకూ విక్రయిస్తున్నారు. చికెన్ ధరలు పెరిగి రాజమండ్రి మార్కెట్ వెలవెలబోతుంది. ఇటీవల నీటి కొరత, తీవ్రమైన వేడి కారణంగా ఫౌల్ట్రీ ఫామ్‌లలో ఉన్న కోళ్ల మృత్యువాత పడుతున్నాయని, దీంతో కోళ్ల పెంపకం చాలా కష్టమైపోయిందని ఫౌల్ట్రీ రైతులు చెప్పున్నారు. దీంతో కోళ్ల సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అదనంగా పెరిగిన రవాణా ఖర్చులు కూడా ధరలు పెరుగుదలకు కారణం అవుతున్నాయని చెప్పారు.

## శెట్టి బలిజ, యాత, గౌడ్, శ్రీశయన సభ్యుల ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

శెట్టి బలిజ యాత, గౌడ శ్రీశయన సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం వివేకానంద మూర్తి ఆధ్వర్యంలో శెట్టిబలిజ భవనం, బాలయ్యశాస్త్రి లేఅవుట్ నందు జరిగింది. కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వంశీకృష్ణ మాట్లాడుతూ మొన్నటి ఎలక్షన్‌లో ఈ కులాల వారు నిస్వార్థముగా మద్దతు గుర్తు చేసుకొని వారికి ధన్యవాదములు తెలిపారు. ఎన్నికలలో తమ విజయానికి ఎంతో కృషి చేసిన ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని , యువతకు ఉద్యోగ కల్పనకు కృషిచేస్తానని అన్నారు. అనంతరం పెద్దలు శ్రీ వివేకానందని అంగటి అప్పలరాజులు సన్మానించారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు గుత్తుల మధుసూధన రావు, బీసీ నాయకులు కృష్ణ గౌడ్ , డిఎన్ మూర్తి, దొమ్మేటి అప్పారావు, పిల్లి రమణ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి హాజరైనారు.

## విశాఖలో వెలుగులోకి భారీ స్కామ్

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

విశాఖలో కొత్త రకం స్కామ్ వెలుగులోకి వచ్చింది. కార్ షోరూమ్‌లలో బీహెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ పేరుతో భారీ మోసం బయటపడింది. ఈ మాయాజాలం కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిన రవాణా శాఖ అధికారులు అటు డీలర్లు, ఇటు వినియోగదారులకు షాక్ ఇస్తున్నారు. విశాఖపట్నంలో ఫోర్ వీలర్ రిజిస్ట్రేషన్ స్కామ్ వెలుగు చూసింది వాహనడీలర్లు ఈ స్కామ్‌కు పాల్పడ్డారు. సాధారణ వినియోగదారులు చెల్లించాల్సిన 17శాతం లైఫ్ టాక్స్‌కు పక్కదారి మళ్లించారు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులతోపాటు కొందరికి మాత్రమే అవకాశం ఉండే బిహెచ్ రిజిస్ట్రేషన్ మినిహాయంపు లను నొక్కేషారు. కేవలం 4శాతం టాక్స్ జమ చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. కొందరు డీలర్లు దీంతో విషయం తెలుసుకున్న రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ చేపట్టి చర్యలకు సిద్ధమయ్యారు. నకిలీ పత్రాలతో వాహనాలనుబిహెచ్ సిరీష్‌లో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన డీలర్ల ఆథరైజేషన్ ను సస్పెండ్ చేశారు. రవాణా శాఖ అధికారులు మోసానికి పాల్పడుతున్న త్రై స్టార్ మోటర్స్ ఆథరైజేషన్‌ను సస్పెండ్ చేశామని, మరో 16 మంది డీలర్లకు నోటీసులు ఇచ్చామని టీవీ 9కి వివరించారు. విశాఖ డీటీసీ రాజారత్నం అలా అక్రమంగా బిహెచ్ రిజిస్ట్రేషన్ చేయించిన వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి 17శాతం లైఫ్ టాక్స్ కట్టిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో నివాసం ఉంటున్న వారికి అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నివాసం ఉంటున్నట్లుగా కేంద్ర ప్రభుత్వ మల్టీనేషనల్ కంపెనీ ఉద్యోగులుగా తప్పుడు నివాస ధృవీకరణ పత్రాలను సృష్టించి తద్వారా వాహనాలను ఆ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారు. కొందరు ప్రబుద్ధులు తమ సేల్స్‌ను పెచుకోవడం కోసం కొతమంది డీలర్లు చేసిన ఈ తప్పుడు భాగోతం విశాఖలో వెలుగుచూసింది. దీంతో తనిఖీలు చేపడుతున్న రవాణా శాఖా అధికారులు సంబంధిత వాహనాన్ని సీజు చేయడంతో పాటు సదరు వాహనానికి తాత్కాలిక రిజిస్ట్రేసన్ జారీ చేసినందుకు డీలర్లు గుర్తింపును సస్పెండ్ చేస్తున్నారు. విశాఖలో నివాసం ఉంటూ ఇతర రాష్ట్రాలైన అరుణాచలప్రదేశ్, నాగాలాండ్, ఇతర రాష్ట్రాల నకిలీ అడ్రస్ ప్రైవ్‌తో బిహెచ్ సిరీస్‌లో రిజిస్ట్రేషన్ పొందిన ప్రతి ఒక్క వాహనాన్ని సీజు చేయడంతో పాటు సంబందిత వాహనాన్ని తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన డీలర్లు వాహన యజమానుల పై ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించినందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ధర తగ్గుతుందనే ఉద్దేశంతో ఈ రకంగా కార్లను కొనగోలు చేసిన వినియోగదారులు అధికారులు చర్యలతో దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు.

## తీవ్రరూపం దాల్చుతోన్న రెమాల్ తుపాను

విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను తీవ్ర తుఫా నుగా మారనుంది. ఈ తుఫాను బంగ్లాదేశ్ కేపుపారాకూ దక్షి ణంగా 330 కిలోమీటర్ల దూ రంలో... వెస్ట్‌బెంగాల్ సాగర్ ఐలాండ్స్‌కు 330 కిలోమీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది ఉత్తర దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడుతుంది. ఈ రోజు అర్ధరాత్రి బంగ్లాదేశ్ కేపుపారా వెస్ట్ బెంగాల్ సాగర్ ఐలాండ్ మధ్య రెమాల్ తుఫాను తీరం దాటనుంచి తీరం దాటే సమయంలో గంటకు 110నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. అత్యధికంగా 135 కిలోమీటర్లు వేగంతో గాలుల వీసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. తుఫాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి,త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ అండమాన్, నికోబార్ దీవుల ప్రభుత్వాలను భారత వాతావరణ శాఖ (ఐఎండి) అప్రమత్తం చేసింది. ఈక్రమంలో మే 27వ తేదీ వరకు సముద్రంలో వేటకు వెల్లోద్దని మత్స్యకారులకు సూచనలు జారీ చేసింది. కేరళ పరిసర ప్రాంతాలపై మరో ఉపరిత ఆవర్తనం కొనసాగుతుంది దీంతో పశ్చిమ దిశ నుంచి ఏపీ వైపు గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలో పలుచోట్ల చెదురు మొదురు వర్షాలు ఒకటి రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో తుఫాను నేపథ్యంలో పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను ప్రభావం వల్ల శనివారం ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అనంతపురం, ఎన్టీఆర్ గుంటూరు ఏలూరు కృష్ణా పశ్చిమ గోదావరి, ప్రకాశం, శ్రీసత్యసాయి, తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడ్డాయి. అనంతపురంలో శుక్రవారం రాత్రి కళ్యాణదుర్గం మండలంలో 66.4కణేకల్లులో 70, ఉరవకొండలో 62 మి.మీలు వర్షపాతం నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిర మండలంలో 72.2మిమీలు కనగనపల్లి, మండలంలో 63 మిమీల వర్షపాతం నమోదైంది. అదివారం కూడా రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## మోదకొండమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

పాడేరు,మే26,ప్రభాతవార్త:

పాడేరు ఘాట్‌లో ఉన్న శ్రీ మోదకొండమ పాదాలను దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణం ఆదివారం కిక్కిరిసిపోయింది. దీంతో ట్రాఫిక్ స్థంభించుకుపోయింది. ఎన్నడూ లేనివిధంగా భక్తులు వచ్చి అమ్మవారి మొక్కులను తీర్చుకొని ఆశీస్సులు పొందారు. ఇదిలా ఉండగా ట్రాఫిక్ జామ్ అయిందని సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు సిబ్బందితో వెళ్లి అతికష్టం మీద క్లియర్ చేసి వాహనాలు రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. అమ్మవారిపై భక్తి విశ్వాసం ఏవిధంగా ఉందో పాదాల వద్ద భక్త జనాన్ని చూసి ఉదాహరణగా చెప్పవచ్చును.

## అభిమానాన్ని చాటుకున్న వైకాపా కార్యకర్తలు..



నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త

తమ నాయకుడు త్వరగా కోలుకోవాల ని ఆరోగ్యంవంతంగా ఇంటికి రావాలని ఆ గ్రామంలోని కొంతమంది వైకాపా కార్యకర్తలు చరిత్ర కలిగిన రాజయ్యపేట నూకతాతకు మ్రొక్కు బడులు మొక్కుకున్నారు. వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసిం హమూర్తి కొద్ది నెలల క్రితం రోడ్డు



ప్రమాదానికి గురై రెండు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్యంవంతంగా ఇంటికి చేరుకున్న విషయం తెలిసినదే.! ఈ మేరకు ఆయన ఆరోగ్యవంతుడిగా ఇంటికి రావాలని నూకతాతకు మొక్కు బడి మొక్కు కున్న మండలంలోని రాజయ్య పేటకు చెందిన వైకాపా కార్యకర్తలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి నరసింహమూర్తి చేతుల మీదుగా ఆ మ్రొక్కుబడులను ప్రతిమలకు మ్రొక్కి చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు గోసలకాసులమ్మ, వైకాపా నాయకులు ఎరుపల్లి నగేష్, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాత బాబు, బీసీ నాయకులు గొర్ల బాబురావు, మండల కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, అల్లు రమణ, ఎరుపల్లి ముసలయ్య, దేవరపు సత్తిబాబు, మన బాల దేవుళ్ళు సిద్ధ బత్తుల నూకతాత, పిక్కి పైడితల్లి నూకరాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు కాశి, కారే వెంకటేష్ పిక్కి కోటి, పిక్కి, కాశి అర్జీల మాధవ, పేర్ల గోవిందు, ఎజ్జల అప్పలరాజు, బొంది గోవిందు, పిక్కి అప్పలరాజు, కురందాసు నానాజీ, మెరుగు కొర్లయ్య తదితరులు ఉన్నారు.

## తండ్రిని కొట్టినందుకు దేహశుద్ధితో బుద్ధి చెప్పిన గ్రామస్తులు

పాడేరు, మే 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని ఓ గ్రామంలో జరిగిన సంఘటన తరుచుగా త్రాగి తండ్రిని ప్రతి రోజు కొడుతూ హింసిస్తూంటే గ్రామస్తులు చూస్తు ఓర్వలేక పలు మార్లు వార్నింగ్ ఇచ్చినా కానీ మార్పు లేకపోవడంతో చివరిగా గ్రామస్తులం దరూ కలిసి చెట్టుపై తలక్రిందులు వేలాడదీసి అతనికి సరైన పద్ధతిలో దేహశుద్ధి చేస్తూ బుద్ధి చెప్పారు. ఆ గ్రామ ప్రజా ఆత్మాను బంధానికి రక్షణ విధానాలకి నేను ఫిదా, జై హింద్ ఇదీ కట్టుబాటు అంటే ప్రతి ఒక్కరూ ఈ విధంగా ఆలోచన చేస్తే మన దేశంలో ఏ ఒక్క వ్యక్తి తల్లిదండ్రులని ఏ ఒక్క రోజు తక్కువ చెయ్యరు, ఇది చాలా గొప్ప విషయం, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ని ప్రేమించండి అభిమానంతో జీవించండి గుర్తించండి. ఇదిలా ఉండగా ఈ సంఘటన అందరినీ ఆలోచింపజేసినట్టైంది.

## 97 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు



అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు చోడవరం ఇన్స్‌పెక్టర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సైలు సూర్యనారాయణ, శేఖరం అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో చోడవరం, ద్వారకనగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 75 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను, 1 జీప్‌ను మొత్తం 79 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పరవాడ ఇన్స్‌పెక్టర్ ఎస్.బాలసూర్యారావు ఆధ్వర్యంలో ఎస్సై సురేష్, పరవాడ సబ్ డివిజన్ సిబ్బందితో పరవాడ మండలం, మంత్రిపాలెం గ్రామం, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధృవీకరణ పత్రాలు లేని 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన రికార్డులు తనిఖీలు నిర్వహిస్తున్నామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహ నాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లలో అనకాపల్లి, పరవాడ సబ్‌డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి పతంజలి కృషి

అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త



భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి పతంజలి హరిద్వార్ భారతీయ శిక్షా బోర్డు ద్వారా కృషి చేస్తున్నామని ఉమ్మడి రాష్ట్ర పర్యవేక్షకులు స్వామి రితిదేవుజి మహారాజ్ అన్నారు. జార్జ్ క్లబ్ పతాంజలి యోగాసమితి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ నేర్చుకున్న వారి మైండ్ చాలా చురుకుగా పనిచేస్తుందన్నారు. శిక్షణ పొందిన యోగా టీచర్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు అని తెలిపారు. యోగా నేర్చుకునే వాళ్ళు చాలామంది ఉన్నారని, నేర్పించడానికి యోగా శిక్షణ పొందిన టీచర్లు లేరు కాబట్టి యోగా శిక్షణ పొందితే జాబ్స్ ఉన్నాయన్నారు. అతి తక్కువ ఖర్చుతో పతంజలి హరిద్వార్ ఆయుర్వేదిక్ మందులు తయారు చేసి ఎంతో మందిని రోగ విముక్తలను చేస్తుందని, కరోనా తర్వాత అసిస్టెంట్ యోగా టీచర్ ట్రైనింగ్ అయిన జిల్లాలో అనకాపల్లి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. లక్ష్యం పెద్దగా ఉండాలి, కష్టపడి పని చేయాలి, లక్ష్యసిద్ధి కి సిద్ధపడి సాధించే వరకు పని చేయాలి అన్నారు. ఆహారం తీసుకున్నతకాలం ఆసనాలు వేయాలని, ప్రాణం ఉన్నంతకాలం ప్రాణాయామం చేయాలని అన్నారు. ముందుగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన యోగ సాధకులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. రవి రాష్ట్ర కమిటీ పాటర్న్ జొన్నలగడ్డ శ్రీనివాస్, బీస్టి రాష్ట్ర అధ్యక్షులు టీఎస్వీ ప్రసాదరావు, పీవైఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.సాయి నాగేశ్వరరావు, కిసాన్ సేవా సమితి ఉపాధ్యక్షులు కృష్ణ, మహిళా పతంజలి రాష్ట్ర కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాజిగ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బిఎస్ఎంకె జోగినాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి.చంద్రశేఖర్, జి.మంగయ్య, కెవివి సత్యనారాయణ, కాంద్రేగుల చిన్న, కోలాపర్తి కన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, ఆడారీ చిన వీరనాయుడు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి (మహిళాయోగా), అన్ని ప్రాంతాల యోగ సాధకులతో పాల్గొన్నారు.

## అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిన్నామట్టపల్లి పాఠశాల చిన్నారులు

### నవోదయకు సోడె వినీష్ -ఏకలవ్యకు మరో ఆరుగురు చిన్నారులు

వి.ఆర్.పురం, మే 26, ప్రభాతవార్త







మండల పరిధిలోని చిన్నమట్టపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల చిన్నారులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. దీంతో ఆ పాఠశాల పేరు జాతీయ స్థాయిలో వినిపించేలా అయ్యింది. ఇటీవల జరిగిన నవోదయ ఎంపిక పరీక్షలో సంబంధిత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న సోడె వినీష అర్హత సాధించింది. నవోదయకు సీటు సాధించిన ఘనత చిన్నమట్టపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలకే దక్కింది. తాజాగా ఆదివారం విడుదలైన ఏకలవ్య మోడల్ రెసిడెన్షి యల్ స్కూల్ ప్రవేశ పరీక్షలోను అదే పాఠశాలకు చెందిన సోడె శ్రీ సాయి కిరీటి తండ్రి పేరు నాగేశ్వరరావు (సంబం ధిత పాఠశాల హెచ్.ఎం), కారం దర్శిదొర తండ్రి పేరు సురేంద్ర కుమార్, పండా శరణ్య తండ్రి పేరు దుర్గారావు, మిడియం సుశాంత్ తండ్రి పేరు రమేష్, కుర్సం వెంకటకృష్ణ తండ్రి పేరు ముత్త య్య, సున్నం సాయితేజ తండ్రి పేరు కన్నయ్యలు ఎంపికయ్యారు. ఈ పాఠశాల నుండి ఏకలవ్యకు 7గురు విద్యార్థులు పరీక్ష రాయగా, 6. గురు విద్యా ర్థులు అర్హత సాధించారు. ఫలితంగా చిన్నమట్టపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల పేరు అగ్రగామిగా నిలిచింది. తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోడె నాగేశ్వరరావును అందరు అభినందిస్తున్నారు.

## నో వాటర్ ప్రోబ్లెం

### వేసవిలో నీటి ఎద్దడి సమస్యే లేదు -డిసెంబర్ వరకూ సమృద్ధిగా నీటి సరఫరా -ప్రత్యేక ప్రణాళికతోనే నీటి కటకటలు బంద్ -లోకల్ జలాశయాల నీటి ఫ్లో కూడా బాగుంది -జీవీఎంసీ కమిషనర్ సాయికాంతవర్మ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

నీటి ఎద్దడి ఉందని వేసవిని విశాఖ ప్రజలు చూడబోతున్నారు. ముందుగానే రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని చేసిన ముందస్తు ఏర్పాట్ల నేపథ్యం ఆచరణలో మంచి ఫలితాలను ఇవ్వడంతో ఓ పక్క కమిషనర్ మరో పక్క నీటి సరఫరా యంత్రాంగం ప్రశంశలు అందుకుంటున్నారు. వాస్తవంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతుంటాయి. దీని ప్రభావం నగర ప్రజలకు సరఫరా చేసే మంచినీటిపై చూపిస్తుంది. మే నెల చివరికి వచ్చేసి జూన్ మాసం మొదలయ్యే పరిస్థితి ఎదుర్కొనే రోజులు దగ్గర పడ్డాయి. అయినా అధికార యంత్రాంగం ధీమాగానే ఉంది. మహావిశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ సాయికాంతవర్మ ముందు చూపు ప్రయత్నం ఫలించడం ఈ విజయానికి కారణమయ్యింది. గత అనుభవాల నేపథ్యంలో ఈ వేసవికి మంచినీటి కష్టాలు లేకుండా గట్టెక్కే పరిస్థితి నెలకొంది. మహావిశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ సాయికాంత్ వర్మ ముందు చూపు నేపథ్యంలో ఈ వేసవికి మంచినీటి కష్టాలు లేకుండా గట్టెక్కే పరిస్థితి నెలకొంది. వాస్తవంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతుంటాయి. దీని ప్రభావం నగర ప్రజలకు సరఫరా చేసే మంచినీటిపై చూపిస్తుంది. మరో వైపు పరిశ్రమలకు ఇబ్బంది కరమైన పరిస్థితి. అయితే కమిషనర్ ముందుగానే మంచినీటి సరఫరా విభాగం అధికారులతో తరచూ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. వేసవిలో నగర ప్రజలతో పాటు పరిశ్రమలకు ఎటువంటి మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆదేశించారు.సంబంధిత జీవీఎంసీ అధికారులు కూడా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించారు.

### మార్చి 29 నుంచి ఏలేశ్వరం వద్ద పంపింగ్..

ప్రతీ ఏటా వేసవిలో రాజమండ్రి వద్దనున్న కాతేరు, ఏలేశ్వరం జలాశయాల వద్ద నీటిని పంపింగ్ చేయడం జరుగుతుంది. అలా పంపింగ్ చేసిన నీరు ఏలేరు ఓపెన్ కెనాల్ ద్వారా నగరంలోని స్టీల్ ప్లాంట్ వద్ద కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చేరుతుంది. ఈ ఏడాది కూడా మార్చి 29 నుంచి పంపింగ్ ప్రారంభించారు. ప్రతిరోజు సుమారు 150 ఎంజిడిల నీటిని ఏలేశ్వరం వద్ద పంపింగ్ చేయగా అది నగరానికి చేరేసరికి సుమారు 80 ఎంజీడీలు మిగులుతుంది. కెనాల్ మధ్యలో ఉన్న లీకేజీలు, అక్కడక్కడ రైతులు వినియోగించిన నీటి కారణంగా సగం మాత్రమే నగరానికి రావడం జరుగుతుంది. ప్రతీ ఏటా కెనాల్ మరమ్మత్తులు చేపట్టడం వల్ల సగంకు మించి నీరు నగరానికి సరఫరా అవుతుంది. ప్రస్తుతం అక్కడ నుంచి పంపింగ్ చేస్తున్న నీటిని నగర ప్రజలకు సుమారు 40 ఎంజిడిలు పైగా వినియోగిస్తుండగా కొంతమేరకు విశాఖ ఇండస్ట్రీయల్ వాటర్ సప్లైకంపెనీ (విస్కో) భాగస్వామ్య సంస్థలు స్టీల్ ప్లాంట్, ఎన్టీపిసి, ఏపిఐఐసిలకు కేటాయిస్తున్నారు. వీటితో పాటు స్థానిక ప్రాంతాలలోని జలాశయాలైన ముడసర్లోవ, మేహాద్రి, తాటిపూడి, రైవాడ గోస్తనీ, గంభీరం జలాశయాల నుంచి నగర ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

### డిసెంబర్ వరకు నో వాటర్ ప్రాబ్లం : కమిషనర్ సాయికాంత్ వర్మ

జీవీఎంసీ పరిధిలో ప్రజలకు, పరిశ్రమలకు ఎటువంటి మంచినీటి సమస్య లేకుండా ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేశామని గ్రేటర్ కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు. ప్రస్తుతం వేసవి అధిగమిస్తుండగా, ఆయా జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు డిసెంబర్ వరకు సరిపోతాయని కమిషనర్ వివరించారు. మరో వైపు గోదావరి వద్ద ఏలేశ్వరం వద్ద మార్చి నుంచి పంపింగ్ ప్రారంభించినట్లు చెప్పారు. జూన్ నెలలో సమృద్ధిగా వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని మరో వైపు రుతుపవనాలు కూడా కేరళను నేడో రేపో తాకబోతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలకు నీటి సమస్య ఉండబోదని జీవీఎంసీ యంత్రాంగం వివరిస్తోంది. ఇదే విషయాన్ని సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.ఎల్.ఎన్.రవి కూడ స్పష్టం చేశారు. దీంతో ఈ వేసవి నీటి ఎద్దడిలేదని సంతృప్తి కరమైనదిగా భయపెట్టని వేసవిగానే వచ్చి వెళ్ళబోతుంది.

# తిరువనంతపురంలో జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ పోటీలు

## ప్రిన్స్ ఆఫ్ ఏపీగా యశ్వంత్



విశాఖపట్నం, మే 26, ప్రభాతవార్త

కేరళలోని తిరువనంతపురంలో నిర్వహించిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2024 పోటీలో యశ్వంత్ ప్రేమ్ 17ఏళ్ల యువకుడు ప్రిన్స్ ఆఫ్ ఏపీగా నిలిచాడు ఈ నెల 16న జాతీయ స్థాయిలో జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 40మంది పాల్గొన్న ఈ పోటీల్లో ఏపీ తరఫున హాజరై అద్భుత ప్రదర్శనలిచ్చాడు. మరో విశిష్ట ఏంటంటే యశ్వంత్ మిస్టర్ టీన్ ఇండియా 2024 గాను ప్రతిభ కనబరిచాడు ఫస్ట్ రన్నర్ అప్ సెకండ్ పొజిషన్‌గా ఆయన చేసిన డ్యాన్సులు అదరగొట్టాయి. అనంతరం యశ్వంత్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి వచ్చేందుకు తన తల్లిదండ్రులు భారతి శోభన్‌బాబు విశాఖ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎంతో కష్టపడ్డారన్నారు. స్టేట్ డైరెక్టర్ నందిని గొల్లాకి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడని నిర్వాహకులు తెలిపారు. తిరువనంతపురంలో జరిగిన ఈ పోటీల్లో ఫ్యాషన్ రన్వే ఇంటర్నేషనల్ తరఫున అరుణ్ రత్న నిర్వహించారు.

# స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరవు

## ఆఖరి మజిలీ లోను తప్పని ఇక్కట్లు



ఆనందపురం, మే 26, ప్రభాతవార్త

మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ వెంకటాపురం స్మశాన వాటికలో కనీస సౌ కర్యాలు మృగ్యం కావడంతో ఆఖరి మజిలీ సమయంలో స్థానికులు ఇబ్బందులకు గురవు తున్నారు. గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ స్మశాన వాటికకు అంత్య క్రియలు నిమిత్తం వెళ్లి రావడమే కష్టంగా ఉందని స్థానికులు తెలు పుతున్నారు. ఇది ఇలా ఉండగా తుప్పలు డొంకలతో నిండిపో న్న స్మశాన వాటిక స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించడానికి నాలుగేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. దహన సంస్కారాల కోసం మరొక షెడ్డు నిర్మించడానికి పనులు ప్రారంభించారు కానీ అక్కడ పిల్లర్లు స్లాబులు వేసి నిర్మాణాలు పూర్తి చేయకుండా అర్ధాంతరంగా విడిచిపెట్టేశారు దీంతో ఎప్పటిలాగే స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి స్థానికులకు ఇక్కట్లు తప్పడం లేదు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇక్క డ అంత్యక్రియలు నిర్వహించడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు.అధికారులకు పలుమార్లు తెలియ జేసినా పట్టించుకోలేదని అంటున్నారు. కనీసం సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు

## అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



పాడేరు,మే26,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇల వేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకోవడా నికి ఆదివారం వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం కిక్కిరిసి పోయింది. భక్తులకు ఎటువం టి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచల ంనాయుడు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుళ్లి రామారావు, ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్ ఏర్పాట్లు చేయగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవ డానికి వచ్చిన భక్తులకు శ్రీమోదకొండ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ఉచితంగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఆలయం వద్ద నిర్వహించారు.ఆ అన్న ప్రసాద కార్యక్రమానికి మాడువందలకు పైగా భక్తులు హాజరై అమ్మవారి ప్రసాదాని స్వీకరించారు. ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, సభ్యులు ముకుందరావు, సీతారామశాస్త్రి,జి. సింహాచలం,రవి,చిన్ని, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల బందుతో వాహనాల దారి మళ్లింపు

## సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల హై అలెర్ట్


చింతూరు ఏప్రిల్ 26ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అవలంభి స్తున్న ప్రజా వ్యతిరేక విధాల ను వ్యతిరేకిస్తూ ఆదివారం మావోయిస్టులు బందుకు పిలుపునివ్వడంతో సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాల్లోని పోలీ సు స్టేషన్ పరిధిలో పోలీసు బలగాలను మోహరించడంతో దండ కారణ్యంలో కూబింగ్ చేపట్టా రు. విస్తృతంగా వాహనాల తనిఖీని చేపట్టారు. ఛత్తీస్ ఘడ్‌లోని పలు ప్రాంతాల్లో రహదారులను ధ్వంసం చేసిన మావోయిస్టులు మరిన్ని విధ్వంసాలకు పాల్పడ వచ్చన్న నిఘావర్గాల హెచ్చరికలతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యా రు.తెలంగాణాలోని భద్రాచలం ఏపీలోని విజయవాడ తదితర దూరప్రాంతాల నుండి భద్రాచలం మీదుగా ఏపీలోని చింతూరుకు టిటీ చేస్తూ ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్,ఒరిస్సా ప్రాంతాలకు రాత్రి సమయంలో వెళ్లే అన్ని బస్సులను, వాహనాలను నిలిపివేయ డంతో కొన్ని వాహనాలను దారి మళ్లిస్తున్నారు.చింతూరు మండలం చట్టి,ఎటపాక మండలం నెల్లిపాక వద్ద పోలీసు బలగాలను ఏడుగురాళ్ళపల్లి మీదుగా వెళ్ళవల్సిన వాహనాలను వయా కూనవరం మీదుగా మళ్లిస్తున్నారు.ఇది మావోయిస్టుల బంద్ నేపద్యంలో తాజా పరిస్థితి.

# మండల విద్యాశాఖకు చేరిన తొమ్మిదో తరగతి పాఠ్యపుస్తకాలు

రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త




మండల విద్యాశాఖ కార్యాలయానికి తొమ్మిదోతరగతి పాఠ్యపుస్తకాలు ఆదివారం చేరా యని యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి తెలిపారు. 2024. 25 సం.లో తొమ్మిదో తరగతి విద్యార్థులకు అవసరమైన 6903 పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు వెల్ల డించారు. బయలాజికల్ సైన్స్, ఎకనామిక్స్, ఇంగ్లీషు రీడర్,ఇంగ్లీషు రీడర్ నాన్‌డిటైల్, ఇంగ్లీషు రీడర్ వర్క్‌బుక్, హిందీరీడర్, నాన్‌డిటైల్, లెక్కలు, పిజికల్ సైన్స్, సోషల్ జియోగ్రఫీ, సోషల్ పొలిటికల్, తెలుగు నాన్‌డిటైల్, తెలు గు రీడర్‌తో కలిపి 13 రకాలు వచ్చాయన్నారు. ఇప్పటికే పదోతరగతి పుస్తకాలు రావడం జరిగింద న్నారు. విద్యాసంవత్సర ప్రారంబానికే పాఠ్యపుస్తకాలను అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓ. 2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు డిశ్రీనివాస్, వి.మంగరాజు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డులో కంటి కేన్సర్‌పై అవగాహన ర్యాలీ



ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త

ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వారు వైటాథాన్ 3వ ఎడిషన్ పరుగు కార్యక్ర మంను రెటినో బ్లాస్టోమా ఎంటి క్యాన్స ర్ జయించిన మాస్టర్ వనుము చంద్రశే ఖర్, అర్జున్ అవార్డు గ్రహీత సీరా జయరామ్ స్థానిక ఆర్కేబీచ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ వైటోథాన్ కంటే క్యాన్సర్ అవగాహన కార్యక్రమం తొలుత హైదరాబాద్ నగరంలో ప్రారం భించారు. తర్వాత ఇది విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ నగరాలలో కూడా నిర్వహిసు_్తన్నారు. ఇది మూడవ ఎడిషన్ స్థానిక బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి దగ్గర నుండి ఆదివారం ప్రారంభించారు. దీనిని 3 కి.మీ, 5 కి.మీ, 10 కి.మీ క్యాటగిరులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజానీకం, వైజాగ్ రన్నర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్, ఎల్వీప్ర సాద్ ఐ ఇన్స్టిట్యూట్ సభ్యులతో సహా 350 మందికి పైగా పాల్గొన్నారు. డాక్టర్ వీరేందర్ సచ్ దేవా మాట్లాడుతూ తల్లిదండ్రులు, సంరక్షకులు, సమాజం పిల్లలలో కంటి క్యాన్సర్ సాధారణ లక్షణాల గురించి తెలుసుకోవడం, సకాలంలో వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు.

# అలరించిన ఎన్టీఆర్, కృష్ణ చిత్రగీతికలు



జగదాంబ, మే 25,ప్రభాతవార్త

నటసార్వభౌముడు నందమూరి తార కరామారావు, సూపర్‌స్టార్ కృష్ణ జయం తులను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఘంట సాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో 'దేవుడు చేసిన మనుష ల్లారా' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించిం ది.ఈ సందర్భంగా గాయకుడు రమేష్‌ప ట్నాయక్, సాత్విక పాడిన సుప్రభాత సుందరి నీవు, జోషెఫ్ సాహిణి పాడిన ఎవరూ లేనిచోటా, బొమ్మిడి సత్యనారాయణ, ఇందిరా సాహినీ పాడిన విశాల గగనంలో, మనోహర్, మాధురి పాడిన నమేస్తే సుస్వాగతం, బాబ్జి, సుజాత పాడిన మామకూతురా నీతో మాటున్నది, విశ్వప్రసాద్, కోమలి పడిన అరేసుకోబోయి పారేసుకున్నాను హరి.. హరి..ఎంవిఆర్ నాగేశ్వరావు, భవాని పాడిన ఓ ఊరించే అమ్మాయి వంటి చిత్రగీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముందుగా సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు, మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ, కార్పొరేటర్ కందుల నాగరా జు, విజయనిర్మాణ్‌కంపెనీ అధినేత డాక్టర్ ఎస్.విజయకుమార్ ఎన్టీఆర్, కృష్ణ చిత్రపటాలకు పూలమా లలు వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా రచయిత గంటి మురళీని అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు, కొణతాలరాఉ, విజయరమణి, ఎస్.సూర్యకళ గ్రంధివిష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో వైఎస్ఆర్‌సిపిదే విజయం

## జెసిఎస్ బిసి ఇన్‌ఛార్జి పొట్టికపోతురాజు

కొయ్యూరు, మే26, ప్రభాతవార్త



టిడిపి,బిజెపి,జనసేన కూటమి ఎన్నికయుక్తులు పన్నినా, ఎంత మభ్యపెట్టాలని చూసినా ప్రజలు వారిని విశ్వసించలేదని, జగన్‌ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమానికే ప్రజలు ఓటేసారని, అందుకే పాడేరులోనూ వైసిపిదే విజయమని పాడేరు జెసిఎస్ బిసి ఇన్‌ఛార్జి పొట్టికపోతురాజు ధీమా వ్యక్తంచేసారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ -సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు ఏర్పాటుచేసి, సంక్షేమాన్ని ప్రజలచె ంతకే అందించడంతోపాటు గ్రామాల్లో అవసరమైన అభివృద్ధిపనులు చేపట్టడంలో వైసిపిప్రభుత్వం సఫలమైందన్నారు. కూటమినేతల మాటలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదని, 14సంవత్సరాలపాటు సాగిన చంద్రబాబుపాలన అంతా అవినీతిమయమని ప్రజలు గమనించా రన్నారు. జగన్‌ప్రభుత్వం అమలుచేసినన్ని సంక్షేమపథకాలు గతంలో ఏప్రభుత్వమూ అమలుచేయ లేదని, ఇదే ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి గెలుపుకు కారణమవుతోందన్నారు. జూన్4న పాడేరులో వైసిపిఅభ్యర్థి విశ్వేశ్వరరాజు విజయఢంకా మోగించడం తధ్యమన్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య!

## దర్యాప్తుచేస్తున్న కొయ్యూరు పోలీసులు



కొయ్యూరు, మే26, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సూరేంద్రపాలెం గ్రామానికి చెందిన సురబోయిన కృష్ణారావు(35) అనే వ్యక్తి ఆదివారం తెల్లారుజా మున గ్రామానికిదరిలోని జీడిమామిడితోటలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ముందురోజు వరకు అందరిలో హుషారుగా తిరిగిన కృష్ణారావు తెల్లారేసరికి ఇలా బలవన్మరణానికి పాల్పడ్డాడని తెలియడంతో స్థానికులు విస్మయానికి గురయ్యారు. వివాహితుడైన కృష్ణారావు మైదాన ప్రాంతంలో ఒక ప్రవేటుకంపెనీలో ఉద్యోగంచేస్తూ ఇటీవల ఉద్యోగం మానేసినట్టు తెలుస్తోంది. ఎవరితోనూ, ఎటువంటి వివాదాలులేని కృష్ణా రావు ఇలా బలన్మరణానికి ఎందుకు పాల్పడ్డాడో? తెలియక స్థానికులు విచారం వ్యక్తంచేస్తున్నారు. ఆదివారం తెల్లారుజామున బహిర్భూమికని బయటకు వెళ్లిన కృష్ణారావు గ్రామం దగ్గరలోని జీడిమామిడితోటలో జీడిమామిడిచెట్టుకు వెంటతీసుకువెళ్లిన చీరతో ఉరేసుకున్నాడు. కృష్ణారావు బలవన్మరణానికి పాల్పడటంతో తండ్రి సురబోయిన సత్యారావు, తమ్ముడు సురబోయిన రవి తదితరులు లబోదిబోమంటూ విలపిస్తున్నారు. కాగా కుటుంబీకులు ఫిర్యాదుతో కొయ్యూరు సిఐ వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసునమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం నర్సీపట్నం తరలించారు. కాగా ఆర్థిక ఇబ్బందుల కారణంగానే కృష్ణారావు బలవన్మరణానికి పాల్పడిఉండవచ్చునని భావిస్తున్నట్టు కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త



సంకట హర చతుర్థి సందర్భంగా నక్కపల్లి వీవర్స్ కాలనీలో గణపతి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాచార్యులు శేషాచార్యులు గోపాలాచార్యులు అప్పలాచార్యులు, స్వామి వారికి విశేష పూజలు జరిపారు. పంచామృత అభిషేకం నూతన వస్త్రాలంకరణ చేశారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పాల్గొన్నారు.

# నేడు 'కాన్సర్'పై ప్రత్యేక వైద్యశిబిరం

## సద్వినియోగపర్చుకోండి - కంతారం వైద్యాధికారిణి డా.మజీదాబేగం



కొయ్యూరు, మే26, ప్రభాతవార్త

ఈనెల27న సోమవారం మండలంలోని కంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాలక్యాన్సర్ వ్యాధులపై ప్రత్యేకవైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు కంతారం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.మజీదాబేగం ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. వైఎస్‌జయమ్మ మెమోరియల్ ట్రస్టు వారిచే నిర్వహించనున్న ఈ క్యాన్సర్ వైద్యశిబిరానికి ప్రత్యేక వైద్యనిపుణులు విచ్చేయనున్నట్టు ఆమె వివరించారు. రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ లక్షణాలుగలవారు ఈ వైద్యశిబిరానికి విచ్చేసి వైద్యచికిత్స పొందాలన్నారు. క్యాన్సర్ ప్రమాదకారే అయినప్పటికీ ముందస్తు గుర్తింపుద్వారా ప్రాణాంతకం కాదని వైద్యాధికారిణి డా.మజీదాబేగం అన్నారు. ఈ సదవకాశాన్ని కంతారం, కొమ్మిక, బాలారం, బకులూరు, ఆడాకుల, ఆర్.కొత్తూరు పంచాయితీల ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# త్వరలో విశాఖజిల్లా గ్రామాల పర్యటన కమలానంద భారతి

విశాఖపట్నం,మే 24 ప్రభాతవార్త



దేవాలయ పరిరక్షణ ఉద్యమం లో భాగంగా ఇప్పటి వరకు 9వేల గ్రామాలు సందర్శించామని త్వరలో విశాఖ జిల్లాలోని అన్ని గ్రామాలు పర్యటించి అక్కడి దేవాలయాల పరిరక్షణకు, అభివృద్ధికి సూచనలు అందిస్తామని, విజయవాడ భువనేశ్వరీ పీఠం 6వ పీఠాధిపతి కమలానంద భారతి స్వామి అన్నారు. ఆదివారం విశాఖ నగరంలోని శంకర మఠంలో వివిధ అర్చక పురోహిత సంఘాలు, దేవాలయం నిర్వహణ కమిటీలవారిని ఉద్దేశించి ఆయన అనుగ్రహ భాషణం చేశారు. ఆంధ్రరాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా వారు దేవాలయాల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. సంఘంలో ప్రతి వృత్తికి ,కులానికి అనుసంధానించి దేవాలయ వ్యవస్థ నిర్మితమైందని అనేక మందికి ఉపాధి కల్పించే ఏకైక వ్యవస్థ హిందూ దేవాలయలోనే ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారైనా గుడికి వెళ్ళాలని ధార్మిక వ్యవస్థను అనేక రకాలుగా ప్రోత్సహించాలని ఆయన హితవు పలికారు. వివిధ దేవాలయాల నిర్వాహకులు తమ సమస్యల్ని, సందేహాలను స్వామివారికి తెలిపి, పరిష్కారం తెలుసుకున్నారు. అనంతరం శంకర మఠం కార్యదర్శి తల్లాప్రగడ అచ్చుత రామయ్యతో సహా 15 సంఘాల ప్రతినిధులు కమలానంద భారతి స్వామిని శాలువాలు, దండలతో సత్కరించారు. శంకర మఠం వేద విద్యార్థులు, భజనలు నేర్చుకుంటున్న బాలబాలకలు తమ విద్వత్తును ప్రదర్శించారు.

# తగదాలకు, అల్లర్లకు పాల్పడితే తాటతీస్తాం

## రౌడీషటర్లు కౌన్సిలింగ్‌లో ఎస్.ఐ. వై. కృష్ణ



ఆరిలోవ, మే 26, ప్రభాతవార్త

జూన్ 4వ తేదిన కౌటింగ్ సమయంలో ఎవరైన తగదాలు, అల్లర్లకు పాల్పడితే తాటతీస్తామని ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. వై. కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆరిలోవ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో రౌడీషీటర్లుకు కౌన్సి లింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి జూన్ 4వ తేదిన కౌంటింగ్ పూర్తి అయి ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంలో నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ నాయకులతో కలిసి గొడవలు, అల్లర్తకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# మామిడి ఫలాలతో అష్టోత్తర శతనామార్చన

జగదాంబ, మే 26, ప్రభాతవార్త

జాతీయ రహదారి పక్క గల శ్రీలక్ష్మి వినాయక స్వామివారి ఆలయంలో అర్చకులు శ్రీబాలానంద శివాచార్య స్వామివారు శైవాగమ సాంప్రదాయ ంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీలక్ష్మీ గణపతిహోమము, పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి 108 మామిడి ఫలాలతో అష్టోత్తర శతనామార్చన ఘనంగా నిర్వహించారు. తదుపరి ధూపదీప నైవేద్యమ, మంత్రపుష్పము స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ సంగీత విద్వాంసులు పారుపల్లి సత్యనారాయణ, డిసిటిఓ వేణుగోపాల్ శ్రీగురు పాదుసేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

# బీచ్‌రోడ్డులో నేత్ర కేన్సర్‌పై అవగాహనా ర్యాలీ

జగదాంబ, మే 26, ప్రభాతవార్త

ఎల్‌విప్రసాద్ ది ఇనిస్టిట్యూట్ వారి వైటాథాన్ 3వ ఎడిషన్ పరుగు కార్యక్రమాన్ని రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ జయించిన మాస్టర్ వనుము చంద్రశేఖర్, అర్జున్ అవార్డుగ్రహీత సీరా జయరామ్ స్థానిక ఆర్కేబీచ్‌వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ వైటోథాన్ కంటే క్యాన్సర్ అవగాహన కార్యక్రమం తొలుత హైదరాబాద్‌లో ప్రారంభించారు. తర్వాత ఇది విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ నగరాలలో కూడా నిర్వహిస్తున్నారు. ఇది మూడవ ఎడిషన్. స్థానిక బీచ్‌రోడ్డులోని కాళీమాత గుడి దగ్గర నుండి ఆదివారం ప్రారంభించారు. దీనిలో 3,5,10 కి.మీ క్యాటగిరీల్లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాధారణ ప్రజానీకం, వైజాగ్ రన్నర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇమేగా కాన్సర్ హాస్పిటల్, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సభ్యులతో సహా 350 మందికిపైగా పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ సందర్భంగా ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం క్యాంపస్ హెడ్ డాక్టర్ వీరేందర్ సచ్‌దేవా మాట్లాడుతూ తల్లిదండ్రులు, సంరక్షకులు, సమాజం పిల్లల్లో కంటి క్యాన్సర్ సాధారణ లక్షణాల గురించి తెలుసుకోవడం, సకాలంలో వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. రెటినోబ్లాసోమ్టాను ముందస్తుగా గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చునని, ప్రతి ఒక్కరు ఈ లక్షణాల గురించి కుటుంబం, స్నేహితులతో మాట్లాడి అవగాహన కల్పించాలని సూచించారు.

# 1360 క్వింటాళ్ళ వరి విత్తనాలకు ప్రతిపాదనలు

## వారంలో రైతులకు ఇచ్చే ఏర్పాటు : ఏఓ పెరవలి రమేష్ నాయుడు




రాజవొమ్మంగి, మే 26, ప్రభాతవార్త

మండలంలో రైతులకు ఖరీఫ్‌సాగులో వరినారుమళ్ళ పెంపకానికి అవసరమైన ఐదు రకాలు వరి విత్తనాలకు కలిపి 1360.10 క్వింటాళ్ళు అవసరమని ఉన్నతస్థాయికి అధికారులకు ప్రతిపాదనలను పంపామని మండల వ్యవసాయా ధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. వారం రోజులు విత్తనాలు రైతులకు అందుబాటుల్లో ఉంటాయన్నారు. 16 రైతుబరోసా కేంద్రాల్లో పరిధిలో గల రైతులకు వారి సమీపంలో విత్తనాలను అందించాలనే లక్ష్యంతో జెడ్డంగి, రాజవొమ్మంగి, కొమరాపురం గ్రామాల్లో గల రైతు బరోసా కేంద్రాల్లో విత్తన విక్రయాలు జరుగుతాయన్నారు. విత్తన రకాలను వివరించారు. యంటియు 1061 రకం 635.50 క్వింటాళ్ళు, యంటియు 1318 రకం 336 క్వింటాళ్ళు, యంటియు 1121 రకం 100 క్వింటాళ్ళు, నెల్లూరు సన్నాలు రకం 52 క్వింటాళ్ళు, యం.టియు 1064 రకం 236.50 క్వింటాళ్ళ విత్తనాలు రానున్నా యన్నారు. ఎన్నికల కోడ్ అయిన పిదప విత్తనాలకు రిజిస్ట్రేషన్ కార్యక్రమంజరుగుతుందన్నారు.

## చాపరాయి జలపాతం వద్ద పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ రూరల్, మే 26, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద మైదాన ప్రాంతానికి చెందిన పర్యాటకులు భారీ సంఖ్యలో ఆదివారం తల్లి రావడంతో చాపరాయి జలపాతం పర్యాటకుల సందడితో ఆదివారం కళకళలాడింది. దీంతో పర్యాటకులు చాపరాయిజల జలపాతంలో స్నానాలు చేస్తూ కుటుంబ సమేతంగా సందడి చేశారు. విద్యార్థులకు సెలవు దినాలు కావడంతో పెద్ద సంఖ్యలు విద్యార్థిని విద్యార్థులు పర్యటక ప్రాంతాలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి తరలివచ్చారు. దీంతో పర్యాటకలు కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపి ఆయా పర్యటకులు సంతోషాన్ని వ్యక్తపరుస్తారు. ఈ సందర్భంగా పర్యాటకులు మాట్లాడుతూ గిరిజన పర్యాటక ప్రాంతం చల్లని వాతావరణం నాకు ఎంతో ఉల్లాసంగా ఉందని వారు కొనియాడారు. అదృష్టం ఉంటే ఈ గిరిజన ప్రాంతంలో నివసిస్తే ఎంతో చల్లదనాన్ని దోచుకుంటామని పలువురు పర్యటకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ నూకాంబిక ఆలయం

అనకాపల్లి, మే 26, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లిలో గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు కావటంతో అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. చెమటలు కక్కుతూ క్యూలైన్‌లో ఉన్న భక్తులకు దేవస్థానం వారు త్రాగునీటిని సరఫరా చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## ఇంటింటా భగవద్గీత ప్రచారం

అనకాపల్లి/మునగపాక మే 26, ప్రభాతవార్త



భగవద్గీత సారాంశాన్ని అందరికీ తెలిజెప్పాలనే ఉద్దేశ్యంతో తోటాడలోని శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా భగవద్గీత పేరిట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గవర్ల అనకాపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. గత నాలుగు నెలలుగా భగవద్గీత శ్లోకాల కంఠస్థ శిక్షణ కార్యక్రమంలో పరిసర గ్రామాల చిన్నారులు, పెద్దలు పాల్గొంటున్న విషయాన్ని తెలియజేస్తూ ఆసక్తి ఉన్న వారిని శిక్షణ తరగతులకు పంపేల ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషమ్న కుమార్ సారథ్యంలో ట్రస్టు సభ్యులు బృందాలుగా ఏర్పడి కరపత్రాలను పంచిపెట్టారు. ప్రతి ఆదివారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు భగవద్గీత తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు భగవద్గీత ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

## వైసీపీ గెలుపే లక్ష్యం : మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు

డుంబ్రిగుడ రూరల్, మే 26, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు ధీమ వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్ములు చేసిన సంక్షేమ పథకాలే రెండోసారి ముఖ్యమంత్రిగా చేస్తుందని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన ఘనత ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు. అరకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మచ్చ్య లింగం, ఎంపీ అభ్యర్థి తనుజరాణి అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమ వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బాగా సింహాచలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

యలమంచిలి, మే 26, ప్రభాతవార్త



యలమంచిలి ప్రభుత్వ గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలిశారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 1991-1994 సంవత్సరానికి డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ ఆత్మీయకలయిక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకునే రోజుల్లో మధుర స్మృతులను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. 1991-1994 మధ్యలో డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు వేరువేరు ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారందరూ ఇక్కడ చదువుకున్న స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్ల కొండబాబు, అరిపాక శీను థామస్ విద్యార్థ, నాగేశ్వరరావు, వెంకట్రావు జోగి శ్రీను అప్పలనాయుడు, అరుణకుమారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కథలు ఊహాశక్తిని పెంచుతాయి

గాజువాక, మే 26, ప్రభాతవార్త



కథలు చదవడం వల్ల ఊహాశక్తి పెరుగుతుందని, భాష, భావవ్యక్తీకరణ స్పష్టంగా ఉంటాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం ఆమె ప్రసంగిస్తూ కథలు ఆలోచనలు విస్తృత పరుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక కథను చదివి, దానిని అందరికీ తెలిపారు. పినిశెట్టి పాపయ్య, ఆకయం, అరిబియన్ నైట్స్ కథలు, చందమామ కథలు మొదలైన వాటిపై చర్చ జరిగింది. అంతకు ముందు కళాకృతుల తయారీలో భాగంగా వాల్ డెకరేషన్‌ను జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి ఆధ్వర్యంలో చిన్నారులు తయారు చేశారు. ఆదివారం ఆయిన సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు. గత 50సం.గా గ్రంథాలయాలకు వెళ్లి వివిధ పుస్తకాలను చదివిన సీనియర్ పాఠకులు మరియు రచయిత శ్రీ సత్తిరాజు గ్రంథాలయానికి తన అనుభవాలను తెలిపారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ సమన్వయ చేశారు.

## మాంసం దుకాణాలను తనిఖీలు నిర్వహించిన లీగల్ మెట్రాలాజీ

పాడేరు,మే26,ప్రభాతవార్త



వినియోగదారుల నుంచి వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు మండలంలో పరిశీలకులు, లీగల్ మెట్రాలాజీ పాడేరు సర్కిల్ పట్నం డీ.అనురాధ వారి సిబ్బందితో కలిసి చికెన్, మటన్, చేపల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తూకాల్లో తేడాలు, సీలు లేని కాటాలపై 10 కేసులు నమోదు చేశారు. సంతలో ధర్మ కాటా పెట్టి వినియోగదారులు తాము కొనుగోలు చేసిన నిత్యావసర వస్తువులు, కాయగూరలు సరైన తూకం వచ్చాయో లేదో ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యాపారస్తులు తూకాల్లో ఎటువంటి మోసాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## మాధవధార ఉడా కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మాధవధార, మే 26, ప్రభాతవార్త



మాధవధార ఉడా కాలనీలో గల మాధవధార ఉడా కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2024-26వ సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యినట్లు ఎన్నికల అధికారి నడింపల్లి సూర్యనారాయణ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఎడవ తేది నాడు మాధవధార ఉడా కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు సంబందించిన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా ఎన్నికలకు సంబంధించి ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక చేసేందుకై ఈ నెల 24వ తేదీనాడు కాలనీ వాసులు మొగ్గు చూపారని ఎన్నికల అధికారి తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా బి.గోపాల్ రాజు, ఉపాధ్యక్షులుగా ఎమ్‌వికెఎస్ సూర్య నారాయణ మూర్తి, ఎన్.చంద్రశేఖర్, పి.చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శిగా డి.ఎస్.వీరభద్రరావు, ఉప కార్య దర్శిగా పి.రవి కుమార్, వి.లక్ష్మి నారాయణ, ఎన్‌విఎస్ రామకృష్ణ, కోశాధికారిగా కె.శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా బి.బలరాం, పి.పూర్ణచంద్రరావు, ఆర్.శ్రీనివాస్ రావు, ఆర్.శ్రీనివాస్, ఎంజిఎస్ భాస్కర్ రాజు, సిహెచ్ విష్ణు వర్ధన రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికీ పాటుపడతామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్‌కు సంబంధించి ఎన్నికల విష యమై న్యాయస్థానంలో కేసు నడుస్తుందని విలేకర్లు ప్రశ్నించగా అసోసియేషన్ బైలా ప్రకారం ఎన్నికల నిర్వహించాలని కోర్ట్ వారిని సంప్రదించడం జరిగిందని,ప్రస్తుతం ఎన్నికలు ఏకగ్రీవం అవ్వడంతో వారు కేసును ఉపసంహారించుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులుగా బి.గోపాల్ రాజు తెలిపారు.

## వాకర్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన!

మురళీనగర్, మే26, ప్రభాతవార్త



ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ సౌజన్యంతో మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డా.పితాని రమా దేవి, వై.శ్రీవాణిలు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం, కలుషిత ఆహారం, ఆరోగ్య సమస్యలతో చిన్నారులలో 15 నుండి 20% వరకు కంటి సమస్యలు పెరిగాయని, 2050 నాటికి ప్రపంచ జనాభాలో 90 శాతం వరకు కంటి సమస్యలు తీవ్రతరం అవుతాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. రక్తపోటు, మధుమేహ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే నేత్రాలు, కిడ్నీలపై ప్రభావం చూపిస్తాయన్నారు. వంశపారం పర్యంగా వచ్చే గ్లకోమా (నీతి కాసుల వ్యాధి) ద్వారా కంటి చూపు పూర్తిగా పోతుందని, సకాలంలో గుర్తించి వైద్య సహాయం పొందగల్గితే ఆ ప్రభావం నుండి కొంతమేర మాత్రమే కంటి చూపుని కాపాడుకోగలమన్నారు. కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏసిఈ, సంబంధిత ఆహారం తీసుకోవాలని, టీవీ, మొబైల్, కంప్యూటర్ వంటివి ఎక్కువ సేపు చూడడం వలన కంటి సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని, వీటిని మితంగా వాడాలన్నారు. కంటి వ్యాయామాలతో కంటి కండరాలు బలంగా మారి, రక్త ప్రసరణ మెరుగు పడుతుందని డా.రమాదేవి, డా.శ్రీవాణి పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్ డా.అరవింద్ మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చెయ్యాలని,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కనీసం 8 గ్లాసులు నీరు త్రాగాలని, ఏడెనిమిది గంటల నిద్ర అవసరమని, ఆరునెలల కోసారైనా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం మంచిదన్నారు. ఈ శిబిరంలో సుమారు 194 మంది పాల్గొని మధుమేహం, రక్తపోటు పరీక్షలను చేయించుకోగా, వీరిలో 136 మంది గుండెకు సంబంధిత ఈసీజీ, 98 మంది కంటి పరీక్షలను చేయించుకొని వైద్య సలహాలను పొందారు. ఈ శిబిరంలో పూర్వాధ్యక్షులు నిమ్మగడ్డ బుచ్చయ్య, సీహెచ్.కృష్ణమూర్తి, కె.ద్వారకానాథ్, పూర్వధ్యక్షులు సత్తి సునీల్ రెడ్డి, అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరాజు వైద్యులను, వైద్య సహాయక బృందం శివ ప్రసాద్, నగేష్, నిర్మల, అనిత, మణి, శివాని, రోహిణిలను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కాగా వైద్య శిబిరం ఏర్పాట్లను సంయుక్త కార్యదర్శి చొల్లంగి ప్రసాదరావు, జాలీ వాకర్ ఎన్.ప్రకాశరావు కార్యవర్గ సభ్యులు రోణంకి నాగేశ్వరరావు, టి.వి.రమణ పర్యవేక్షించగా ఏ.వి.సుబ్బారావు, బోర్డు సభ్యులు వడ్డాది అప్పారావు,వై.దేముడు, ఎస్.శ్రీనివాసరావు,కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ పాల్గొని వైద్య సిబ్బందికి పుస్తకాలు పంపిణి చేశారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో చిన్నారుల నోట తెలుగు పద్యాలు

నక్కపల్లి, మే 26, ప్రభాతవార్త



రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు సి.హెచ్.సతీష్ పిల్లలు తెలుగు భాషపై మక్కువ పెంచుకుని ధారణ శక్తిని పెంపొందిచుకోవాలని తద్వారా ఏకాగ్రత పద్య పఠనంతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు చొప్పా సతీష్ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు తెలుగు పద్యపఠనంపై శిక్షణలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు చొప్పా సతీష్ చిన్నారులకు పద్య పఠన పోటీలు నిర్వహిం చారు. చిన్నారులు తెలుగుభాష గొప్పదనాన్ని వివరించే పలు పద్యాలను అవలీలగా వినిపించి ఆకట్టు కున్నారు. పద్య పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం కట్టా హేమ, ద్వితీయ స్థానం గాలి రేష్మాంబిక, తృతీయ స్థానం గట్టెంపూజిత గెలుపొందారు. ఈ కార్యక్ర మంలో సచివాలయం కార్యదర్శి దొంగల నూకరాజు, సిబ్బంది, ఎ.రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వంతాల కేశవరావు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి

### ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస డిమాండ్

పాడేరు, మే 26, ప్రభాతవార్త



మృతి చెందిన ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ పాంగి కేశవరావు కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస డిమాండ్ చేశారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సమావేశంలో మృతి చెందిన పాంగీ కేశవరావు పెద్ద కర్మకు సంఘం నుండి రూ.12,500 కేశవరావు తండ్రి, అన్నయ్యకు ఆర్థిక సహకారంను ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సంఘం నాయకులు మర్రి చిట్టి బాబు, శ్రీను, సర్బ నాయుడు, కుమారితో కలిసి ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస అందించారు. అనంతరం పి.అప్పల నరస మాట్లాడుతూ గత 05సం.లు ఆదివాసీ తెగల చిన్నారులకు మాతృ భాష విద్య బోధించారు. అరకొర వేతనాలతో రెగ్యులర్‌గా విధులు నిర్వహించారు. జీతాల పెంపు కోసం ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం సుదీర్ఘ పోరాటం సాగించిందని అయిన ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. పాంగి కేశవరావు ఇటీవల కాలంలో కె.జి. హెచ్‌లో మృతి చెందారు. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న కేశవరావు వైద్యం కోసం కె.జి.హెచ్‌లో వెళ్ళగా సరిపడ రక్తం అందించలేదని, మెరుగైన చికిత్స కూడ అందలేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు ఎక్కువయ్యిందని, బాధితులకు రక్త మార్పిడి, వైద్యం సహాయం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కె.జి.హెచ్‌లో పాడేరు జనరల్ ఆసుపత్రిలో కూడ సెకిల్ సెల్ ఎనీమియా బాధితులకు ప్రత్యేక వైద్యం సహాయం అందించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మృతి చెందిన ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ పాంగి కేశవరావు కుటుంబానికి 5లక్షల ఆర్థిక సాయం, భూమి, ఇల్లుతో పాటూ ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ పోస్టు ను అతన్ని కుటుంబ సభ్యులతోనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యం మంది పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్డిపల్లి జెడ్‌పిహెచ్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

భీమునిపట్నం, మే 26, ప్రభాతవార్త



పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక విజయనగరంలోని హెూటల్‌లో ఘనంగా జరిగింది. పాఠశాలను విడిచి 35ఏళ్ల అనంతరం మిత్రులందరూ కలవడంతో ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాలతో పాటు వారి కుటుంబాల గురించి పిల్లల చదువులు, ఉద్యోగాల గురించి చర్చించుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. తాము చదివినప్పుడు బోధించిన ఉపాధ్యాయులను స్మరణకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి అప్పల వెంకట రామారావు, కశిరెడ్డి బాలాజీ, కాళ్ళ గోపీనాథ్, రెడ్డిపల్లి గోవిందారావు, గండి వెంకటరావు, తాలాడ పద్దు, బుగత బుజ్జి, ఎస్‌కేఎస్ ప్రసాద్, నిమ్మకాయల ఆదియ్య, తిర్నెడ్డి అప్పలరాజు, జంకల అప్పలరాజు, వడ్డాది శ్రీను, అవనాపు దేవుడు, సుంకర ఇందిర, రెడ్డిపల్లి బాల సరస్వతి, సుంకర హిమవతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై ఒంగోలులో మృతిచెందిన పరదానిపుట్టు యువకుడు వంతల పూర్ణారావు

పాడేరు, మే26, ప్రభాతవార్త



ఉపాధి కూలీ పనులకు వెళ్లి విద్యుత్ షాక్ గురై మృతిచెందిన పెదబయలు మండలంలో పరదానిపుట్ గ్రామానికి చెందిన వంతల పూర్ణారావు (25) మృతి చెందాడు. తల్లిదండ్రులు లేని నిరుద్యోగి ఈనెల జరిగిన ఎన్నికల పోలింగ్‌లో తన ఓటు హక్కు వినియోగించుకొని ఉపాధి కూలిపనులకు గాను ఒంగోలు చేపల చెరువులో 18న వెళ్లాడని ఇంతలో విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు సమాచారం రావడంతో పారదానిపుట్ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సమాచారం అందుకున్న మృతుడు సోదరుడు, గ్రామయువత హుటాహుటిన ఒంగోలు బయలుదేరినట్లు పరదాముపుట్టు గ్రామస్తుడు కూడా కొండలరావు ఆదివారం తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఒంగోలు నుండి మృతదేహం స్వంత గ్రామానికి రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మెదడుకు ముప్పు- స్కిజో ఫ్రీనియా వ్యాధిపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు

పీఎం పాలెం, మే 26, ప్రభాతవార్త



స్కిజొ ఫ్రీనియా మెదడుకు సంబంధించిన తీవ్రమైన మానసిక వ్యాధి. ఇది స్త్రీ పురుషులు ఇద్దరికీ వస్తుంది. ముఖ్యంగా 16 నుండి 30 సం.ల మధ్యలో వస్తుంది. పురుషులకు చిన్న వయసులోనే వచ్చే అవకాశం ఉంది. దీనికి వైద్యం ట్రీట్‌మెంట్ అవసరము, ఇందులో దీర్ఘ కాలం ఇంచుమించు రెండు సంవత్సరాలు మందులు వాడాలి. ఇందులో ముఖ్యంగా ఆలోచనలు భావోద్వేగాలకు ఆటంకం కలగ డము, కనిపిస్తుంది. లక్షణాలు ఏమనగా లేనివి ఉన్నట్లు ఊహించు కోవడం, అనుమానాలు, దీని మీద అవగాహన లేకపోవడం, ఒంటరిగా ఉండి నలుగురితో కలవలేకపోవడం, అందరూ తన గురించే మాట్లాడుతున్నారని ఊహించుకోవడం, ఆత్మహత్య ప్రయత్నం, ఎటువంటి స్పందన లేకుండా ఉండడం, జ్ఞాపకశక్తి లోపించడము, తనను ఎవరో బెదిరిస్తున్నారు తిడుతున్నారని అనడం, అనుమానం ఉన్న వారిపై దాడి చేయడము, వాడికి ఏమో చెవుల్లో మాటలు వినపడుతున్నాయని చెప్పడం, ఎక్కువగా ఆసందర్భంగా మాట్లాడడం, భోజనంలో విషం కలిపారని అనడం, శరీరం మీద ఏదో పాకినట్టు ఉందన్న అనడం, కళ్ళ ముందు ఏమీ లేకుండా వాళ్లకు ఏదో కనిపిస్తుంది, ఈ లక్షణాల్ని గ్రామాలలో చేతబడి అని నీ మూఢ నమ్మకాలతో ఉండటం, మొదలైనవి కారణాలు ఏమనగా కచ్చితంగా కారణం అంటూ తెలియదు, కానీ మెదడులోని న్యూరో ట్రాన్స్‌మీటర్ అసమతుల్యత వలన, డోపమైన్ అనే న్యూరో ట్రాన్స్ మీటర్ అతిగా స్పందించడం వలన నరాలు అధిక స్పందించి ఈ లక్షణాలు కనబడతాయి, జన్యుపరమైన కారణాల వలన కుటుంబంలో ఒక్కరికి ఉంటే 8 నుండి 10 శాతం కుటుంబంలో ఇద్దరికి ఉంటే 20 నుండి 30% ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంది. వైద్యం ఏమనగా ఈ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించి చికిత్స చేస్తే ఇదేం ప్రాణాంతకమైన వ్యాధి కాదు. కాకపోతే మందులు దీర్ఘకాలం వాడాలి చాలామంది మందులు ఒకరోజు వేసి మరొక రోజు వేయకపోవడం అలా చేస్తుంటారు, కచ్చితంగా మానసిక వ్యాధి నిపుణుల పర్యవేక్షణలో ఉండాలి. కనుకనే ప్రతి సంవత్సరం ఈ స్కిజో ఫ్రీనియా వ్యాధిపై అవగాహన కొరకు జబ్బు పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడానికి ఈ జబ్బు ఉందంటే చుట్టుపక్కల వాళ్ళు ఏమి అనుకుంటారేమోనని వైద్యం ఇప్పించకపోవడం వలన ఈ స్కిజ్ ఫ్రినియవ్యాధి ముదురుతోంది. ఈ స్కిజో ఫ్రీనియా దినము జరుపుతున్నారని ప్రజలలో పూర్తి అవగాహనకు, ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్, విశాఖ జిల్లా, సామాజిక ప్రజా వైద్యులు, డా.కుప్పిలి సురేష్‌బాబు సమాజ సేవలో భాగంగా పూర్తిగా ఈ వ్యాధిపై అల్లిపురంలో జరిగిన అవగాహన శిబిరంలో అవగాహన కలిగించారు.

## డ్రంక్ డ్రైవర్లకు బెండు తీస్తున్నారు

### విశాఖలో విస్తృతంగా స్పెషల్ డ్రైవ్ -75 బృందాలతో తనిఖీలు -383 మందిపై కేసులు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమా దాలలో కారకులలో ఒకరైన డ్రంక్ డ్రైవర్లకు పోలీసులు బెండు తీస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ధ్యేయంగా పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్, జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు నగరంలో డ్రంక్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవించి అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని మందు బాబులకు హితవు పలుకుతున్నారు. నగరంలో శుక్రవారం రాత్రి నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి, త్రాగి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసిన విషయం విధితమే. ఈ మేరకు శనివారం నగరంలో జోన్-1 జోన్-2 పరిధిలో 75 బృందాలను ఏర్పాటు చేసి నగరంలో పలు ప్రదేశాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 383 మందిపై కేసులు నమోదు చేశారు. అందులో జోన్-1 పరిధిలో 17 ఫోర్ వీలర్స్, 148 టూ వీలర్స్, 17 ఆటోలు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా జోన్-2 పరిధిలో 175 టూ వీలర్స్, 10 ఆటోలు, 14 ఫోర్ వీలర్స్, ఒక కమర్షియల్ వాహన దారులపై కేసులు నమోదు చేశారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని సీపీ రవిశంకర్ సూచించారు. వాహనదారులు, వాహనాలు నడిపినప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు, పాదచారుల భద్రత కాపాడాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీపీ రవిశంకర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి మారుమూల పోలీస్ స్టేషన్‌లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : సుప్రీంకోర్టు

భీమునిపట్నం, మే 26, ప్రభాతవార్త



దేశంలో అన్ని కేంద్ర పాలిత ప్రాంతాలలో రాష్ట్రాలలోనూ ప్రతి మారుమూల పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు తక్షణమే ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శిలను ఆదేశించింది ఫ్రెండ్లీ పోలీస్ అని చెప్పిన సామాన్యులకు పోలీస్ స్టేషన్లో దారుణమైన అనుభవాలు ఎదురవుతున్నాయని రాజకీయంగా ఆర్థికంగా ఉన్నవారికి పోలీసులు కొమ్ము కాస్తూ సామాన్య ప్రజలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపణలు పోవటం లేదు కొన్ని పోలీస్ స్టేషన్లో సెటిల్‌మెంట్లు లాక్ అప్ డెత్‌లు అక్రమ వసూళ్లు అండగా దండగా ఉంటున్నాయని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఆ వ్యవస్థ పైన నమ్మకం లేకుండా పోతుందని కొన్ని పోలీస్ స్టేషన్లోనైతే చెప్పలేని ఘోరాలు జరుగుతున్నాయని, అందుచే సామాన్య ప్రజలకు పారదర్శకంగా స్టేషన్లో న్యాయం జరగాలంటే అక్కడ జరుగుతున్న తతంగం అంతయు సీసీ కెమెరా లాలో నిర్లిప్తం అవుతుందని తద్వారా సామాన్యులకు న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు జూలు విదిలించింది దీనికి సంబంధించిన పనులు ఎంతవరకు వచ్చాయో ప్రతి విషయాన్ని సమాచారాన్ని చేరవేయాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.

## ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లిమెంటరీ పరీక్ష రుసుం గడువు పెంచాలి

### విద్యార్థుల తల్లిదండ్రులు వినతి

భీమునపట్నం, మే 26, ప్రభాతవార్త

జూన్ ఒకటి తారికు నుండి ప్రారంభం కానున్న ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ ఫీజు గడువు ముగియడంతో అనేక మంది సకాలంలో చెల్లించని కారణాన ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోతున్నారని విద్యార్థులు వాళ్ల తల్లిదండ్రులు వాపోతున్నారు. పరీక్షలకు ఇంకా తగు సమయం ఉన్నందున అధికారులు దయచేసి పునః పరిశీలన చేసి మరొక కొంత సమయం గడువు ఇప్పించవలసిందిగా విలువైన విద్యా సంవత్సరాన్ని కాపాడుకునేందుకు సహాయపడవలసిందిగా విద్యార్థులు, వాళ్ల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పీ.ఎం.ఈ.జీ.పి.పథకం.. తెలుకుల కుటుంబాలకు వరం

### 200 కుటుంబాలకు మెరుగుపడిన ఉపాధి

భీమునిపట్నం, మే 26, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపి) పథకం తెలుకుల కుటుంబాలకు వరంగా మారింది. వారి కులవృత్తి అయిన గానుగ నూనె మిల్లులను పెట్టుకోవడానికి సబ్సిడీతో కూడుకున్న రుణాలు మంజూరయ్యి ఆయిల్ మిల్లు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి మార్గం సుగమం అయ్యింది. దీనికి సంబంధించి విశాఖపట్నం జిల్లాలో తెలుకుల కులం సామాజిక వర్గానికి చెందిన చాలామంది కులవృత్తిని పునరుద్ధరించుకుంటూ అన్ని గ్రామాలలో ఆయిల్ మిల్లులను ప్రారంభించుకుంటున్నారు. తెలుకుల సామాజిక వర్గం ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా తగరపువలస తెలుకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జామి అప్పలరాజు ప్రత్యేక బాధ్యత తీసుకొని తెలుకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలరుణంతోపాటు 3,50,000 సబ్సిడీని కూడా మంజూరు చేయించారు. వీటి ద్వారా ఏర్పాటైన నూనె మిల్లులు వ్యాపార అభివృద్ధి చెందేలా మరో కేంద్ర ప్రభుత్వ పథకమైన క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా ఒక మెగా ఆయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తూ 200 మందికి ప్రత్యక్ష ఉపాధి మెరుగుపడేలా తెలుకుల సామాజిక వర్గం పరంగా జామి అప్పలరాజు కృషి చేస్తున్నారు. ఇందుకుగాను ముందుగా అఖిల గాండ్ల తెలికుల, దేవ తెలికుల లోన్ సర్వీసెస్ అనే సంస్థను స్థాపించి ఆయిల్ మిల్లులను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయిల్ మిల్లర్స్ క్లస్టర్ అసోసియేషన్ పేరుతో మరో సంస్థను ప్రారంభించి గానుగుల దగ్గర తయారయ్యే అన్ని రకాల నూనెలను ఇతర ప్రాంతాలకు సప్లై అయ్యేలా 200 మందికి ఒక ఉపాధి మార్గాన్ని చూపించారు. తెలుకుల సామాజిక వర్గం ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న జామి అప్పలరాజును రాష్ట్రస్థాయి, వివిధ జిల్లాల నాయకులు అభినందిస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం



శృంగవరపుకోట, మే 26, ప్రభాతవార్త

జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ నెల 4వ తేదీన వెలువడుతున్న ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఆ రోజున ఎటువంటి ర్యాలీలు ఊరేగింపులకు అనుమతి లేదని ఎస్.కోట అర్బన్ సి.ఐ మురళీరావు తెలిపారు. ఎస్.కోట పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో సైతం ర్యాలీలు ఊరేగింపులతో పాటు సంబరాలు, బాణాసంచా కాల్చడం కూడా నిషేధమన్నారు. అలాగే ఎన్నికల కోడ్ అమల్లో ఉందని సభలు, సమావేశాలు కూడా నిర్వహించకూడదని ఇక బెట్టింగ్‌లపై కూడా గట్టి నిఘా పెట్టామన్నారు. ఎవరైనా ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించినా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## 10వ రోజుకు చేరిన జిందాల్ కార్మికుల దీక్షలు

కొత్తవలస, మే 26, ప్రభాతవార్త

మండలంలోని జిందాల్ కర్మాగారం లాకౌట్‌ను వెంటనే ఎత్తి వేయాలని టిఎన్‌టియుసి అధ్యక్షుడు పొలమరశెట్టి రాజన్న అన్నారు. ఆదివారం దర్నా చేస్తున్న కార్మికులను సంఘీభావంగా టెంట్‌లో కూర్చొని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కార్మికులు కంపెనీని నమ్ముకుని ఉన్నారన్నారు. కార్మికులకు ఉపాధి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి కార్మికులు పిల్ల అప్పలరాజు, నమ్మి చినబాబు, ప్రసాద్, బీమయ్య, సోములు, ఈశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

## 24 వాహనాలు సీజ్..



చీపురుపల్లి, మే 26, ప్రభాతవార్త

చీపురుపల్లి శివారులోని మెట్ట కాలనీలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్న పోలీస్ ఉన్నత అధికారుల సమాచారం మేరకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు ఆధ్వర్యంలో చీపురుపల్లి పోలీసులు విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ పేరుతో వాహనాలను తనిఖీ చేశారు. ప్రత్యేకించి ద్విచక్రవాహనాలు ఆటోలను తనిఖీ చేయగా 22 ద్విచక్రవాహనాలు రెండు ఆటోలకు సరైన రికార్డులు చూపించని కారణంగా పోలీసులు వాటిని సీజ్ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు మెట్టకాలనీ జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాల పట్ల చీపురుపల్లి పోలీసులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో పట్టుబడిన వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్.ఐ కె.కిరణ్ కుమార్ నాయుడు, గరివిడి ఎస్.ఐ దామోదరరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి



చీపురుపల్లి, మే 26, ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలుగా నిలవాలని స్థానిక అసియా సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ పిలుపునిచ్చారు. అసియా సేవా సంస్థ 19వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 21 మంది యువత పాల్గొని ఉచితంగా రక్త దానం చేశారు. వెదుళ్ళవలసకు చెందిన మన్నెపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు యువకులు స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అదేవిధంగా సీతమ్మ కాలేజి చెందిన యువకులు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో రక్తసేకరణ జరిపారు. ఈ కార్యక్రమంలో మానవీయత సత్యం సంస్థ అధ్యక్షుడు బీ.వి గోవిందరాజులు, మిత్ర సేవ సంఘం అధ్యక్షుడు గవిడి రామకృష్ణ అన్య సంస్థ సభ్యుడు పాల్గొన్నారు.

## మొండెంఖల్‌లో పోలీస్ కార్డెనెస్ సెర్చ్



కురుపాం, మే 26, ప్రభాతవార్త

మండలంలోని మొండెంఖల్ కార్డెనెస్ సెర్చ్ నీలకంఠపురం పోలీసులు నిర్వహించారచు. ఆదివారం మొండెంఖల్ గ్రామంలో పై అధికారులు ఉత్_ర్వులు ప్రకారం కార్డెనెస్ సెర్చ్ చేయడం జరిగింది. ఈ సెర్చ్‌లో భాగంగా ఎటువంటి పత్రాలు లేని ఒకటో, మూడు టూవీలర్స్‌ను సీజ్ చేయడం జరిగింది. అలాగే మొండెంఖల్లు ఎస్.సి వీధి వెనుక పొదల్లో పది లీటర్స్ నాటుసారాను గుర్తించి సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన నాలుగు వాహనాలపై పది లీటర్ల నాటుసారాపై నీలకంఠపురం పోలీస్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సెర్చ్‌కు ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, నీలకంఠాపురం ఎస్.ఐ నీలకంఠం, కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

రామభద్రపురం, మే 26, ప్రభాతవార్త

మండలంలో ఎండలు తీవ్రంగా ఉండటతో ప్రజలు వడదెబ్బకు గురి కావద్దని జాగ్రత్త పాటించాలని రామభద్రపురం వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దిలీప్‌కుమార ప్రజలకు సూచించారు. ప్రతిరోజు మంచినీళ్ళు, మజ్జిగ, కొబ్బరినీళ్ళు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కాటన్ దుస్తులు ధరించాలని ఆయన సూచించారు. వేసవిలో నలుపు వస్తువులు ధరించకూడదని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో హెల్_త సూపరిండెంట్ నడిమింటి వాసుదేవరావు పాల్గొన్నారు.

## బి.కాం డిగ్రీలో ప్రధమురాలిగా నిలిచిన హిమాని



నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగరపంచాయితీకి చెందిన నౌపడ హిమాని బికాం కంప్యూటర్ కోర్సు ఫైనల్ పరీక్షలో 8.65 సిజిపిఎ సాధించి ఆంధ్రయూనివర్శిటీ పరిధిలోని కళాశాలలకు ప్రదము రాలిగా నిలిచింది. హిమాని విజయనగరంలోని ఎజిఎల్ డిగ్రీ కళాశాలలో బి.కాం డిగ్రీ చదివింది.ఈమె రాష్ట్ర ఆర్అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు కుమార్తె.డిగ్రీ పరీక్షల్లో అత్యుత_మ ప్రతిభ కనబరిచిన హిమానిని నగర పంచాయితీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు,నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పూసపాటిరేగ ఎఎంసి చైర్‌పర్సన్ చిక్కాల అరుణకుమారి, కౌన్సిలర్ చిక్కాల సంతోష్‌కుమార్, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్ తదితరులు అభినందించారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట సమీపంలోని చిన్న అన్నవరంలో రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండప ఆవాహన, నవ కలశ స్నపన సహిత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలాగే మూల మంత్ర హోమాలు,పూర్ణాహుతి కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర వ్రహించారు. మద్యాహ్నం వేలాది మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి రమా, సత్యనారాయణ స్వామి వారి కళ్యాణోత్సశాన్ని వైభవంంగా నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్,కమటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### 33 సం.ల తర్వాత కలుసుకున్న 1990-91 బ్యాచ్ విద్యార్థులు



నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త

ఒకే పాఠశాలలో వారంతా 33 సంవత్సరాల క్రితం పదో తరగతి కలిసి చదువుకున్నారు. పదో తరగతి పూర్తయిన తర్వాత ఉన్నత చదవులకోసం, తర్వాత ఉద్యోగాల కోసం అన్వేషించి వారంతా వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు.ఇప్పుడు వారంతా అపూర్వ కలయిక వేదికగా కలుసుకున్నారు. వారిలో ఉప్పొంగిన ఆనందం వర్ణించలేనిది. ఒకరి యోగక్షేమాలు మరొకరు పరస్పరం తెలుసుకుని ఆనందభాష్పాలు రాల్చారు. కేరింతలు కొట్టారు. నృత్యం చేశారు. వివరాలు ఉన్నాయి. నెల్లిమర్లలోని సికెఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం విజయనగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో అపూర్వ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 33 ఏళ్ల తర్వాత వారంతా ఒకే సారి , ఒకే వేదికపై కలవడంతో వారంతా ఆనంద అనుభూతుల్ని పంచుకున్నారు. పాఠశాల దశను తలచుకుని ఆనాటి సంఘటలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నైతిక విలువలతో పాటు భారతీయ సాంప్రదాయ సంస్కృతిలను తమ పిల్లలకు నేర్పాలని సూచించారు. అదే విధంగా ప్రతి పండుగ యొక్క ప్రత్యేకతను పిల్లలను తెలియజేయాలని సూచించారు.

## కరాటే పోటీల్లో ఆదిత్య విద్యాలయం విద్యార్థులకు పతకాలు




నెల్లిమర్ల, మే 26, ప్రభాతవార్త

విజయనగరం రాజీవ్ క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి కెన్యూర్యు కరాటే చాంపియన్ షిప్ శిహ్యాన్ సుమర్ కోరాడ, కె.సంతోష్‌కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో నెల్లిమర్ల శ్రీ ఆదిత్య విద్యాలయం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీల్లో ఆదిత్య విద్యాలయం విద్యార్థులు పిట్టా దేవిశ్రీ గోల్డ్ మెడల్, వసాది భూమికా శ్రద్ధ రజయత పతకం సాధించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ వి,సూరిబాబు, ప్రిన్సిపాల్ అమృత, ఉపాధ్యాయులు అభినందించారు

## శిష్టకరణ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఉపాధి




గరివిడి, మే 26, ప్రభాతవార్త

మండలంఓలని డిఎఫ్ఎస్ ప్రాంతానికి చెందిన మానాపురం సాయిరాం అనే నిరుపేద కుటుంబానికి శిష్టకరణ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశం కల్పించింది. అదే ప్రాంతంలో కిరాణా దుకాణం ఏర్పాటు చేసి ఆ కుటుంబం ఆర్థిక చేయూతకి అవకాశం కల్పించి వారిలో కొత్త ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం అధ్యక్షుడు డి.వి కృష్ణారావు షాప్‌ని ప్రారంభించి ప్రసంగించారు. ఆర్థికంగా వెనుకబడిన శిష్ట కరణ సామాజికులకు ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం ద్వారా సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షుడు ఎం.పి గౌరీశ్వరరావు, కార్యదర్శి సురేష్, కోశాధికారి వాంద్రంగి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న డిప్యూటీ స్పీకర్ జన్మదినోత్సవం

విజయనగరం, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 26వ తేదీన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28వ తేదీన కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే పలు సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తియ్యాయన్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం స్థానిక సుజాత పంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో రక్త నిల్వల స్థాయి ఘనంగా తగ్గిందని స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్యశాఖ అధికారులు తెలియపరిచిన తరువాత వైసీపీ యువజన విద్యార్థి విభాగాల ప్రతినిదులు అధిక సంఖ్యలో రక్తాన్ని దానం ఇవ్వాడానికి ముందుకొచ్చారన్నారు. ప్రతి సంవత్సరం కోలగట్ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చేయూత లైబ్రరీలో వేసవి శిక్షణ తరగతులు



లక్కవరపుకోట, మే 26, ప్రభాతవార్త

మండలంలోని చేయూత లైబ్రరిలో ఉచిత వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొట్యాడ ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు చేయూత సంస్థ కార్యదర్శి అయిన గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహిస్తున్నారు. ఇలా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు ముమ్మన రమణ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. చేయూత సంస్థ ద్వారా గ్రామీణ విద్యార్థులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.

## కొండలను అక్రమంగా తవ్వేస్తున్నారు...!

### రూ.లక్షల్లో ఆర్జిస్తున్న అక్రమదారులు -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు!



ఆముదాలవలస, మే 26, ప్రభాతవార్త

ఆముదాలవలస మండలంలో కొండలను కొందరు అక్రమార్కులు పూర్తిగా తవ్వేసి అక్రమంగా తరలిస్తున్నారు. ఆముదాలవలస మండలంలోని సైలాడ రెవెన్యూ పరిధిలోని చిట్టివలస సమీపంలో కొండలు పూర్తిగా కరిగిపోతున్నాయి. కొందరు గుత్తేదారులు ఇష్టానుసారంగా వీటిని తవ్వేసి ట్రాక్టర్లతో తరలిస్తూ అధిక మొత్తంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. సైలాడ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 183లో 230 ఎకరాలకు పైగా కొండలు ఉన్నాయ. వీటిని సంగమేశ్వరస్వామి కొండలుగా పిలుస్తారు. గాజుల కొల్లివలస, సైలాడ, దివంజిపేట, చిట్టివలస ప్రాంతాల వరకు కొండలు విస్తరించి ఉన్నాయి. ఈ గ్రామాలకు అనుసరించి ఒక పక్క ఎర్ర కొండలు, మరోపక్క నల్లకొండలు ఉంటాయి. ఈ రెండు కొండలను గుత్తేదారులు జెసిబిలతో పట్టపగలు తవ్వేస్తున్నా అడిగే నాధుడు లేడని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఈ కొండను జగనన్న కాలనీకి పూర్తిగా తవ్వేసి లేఅవుట్‌కు వినియోగించి ఇతర ప్రాంతాల నుంచి తెచ్చినట్లు నమోదు చేసి బిల్లులు స్వాహా చేశారనే విమర్శలు ఉన్నాయి. ఈ కంకరకు విపరీతంగా గిరాకీ ఉండడంతో గుత్తేదారులు ఒక ట్రాక్టర్ లోడు మట్టి రూ.1800 పలుకుతుంది. ఈ మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ కొండ రూపురేఖలు లేకుండా గుత్తేదారులు చేశారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ కొండకు అనుసరించి సచివాలయం ఉన్నప్పటికి గుత్తేదారులు ఏ మాత్రం తగ్గడం లేదని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పట్లో శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఈ కొండను పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కాని ఈ కొండ నేడు పూర్తిగా రూపురేఖలు లేకుండా పోయిందని పరిసర ప్రాంత ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ కొండను తవ్వుతున్న ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కాలువలో జంగిల్ క్లియర్ చేసి శివారు గ్రామాలకు సాగునీరందించండి...

### జిల్లా కలెక్టర్‌ను కోరిన అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఖరీఫ్‌లో వరి సాగు చేసే రైతులకు వంశధార కాలువలో పూడికలు తొలగించి శివారు గ్రామాలకు, ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందించాలని టీడీపీ రాష్ట అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అత్యధిక ప్రజలు వ్యవసాయాధరిత జీవనం సాగిస్తున్నారని, జిల్లాలో వ్యవసాయం పూర్తిగా వంశధార ఎడమ కాలువ, దాని అనుబంధ కాలువలు మరమ్మతులకు నోచుకోక, జంగిల్ క్లియర్ చేయక నీరు ముందుకు సాగక శివారు గ్రామాల భూములకు సాగునీరందక పంట పొలాలు బీడు భూములుగా మరాయని తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి కాలువల్లో గుర్రపుడెక్కలను తొలగించాలన్నారు. వంశధార పరివాహక ప్రాంతం ఉన్న నరసన్నపేట, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లో తమరు వ్యవసాయ, వంశధార అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి స్థానిక రైతాంగాన్ని కూడా ఇందులో భాగస్వాములు చేసి శివారు భూములకు సాగునీరు అందించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాలో 13 ఎత్తిపోతల పథకాలు నిర్మించామని, గత ఏడాది జిల్లాలో సాగునీటి ఎద్దడి ఉన్నా పాలకుల చేత కాని తనం, అధికారుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ సరఫరాను సైతం నిలిపి వేసి నీటి సరఫరాకు విద్యుత్ సరఫరా చేశారని, దీంతో ఎత్తిపోతల పథకాల విద్యుత్ ఉపకరణాలు చోరీకి గురయ్యాయన్నారు. ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ముందుగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయశాఖ అధికారులకు అవసరమైన సూచనలు చేయాలని అచ్చెన్నాయుడు లేఖ ద్వారా కలెక్టర్ తెలిపారు.

## సెమ్స్ ఒలింపియాడ్‌లో సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థులు



సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్‌లో సంతబొమ్మాళి మండలం బోరుభద్ర జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ ఆదివారం తెలిపారు. కొన్ని విజేంద్ర జాతీయ స్థాయిలో 50వ ర్యాంకుతో రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని ఆయన ప్రశంసించారు. బూరి మనీష్‌కుమార్ రాష్ట్రస్థాయి 24వ ర్యాంకు, గన్నవరపు సూర్య రాష్ట్రస్థాయి 34వ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయంలో ఆటల పోటీలు



సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

సంతబొమ్మాళి శాఖా గ్రంథా లయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ అధికారి కె.రామ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థు లకు చదరంగం, క్యారమ్స్ ఆటలను ఆడించారు. ఈ సం దర్భంగా చదరంగంపై మెలకు వలను విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి కోరారు.

## 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి : ఆర్ఓ.



జలుమూరు/నరసన్నపేట, మే 26, ప్రభాతవార్త

నరసన్నపేట నియోజకవర్గంలో 21 రౌండ్లలో ఫలితం రావడానికి కౌంటింగ్ పూర్తవుతుందని ఆర్ఓ రామ్మోహనరావు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగియడంతో అందరూ కౌంటింగ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1,73,827 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో మహిళలు 88,189 మంది, పురుషులు 85,638 మంది ఓటు వేశారు. జూన్ 4న కౌంటింగ్ అని మొత్తం 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి అవుతుందని ఆర్ఓ రామ్మోహనరావు తెలిపారు.

## పూరీలో అచ్చెన్నాయుడును సన్మానించిన సంతబొమ్మాళి వాసులు



సంతబొమ్మాళి, మే 26, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును పూరీలో సంతబొమ్మాళి గ్రామానికి చెందిన తెలుగువాళ్లు ఆదివారం సన్మానించారు. అచ్చెన్నాయుడు తన మాతృమూర్తి కార్యక్రమం విషయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూరీ వెళ్లారు. పూరీలో నివాసం ఉంటున్న పద్మసాలి వర్గానికి చెందిన పలువరు అచ్చెన్న రాకను తెలుసుకుని ఆయన బస చేసిన చోటుకి వెళ్లారు. ఈ సందర్భంగా దోని శ్రీరాములు ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడు వారి సోదరులను ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎన్టీఆర్ స్మారక అవార్డుకు తండ్రి తనయుల ఎంపిక

ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త



హైదరాబాద్ శిఖరం ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ఎన్టిఆర్ 101వ జయంతి సందర్భంగా అందివ్వనున్న నందమూరి స్వర్ణనంది పురస్కారాలకు స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ (చిన్నా గురు స్వామి) గాత్రంలో డాన్స్ మాస్టర్ శృతి పట్నాయక్ నాట్యంలో ఎంపికయ్యారు. గత 15 ఏళ్లుగా నృత్యం చేస్తున్న బి గ్రేడ్ ఆర్టిస్ట్ శృతి పట్నాయక్‌తో పాటు సుమారు 2వేలుకు పైగా స్టేజ్ ప్రదర్శనలు ఇచ్చిన వెంకటేశ్వర పట్నాయక్‌కు ఈ నెల 28న నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలో అవార్డును అందివ్వనున్నారు.

## ఎఎన్‌పేటలో రెండు ద్విచక్ర వాహనాలు సీజ్



ఇచ్ఛాపురం, మే 26, ప్రభాతవార్త

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి ఎఎస్‌పేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మద్యం, బాణాసంచా, ఆయుధాలు అక్రమ నిల్వ లేకుండా ఉండేందుకు గాను సోదాలు చేపట్టారు. టౌన్ ఎస్సై వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గొడౌన్‌లలో తనిఖీలు చేశారు. ఎటువంటి పత్రాలు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అలాగే జరడా రోడ్డు జంక్షన్ వద్ద రూరల్ ఎస్సై ఎం.లక్ష్మణ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.

27-5pg10.qxd OK:27-5pg10.qxd 1/1/02 5:44 AM Page 1






**ఢిల్లీ:** భారత్ షట్లర్ పీవీ సింధు భారత్‌ను తీవ్ర నిరాశ పరిచింది. కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన మలేషియా మాస్టర్స్ ఫైనల్లో చైనాకు చెందిన వాంగ్ జి యి చేతిలో 21-16, 5-21, 16-21 తేడాతో పరాజయం పాలైంది. దీంతో రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెమీ ఫైనల్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్‌బమ్రుంగ్ ఫాన్‌పై కళ్లు చెదిరే స్మాష్‌లతో అలరించిన సింధు, ఫైనల్లో ఆ దూకుడు కనపరచ లేకపోయింది. హోరా హోరీగా సాగిన మొదటి గేమను వాంగ్ 21-16తో ముగించింది. అనంతరం రెండో గేమ్‌లో సింధు రెచ్చిపోయి ఆడింది. స్మాష్‌లు, రిటర్న్‌లతో వాంగ్ జిపై పూర్తి ఆధిపత్యం కనపరిచింది. దీంతో రెండో గేమ్ 5-21 తేడాతో సింధు వశం అయింది. అయితే చివరి గేమ్‌లో మాత్రం భారత్ షట్లర్ వెనుకబడి పోయింది. మూడవ గేమ్‌ను 16-21తో కోల్పోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.



## వరల్డ్ కప్ కోసం అమెరికాకు రోహిత్ టీమ్
### తొలి బృందంలో కెప్టెన్ తోపాటు 10 మంది

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా తొలి బృందం అమెరికా చేరుకుంది. ఈ బృందంలోని ప్లేయరున శనివారం రాత్రి ముంబాయి ఎయిర్ పోర్టులో ఫ్లైట్ ఎక్కారు. రోహిత్ శర్మతో పాటు, సూర్యకుమార్ యాదవ్, ఖలీల్ అహ్మద్, అక్షర్ పటేల్, శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబె అమెరికాకు చేరుకున్నారు. వీరితో పాటు టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా ఉన్నారు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజను ఆదివారంతో ముగియడంతో విరాట్ కోహ్లీతో పాటు, జైస్వాల్, శాంసన్ సంజూ, చహల్, రిజర్వ్ ప్లేయర్లు ఆవేశ్ ఖాన్, ఖలీల్ అమ్మద్, రింకూ సింగ్ నేడో, రేపో అమెరికాకు బయలు దేరనున్నారు. కాగా జూన్ 2 నుండి ప్రారంభమయ్యే టీ-20 వరల్డ్ కప్-2024కు అమెరికా, న్యూజిలాండ్ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా జూన్ 5న న్యూయార్క్‌లోని నవుసా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో ఆడనుంది. ఇదే నెల 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్న భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఇదే స్టేడియంలో హైవోల్టేజీ మ్యాచ్ జరనుంది.

## టి 20 సిరీస్‌లో వెస్టిండీస్ విధ్వంసం
### 16 పరుగుల తేడాతో సఫారీలపై విండీస్ విజయం



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభానికి ముందు టోర్నీ ఆతిథ్య దేశాల్లో ఒకటైన వెస్టిండీస్‌కు శుభ సూచకమైన విజయాన్ని చవిచూసింది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీ 20 సిరీస్‌ను వెస్టిండీస్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టైటిల్‌ను కైవసం చేసుకుంది. జమైకా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ 16 పరుగుల తేడాతో సఫారీలను చిత్తూ చేసి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 స్కోరు తేడాతో చేజిక్కించుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేయగా, ఛేదనలో తొలుత పోటీ ఇచ్చి, ఆ తర్వాత పట్టు విడిచిన సఫారీలు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 191 పరుగులకు పరిమితమై లక్ష్యానికి 17 పరుగుల దూరంలో నిలిచిపోయాయి. కాగా ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు విజృంభించడంతో వెస్టిండీస్ భారీ స్కోరు చేసింది. బ్రాండన్ కింగ్ 36 పరుగులు, కైల్ మేయర్స్ 32 పరుగులు, రోస్టన్ ఛేజ్ 67 పరుగులు, ఆండ్రీ ప్లెచర్ 29 పరుగులు, రొమారియా షెపర్డ్ 26 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటారు. దక్షిణాఫ్రీకా బౌలర్లలో ఎంగిడి, పీటర్, ఫెహ్లుక్వాయో తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు విండీస్ స్పిన్నర్ గుడకేశ్ మోటీ (4-0-22-3) అడ్డుకట్ట వేశాడు. మోటీ తన స్పిన్ మాయాజాలంతో ప్రొటీస్ బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. మోటీతో పాటు రోస్టన్ ఛేజ్ (4-0-26-1), షెపర్డ్ (4-0-23-1) కూడా సత్తా చాటడంతో దక్షిణాఫ్రికాకు ఓటమి తప్పలేదు. ఆదిలో దక్షిణాఫ్రికా బ్యాటర్లు డికాక్ 41 పరుగులు, రీజా హెండ్రిక్స్ 34 మెరుపు వేగంతో పరుగులు రాబట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.



## ఐసిసి టి 20ల్లో రోహిత్‌ను అధిగమించిన బాబర్

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20ల్లో టీమిండియా కెప్టెన్, బ్యాటర్ రోహిత్ శర్మను పాకిస్థాన్ క్రికెట్ జట్టు కెప్టెన్, బ్యాటర్ బాబర్ అజమ్ అధిగమించాడు. అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌ను దాటేశాడు. ఎడిజ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ 20 మ్యాచ్‌లో 32 పరుగు చేయడం ద్వారా బాబర్ ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగని మ్యాచ్‌లో బాబర్ 26 బంతుల్లో 32 పరుగులు చేశాడు. అయితే ఈ స్కోర్ పాకిస్థాన్ జట్టును గెలిపించలేకపోయినా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. తాజాగా చేసిన స్కోర్‌తో బాబర్ అజమ్ అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న రోహిత్ శర్మను వెనక్కి నెట్టి దాన్ని ఆక్రమించుకున్నాడు. రోహిత్ శర్మ మొత్తం 151 ఇంటర్నేషనల్ టీ 20 మ్యాచ్‌ల్లో 143 ఇన్నింగ్స్ ఆడి 139.97 స్ట్రైక్ రేట్‌తో 3,974 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే తాజాగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో బాబర్ అజమ్ 3,987 పరుగులతో రోహిత్ శర్మను అధిగమించి రెండో స్థానంలోకి చేరుకున్నాడు. బాబర్ మొత్తం 118 మ్యాచ్‌లలో 111 ఇన్నింగ్స్ ఆడి 129.91 స్ట్రైక్ రేట్‌తో 3,987 పరుగులు చేశాడు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన స్టార్ బ్యటర్ విరాట్ కోహ్లీ 4,037 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.



## వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ (ఐడబ్ల్యూఎఫ్) వరల్డ్ యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణంతో మురిసింది. భారతన యువ లిఫ్టర్ బేదాబ్రత్ భరాలీ తన శక్తియుక్తులన్నింటినీ ఒడ్డి స్వర్ణంతో మెరిశాడు. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లో దీన్ని సాధించాడు. పురుషుల 73 కిలోల విభాగంలో బరిలోకి దిగిన బేదాబ్రత్ భరాలీ స్నాచ్‌లో 136 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కిలోలతో మొత్తంగా 296 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచాడు. కాగా పురుషుల 81 కిలోల కేటగిరీలో సాయిరాజ్ స్నాచ్‌లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.

## వర్షంతో కారు పాడైతే నో ఇన్సూరెన్స్..

**ముంబై, మే 26:** ఈ రోజుల్లో రోజువారీ అవసరాలకు కారును వాడే వారి సంఖ్య పెరుగుతుంది. అయితే రానున్న వర్షాకాలం అందువల్ల భారీ వర్షపాతం, వరదలు, విపరీతమైన ప్రమాదాలు కారు దెబ్బతీసే ప్రమాదం ఉంది. దాని మరమ్మతుల సమయంలో మనం ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా వరదల కారణంగా కార్లు మునిగిపోవడం లేదా కుండపోత వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న నాలాల్లో కార్లు కొట్టుకుని పోవడం వంటి భయానక విడియోలు మనం చూస్తూనే ఉంటాం. ఈ ఇబ్బంది నుంచి బయటపడడానికి చాలా మంది సమగ్రమైన కారు బీమా పాలసీలు తీసుకుంటూ ఉంటారు.



అయితే కారు బీమా తీసుకునే సమయంలో అవగాహన లోపంతో చేసే చిన్న తప్పులు పెద్ద నష్టాన్ని కలుగచేస్తాయి. సాధారణంగా హైడ్రో స్టాటిక్ లాక్ లేదా హైడ్రోలాక్ అని పిలుస్తారు. చాలా సమగ్ర బీమా పాలసీలు హైడ్రోలాక్‌ను కవర్ చేయవు. ఎందుకంటే ఇది తరచుగా కారు వినియోగదారుడి నిర్లక్ష్య ప్రవర్తన పరిగణిస్తారు. సీజ్ చేసిన ఇంజిన్‌ను రిపేర్ చేయడం చాలా ఖరీదైనది. అందుకే చాలా బీమా కంపెనీలు ఇటువంటి పరిస్థితుల కోసం రూపొందించిన యాడ్-ఆన్ కవర్‌లను అందిస్తాయి. వీటిని తరచుగా ఇంజిన్ ప్రొటెక్ట్ లేదా ఇంజిన్ కవర్ అని పిలుస్తారు. ముఖ్యంగా వర్షాకాలంలో మీ కారు ఇంజిన్‌కు నీటి-సంబంధిత నష్టం గురించి మీరు ఆందోళన చెందుతుంటే అటువంటి యాడ్-ఆన్‌ను పరిశీలించాలి. ఒక సమగ్ర కారుబీమా సాధారణంగా ప్రకృతి చర్యల వల్ల మీ కారుకు జరిగే నష్టాన్ని కవర్ చేస్తుంది. కారుపై చెట్టు లేదా విద్యుత్ స్తంభం పడిపోవడం లేదా గుంతలు మీ కారు సస్పెన్షన్ సిస్టమ్‌ను దెబ్బతీయడం వంటి సంఘటనలు ఇందులో ఉండవచ్చు. ఈ కవరేజ్ సాధారణంగా అవసరమైన మరమ్మతుల కోసం చెల్లిస్తుంది. అయితే మీరు మీ బీమా పాలసీ కోసం జీరో డిప్రిసియేషన్ యాడ్-ఆన్‌ను ఎంచుకుంటేనే మీ కారుకు జరిగిన నష్టాలు, మరమ్మతుల కోసం మీరు 100శాతం క్లెయిమ్ పొందవచ్చు. జీరో డెప్ లేదా బంపర్-టు-బంపర్ ఇన్సూరెన్స్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక రకమైన వాహన బీమా, ఇది తరుగుదల కోసం లెక్కలు లేకుండా మరమ్మతులు లేదా దెబ్బతిన్న కారు భాగాలను మార్చడానికి పూర్తి ఖర్చు కోసం కవరేజీని అందిస్తుంది. అంటే కారులో కొంత భాగాన్ని దాని బంపర్‌ని మార్చవలసి వచ్చినప్పటికీ బీమా కంపెనీ ఎలాంటి తరుగుదల లేకుండా కొత్త పార్ట్ మొత్తం ఖర్చును కవర్ చేస్తుంది. వరదల సమయంలో కారు పాడైపోయినా లేదా ధ్వంసమైనా ఇది సాధారణంగా సమగ్ర బీమాకు సంబంధించిన మొత్తం నష్టపాలసీ కింద కవర్ అవుతుంది. ఈ సందర్భంలో బీమాదారు కారు బీమా చేయబడిన మొత్తాన్ని మీకు చెల్లిస్తారు. కొండచరియలు విరిగిపడడం వల్ల వాహనంపై వడగళ్లు లేదా రాళ్లు పడడం వంటి ఇతర రకాల వర్షాలకు సంబంధించిన నష్టాలకు సమగ్ర కారు బీమా సాధారణంగా వర్తిస్తుంది. కురుసునతన్న వర్షాల కారణంగా రోడ్డు పరిస్థితుల కారణంగా కారు పాడైపోతే పాలసీకి సంబంధించిన ప్రత్యేకతలను బట్టి బీమా కంపెనీ మరమ్మతు ఖర్చులను భరిస్తుంది.

## ఎల్ఐసి ధన్‌వృద్ధి పాలసీ ఉపసంహారణ

**ముంబై, మే 26:** దేశంలో అతిపెద్ద బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. తన ధన్ వృద్ధి పాలసీని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. ఇది నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, వ్యక్తిగత జీవిత బీమా పాలసీ. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా పాలసీదారులు రక్షణ, పొదుపు రెండింటి ప్రయోజనాలను ఏకకాలంలో పొందుతున్నారు. పాలసీదారుడు పాలసీ వ్యవధిలో మరణిస్తే, అతని నామినీ కూడా గ్యారెంటీ రిటర్న్‌ల ప్రయోజనాన్ని పొందుతారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, ఎల్ఐసి ధన్ వృద్ధి పాలసీ ప్లాన్ 869, యుఐఎన్ 512ఎన్362వి02 ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఇది ఏప్రిల్ 1, 2024న ఉపసంహరించుకుంది. 10, 15, 18 సంవత్సరాల కాలానికి ఈ పాలసీలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పాలసీని కొనుగోలు చేయడానికి కనీస వయస్సు 90 రోజుల నుంచి 8 సంవత్సరాల వరకు ఉంది. గరిష్ట వయస్సు 31 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంది. ఈ పాలసీపై రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పాలసీలో మీరు రూ.1.25 లక్షల కనీస హామీ మొత్తాన్ని పొందుతున్నారు. అయితే ఎల్ఐసి ఈ పాలసీని నిలిపివేసింది. మీరు దానిని సరెండర్ చేయాలనుకుంటే, పాలసీని సరెండర్ చేయడానికి సంబంధించిన నియమాల గురించి మేము మీకు తెలియ చేస్తున్నాము. ఎల్ఐసి నిబంధనల ప్రకారం, పాలసీని కొనుగోలు చేసిన తర్వాత, పాలసీదారు తన అవసరాన్ని బట్టి ఎప్పుడు కావాలంటే అప్పుడు పాలసీని సరెండర్ చేయవచ్చు. ఇలా చేసినప్పుడు, ఎల్ఐసి సరెండర్ విలువ లేదా ప్రత్యేక సరెండర్ విలువను చెల్లిస్తుంది. మొదటి మూడేళ్లలో పాలసీ సరెండర్‌పై ఎల్ఐసి సింగిల్ ప్రీమియంలో 75శాతం సరెండర్ విలువగా చెల్లిస్తుంది.




## వాణిజ్యం

## గోల్డ్ లోన్ తీసుకునేవారికి హెచ్చరిక..

**ముంబై, మే 26:** అత్యవసర సమయాల్లోప్రజలు ఎక్కువగా గోల్డ్ లోన్ కోసం వెళుతుంటారు. పైగా ఎటువంటి డాక్యుమెంట్లు అవసరం లేకుండా లోన్స్ పొందటం వీలుండడంతో ప్రజలు దీనిని ఎంపిక చేసుకుంటుంటారు. అయితే దేశంలో ఇటీవలి కాలంలో విపరీతంగా పెరుగుతున్న పసిడి రుణాలపై ఆర్‌బిఐ ఆందోళన చెందుతున్న విషయం విదితమే. 2024లో బంగారు రుణాల పెరుగుదల 17శాతంగా ఉన్నాయి. ఇప్పుడు సర్క్యులేషన్లే ఉన్న ఒక వార్త ప్రకారం గోల్డ్ లోన్ ఇఎంఐలను చెల్లించని వ్యక్తుల బంగారు రుణాలను తిరిగి రెన్యూవల్ బ్యాంకులు అన్ని శాఖలను కోరినట్లు తెలుస్తోంది. అటువంటి గోల్డ్ లోన్ కస్టమర్ రుణం మొత్తాన్ని తిరిగి చెల్లించమని, రుణాన్ని మూసివేయమని సకాలంలో రుణ చెల్లింపులు చేయని ఖాతాదారుల లోన్స్ రెన్యువల్ చేయవద్దని దేశంలోని చాలా బ్యాంకులు తమ శాఖలకు సూచించినట్లు సమాచారం. అయితే ఒకసారి లోన్ అకౌంట్ క్లోజ్ అయిన తర్వాత కస్టమర్లు మళ్లీ కొత్త లోన్ తీసుకోవచ్చని తెలుస్తోంది. ఒక వ్యక్తి గోల్డ్ లోన్ తీసుకుని కొన్ని కారణాల వల్ల అతను నెలవారీ రుణాన్ని తిరిగి చెల్లించలేకపోవడం తరచుగా జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితిలో కొంత సమయం తర్వాత రుణ మొత్తం పెరుగుతుంది. ఇది కస్టమర్‌పై ప్రభావం చూపుతుంది. అదే సమయంలో బంగారం ధర కూడా కాలక్రమేణా పెరుగుతోంది. ఇటువంటి సమయంలో కస్టమర్లు తాము రుణం తీసుకున్న బ్రాంచ్‌లో గోల్డ్ లోన్ రెన్యూవల్ చేసుకుంటారు. ఇది వారికి భారీ జరిమానాలు, వాయిదాల డిఫాల్ట్ నుంచి ఉపశమనం అందిస్తుంది. అయితే రుణాన్ని రెన్యూవల్ చేసుకునేందుకు ఎక్కువ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా కస్టమర్ బంగారం విలువలో 75శాతం వరకు గోల్డ్ లోన్ పొందుతారు. బ్యాంకులు గోల్డ్ లోన్ విషయంలో నెలవారీ లోన్ ఇఎంఐ చెల్లింపు పద్ధతితో



పాటు ఏకకాలంలో రుణాన్నిపొంది గడువుచివరిలో అసలు, వడ్డీ మొత్తాన్ని కలిపి చెల్లించేందుకు వెసులుబాటును కలిగి ఉంటాయి. ప్రస్తుత ఆర్‌బిఐ చర్యలు గోల్డ్ లోన్స్ విషయంలో దీర్ఘకాలిక నష్టాలను తగ్గించడానికి సమీప భవిష్యత్తులో రుణదాతలవ్యాపారంలో అస్థిరతనుపెంచుతాయని రేటింగ్ ఏజెన్సీ ఫిట్చ్ అభిప్రాయపడింది.

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా వ్యక్తిగత రుణం సాధ్యమే..

**న్యూఢిల్లీ, మే 26:** క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400-500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబసభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. కొంత మంది రుణ దాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ, మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టిపెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఇఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ స్కోర్‌ను క్రమంగా పునరుద్ధరిస్తాయి.



## ఇక నుంచి విడియో రూపంలో ఐపిఒ సమాచారం..

**ముంబై, మే 26:** కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) కీలక నిర్ణయం తీసు కుంది. ఈ నిర్ణయంతో పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరనుంది. సెబి ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ని ప్రారంభించే కంపెనీలకు కొత్త నిబంధనలను జారీ చేసింది. సాధారణంగా ఏదైనా కంపెనీ ఐపిఒగా రావాలంటే, సెబీకి దరఖాస్తు చేసుకోవాలి. సెబీకి ఆర్హెచ్పీ, డిఆర్హెచ్పీ ఫైల్ చేయాలి. ఈ పత్రాల్లో కంపెనీ సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది. అయితే ఈ సమాచారాన్ని సామాన్య ఇన్వెస్టర్లు అర్థం చేసుకోవడం కష్టంగా ఉంటుంది. అందుకే సెబి కంపెనీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని విడియో రూపంలో తీసుకురావాలని సెబి ఆదేశించింది. దీని వల్ల సాధారణ పెట్టుబడిదారులు ఆర్హెచ్పీ, డీఆర్హెచ్పీని అర్థం చేసుకోవడానికి వీలుం టుంది. ఇటీవలి సర్క్యులర్‌లో, డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి), రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి), మెయిన్-బోర్డ్ పబ్లిక్ ఇష్యూల కోసం ప్రైస్ బ్యాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లను సులభంగా ఆడియో-విజువల్ ఫార్మాట్‌లో రూపొందించాలని సెబి పేర్కొంది. ఇంటర్‌నెట్, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఫైన్‌ఫ్లూన్సర్‌ల ద్వారా మైక్రో బ్లాగింగ్ ప్లాట్ ఫారమ్‌లలో పబ్లిక్ ఇష్యూకి సంబంధించి అందించిన ఏదైనా ఇతర పత్రం, కంటెంట్ లేదా సమాచారంపై ఆధారపడవద్దని పెట్టుబడిదారులను కోరే బహిర్గతం కూడా ఏవి కంటెంట్‌లో తప్పనిసరిగా ఉంటుందని రెగ్యులేటర్ తెలిపింది. మార్గదర్శకాల ప్రకారం, ఏవి కంపెనీ వ్యాపారం, ప్రమోటర్, నిర్వహణ, ఆర్థిక సమాచారం, పెండింగ్‌లో ఉన్న చట్టపరమైన విషయాలు, నష్టాలు, సాధారణంగా డ్రాఫ్ట రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌లో ఉండే ఇతర వివరాలను కవర్ చేయాల్సి ఉంటుంది. మొదట్లో ఈ విడియోలు ఇంగ్లిష్, హిందీలో అందుబాటులోకి వస్తాయి. జులై 1 నుంచి డిఆర్‌హెచ్‌పిలను ఫైల్ చేసే కంపెనీలకు స్వచ్ఛందంగా దీన్ని అమలు చేయవచ్చు. అయితే అక్టోబర్ ఒకటి తర్వాత దాఖలు చేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌లకు విడియో తప్పనిసరి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.